REGD: NO. H. 18 ఏడ్రప్రతి 0-20 పై. 25-12-64 శుక్రవారం

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 52

రామేశ్వరం సేతువు రామార్పణం!

తుఫాను, ఉప్పెనల ప్రళయంతో ధనుష్కోటి కని విని ఎరుగని ప్రాణ, ఆస్థి నష్టానికి గురియైంది. ప్రభుత్వ సమాచారాన్ననుసరించి 200 మంది ప్రాణాలు కోల్పోయారు; కాని అనధికార అంచనాల ప్రకారం మృతులసంఖ్య 500 లకుపైగా వున్నదట. రామేశ్వరం దీవినుండి వేరైపోయి ధనుష్కోటిలో 3 వేలమంది ప్రజలు చిక్కుకొనిపోయారట. 33 ఏళ్ళక్రితం జర్మన్ ఇంజనీరుచే నిర్మింపబడిన రామేశ్వరం వంతెన నెల్లువల్లో రామార్పణమైపోయింది. విమానాలగుండా చూడకుంటప్ప, భూమార్గాన ఆప్రాంతం ప్రపంచంతో వేరైపోయింది. ఈ తుఫానుకాకే, రెండు మూడు రోజులుగా నెల్లూరులోవున్న చలి, చినుకు, మబ్బు.

మూడుముక్కలుగావున్న ఆంధ్ర రైల్వేలను ముడివేసే ప్రత్యేక మండలం

(మా హైదరాబాదు విలేఖరి)

రైల్వేలమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ హైదరాబాదుకు వచ్చి ఆంధ్ర లందరికి సంతోషాన్నిచ్చే వార్తనందజేశారు. పార్లమెంటు సమావేశం జరుగుతున్నదికాబట్టి వీప్రకటన తలపెట్టినా, ముందు పార్లమెంటులోనే చేయడం వుచితం, సంప్రదాయం అయినందున, ఆయన తనసోటితో చెప్పలేదు; కాని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు చేసిన ప్రకటనకు ఆధారం, పాటిల్‌గారు అయనకందజేసిన సమాచారమేనని భావించవచ్చును.



ఆపద్రంగానైనా ఆంధ్రకు ప్రత్యేక మండలాన్ని ప్రసాదించిన రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్

ప్రాంతానికి సంబంధించిన నిర్ణయాలన్నీ, ఆప్రాంత ప్రయోజనం, అవసరందృష్ట్యా ఇక్కడే తీసుకొనడానికి వీలుంటుంది. లేక పోతే ప్రతి చిన్నవిషయానికి యివ్వాడు వుత్తర్వుల వీటొంబాయి, మద్రాసునుండో రావలసివుంటుంది.

సెంట్రల్ రైల్వే, సదరన్ రైల్వే సౌత్ ఈస్టర్న్ రైల్వే – యీమూడు రైల్వే మండలాలకు చెందిన రైల్వేలు ప్రస్తుతం ఆంధ్రదేశంలో వున్నాయి. వీటి ప్రధాన కార్యాలయాలన్నీ బొంబాయి, మద్రాసు, కలకత్తాలో వున్నాయి. రైళ్ళ రాకపోకల సమయాల్లో వర్దుబాట్లు కావాలన్నా, ఒక రైల్లో అదనంగా ఒకబోగీ వేయాలన్నా, వుత్తర్వులు పైనుందిరావాలి. రాష్ట్రప్రభుత్వం రైలు రవాణాగురించి రైల్వే అధికార్లకు వీదైనా తెలియజేయాలంటే ఈ మూడు రైల్వే జనరల్ మేనేజర్లకు వ్రాసుకోవాలి. మద్రాసు, కలకత్తా బొంబాయి నివాసుల రాకపోకలకు ఎంతో అనుకూలంగా రైళ్ల సమయాలు వున్నాయి. ఈ రాజధాని నగరాలనుండి, రాష్ట్రాల నలుదిశలకు వెళ్ళివచ్చే రైళ్లసౌకర్యంవుంది. కాని ఆంధ్రప్రదేశ రాజధానికి అలాంటి సౌకర్యమేలేదు. హైదరాబాదునుండి బయల్దేరే రైళ్లకు, అక్కడికివచ్చే రైళ్లకుకూడా సమయాలు మద్రాసు, బొంబాయి, కలకత్తా అవసరాలను దృష్టిలో పెట్టుకునే నిర్ణయించడం జరుగుతున్నది. దాదాపు మూడు సంవత్సరాలు శ్రీమతి అమన్నరాజా, రాష్ట్ర శాసనసభలోను, రైల్వేజోనల్ కన్సల్టేటివ్ కౌన్సిలుసమావేశాల్లోను అందోళనచేయగా, చేయగా, హైదరాబాదునుండి, రాష్ట్రం వుత్తరభాగానికి వేగంగా వెళ్లేరైలు ఏర్పాటు చేశారు. అలాగే బొంబాయికి, నేరుగా ఎక్స్‌ప్రెస్ రైలుకోసం మూడు సంవత్సరాలు అందోళనచేయవలసివచ్చింది.

హైదరాబాదు—సికిందరాబాదు, సమీప ప్రాంతాలకు ఇంకా వేగంగా, త్వరత్వరగా నడిచే లోకల్‌రైళ్ళు అవసరం. ఇప్పుడు గంటకొక రైలు లభిస్తుంది. వలక్‌నుమానుండి మేడ్చల్‌దాక ఎలెక్ట్రిక్ రైళ్ళు అవసరం. ఈ విషయంలో ఇంతవరకు ఆలోచనకూడా జరుగుతున్నట్లులేదు. ఎలెక్ట్రిసిటీ, డీజెల్ ఇంజన్లు ప్రవేశపెట్టడమనేటప్పటికీ, బొంబాయి, మద్రాసు, కలకత్తాలకే ప్రాధాన్యతలభిస్తూన్నది. హైదరాబాదు గురించికానీ, ఈరాష్ట్రం అవసరాల గురించికానీ ఆలోచించేవారు, తగు పథకాలను రూపొందించేవారు కనపడడంలేదు.

ఇంతవరకు బె జ వా డ డివిజనులోకానీ, సికిందరాబాదు డివిజనులో బల్హార్షా-కాజీపేట-విజయవాడ సెక్షనులో అభివృద్ధి ఏమైనా జరిగిందంటే, అది అటు కలకత్తా-మద్రాసు, ఇటు ఢిల్లీ - మద్రాసు మార్గాల

—కొరవ 7.వ పేజీలో



అవ్వమీద సవారీకి ఐదవవాడు సిద్ధంఅయితే ఆ యిల్లు నరకంగాక ఏమౌతుంది?
అందుకే కుటుంబ నియంత్రణం అవసరమంటున్నది! (చిత్రం 'ఫ్యామిలీ ప్లానింగ్' నుండి)

విమానయాన సౌకర్యానికి కూడా ఆందోళన అవసరం

ఈ వార్తాలేఖ వ్రాయు సమయానికింకా పార్లమెంటులో పాటిల్‌గారి ప్రకటన జరగలేదుకనుక ప్రభుత్వ నిర్ణయం వివరాలు తెలియవు. అయితే ఆంధ్రప్రజలు, శాసనకర్తలు గత ఐదారు సంవత్సరాల నుండి కోరుతున్నట్లుగా సికింద్రాబాదు కార్యస్థానంగా, కొత్త రైల్వేమండలం ఏర్పాటైంది.

సికిందరాబాదు, 1950 లో భారత రైల్వేల పునర్వ్యవస్థీకరణ జరిగి కొత్త సెంట్రల్ రైల్వేమండలం ఏర్పడడానికి పూర్వం, అరవై ఏళ్ళ సంవత్సరాలు నిజాంస్టేట్ రైల్వేకు కేంద్ర కార్యస్థానంగా వుంటూవచ్చింది. ఇప్పుడుకూడా సెంట్రల్ రైల్వే అంతర్భాగమైన సికిందరాబాదు రైల్వేడివిజన్‌కు ఈనగరం ప్రధాన కార్యస్థానం. కాని స్వతంత్రమైన రైల్వేకు, వ్యవస్థకు కేంద్రంకావడంవేరు. అప్పుడు ఈ

**** త్వరలో ****

నిర్మల
DELUXE
కాఫీపొడి

అసలు నీలగిరి గుండు కాఫీగింజలతో తయారుచేయబడును.

పిండిమిషన్ అమ్మబడును

నెల్లూరు కార్పొరేషన్‌లో వున్న నా కాలాకు పిండిమిషన్ అమ్మబడును. మిషన్ ఫారిన్ది - యావత్తు సామానులతో యివ్వబడును.

గుండాల సుబ్బమ్మ,
అనుపత్రిరోడ్డు — నెల్లూరు.

కావలి డిII ముII కోర్టులో

E.P. 147 of 63. O.S. 29 of 43.
అనం శంకరమ్మ ... —వాది.
అనం వెంకారెడ్డి ... —ప్రతివాది.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టులో **18-1-65** తేదిన బహిరంగ మయిన యాలము వేయబడును.

షెడ్యూలు:-

కోవూరుతాలూకా, మర్రిపాడు గ్రామములో ప్రతివాది తాలూకు వారికి కరణం కార్టీక్రింద ఇవ్వబడిన స్థిరాస్తి వివరం:-

(1) వెం. 29 రు పట్టా కోరుమాగాణి సర్వే నె. 447/A రు, యు 4-08 సెంట్లు, నెం. 276 రు పట్టా కోరుమాగాణి సర్వే నెం. 472 రు, యు 2-48 సెంట్లు. ముద్దులు:- యి 6-61 ట్లులో ప్రతివాదికి హక్కుగల దక్షిణపుపాలం యు 3-25½ ట్లకు హద్దులు: [తూ] పన్నా సుబ్బారెడ్డిభూమి [ద] కందర్ల వారయ్యభూమి [ప] పూటకాల్వ [వు] కోవెదల సుబ్బరామరెడ్డిభూమి. ఈ నెంబరులోని భూమి. ఈ హద్దులలోని యు 3-25½ సెంట్లలో ఈ నెంబరు డిక్రీలో వారిపరణం కార్టీకి యివ్వబడిన నమిష్టిన సగం యు 1-62½ సెంట్లు.

(2) నెం. 57 రు పట్టా కోరుమాగాణి సర్వే నె. 479 రు, యు 3-11 ట్లలో ప్రతివాదికి హక్కుగల సగం [వు] యు 1-55½ సెంట్లు, శిస్తు రూ. 12-4-0 లగల భూమికి హద్దులు:-[తూ] కాల్వ [ద] కొనెదల సుబ్బరామిరెడ్డి భూమి [ప] రేకాలవారి భూమి [వు] మేనకూరు వెంకారెడ్డిభూమి. యీ హద్దులలోని యు 1-55½ సెంట్లు.

(3) డిటో గ్రామంలో వె. 187 రుపట్టా కోరుమాగాణి సర్వే నె. 140/2 రు యు0-63 సెంట్లు, శిస్తు రూ. 3-6-0 లగల భూమి. ఈ భూములమీద ప్రతినంవత్సరం జాదికి ప్రతివాదివల్ల రావలసిన కరణం సంవత్సరము 1-కి 15 భూములు మొలగొలుపుకొలికిలేగాను కరణం డిక్రిదార్టీ హక్కులోలంది సర్కారుపాటు రూ. 2500/- లు.

—యం. బాలసుబ్రహ్మణ్యం,
జాది అధ్వకేటు.

గుత్తి డిII ముII కోర్టులో

O.S. 209 of 62. E.P. 520 of 64.
కసుమూర్తి పెద్దవెంకటప్ప - పాకీజ - బాయాపురం ... —వాది.
(1) జె. యిరన్నరావు (2) జె. రుక్మాబాయి సాహెబ్ - తిమ్మాబెర్ర - గుత్తితాలూకా ... —ప్రతివాదులు.

ఫై నెంబరు వాది డిక్రీ బాకీకిగాను షెడ్యూలు యిల్లు వేలమునకు కోరినాడు. వేలము వాయిదా 20-1-65 తేది పగలు 11 గంటకు సైకోర్టులో వేలం కాబడును.

షెడ్యూలు:-

అనంతపురం టి. గుంతకల్ పేట టిౌ చేరిన తిమ్మాచర్ల గ్రామం గుంతకల్ మునిసిపాలిటీ 5-వవార్డులో డోర్ 15, 16 నెంబర్లు, అసెస్మెంటు నె. 2643, 2644 ర్లుగల పుత్తరం - దక్షణం వాకిండ్లుగల మిద్దెలకు చెక్కబంది:- [తూ] P. N. రమణరావు మిద్దెలు [ప] గోవిందస్వామిరావు మిద్దెలకు [ఉ] సందు-రస్తా [ద] రోడ్డు. ఈ మధ్యగల రెండుయిండ్లపు పాకేకొలత. [తూ-ప] 8 గజాలు [ఉ-ద] 12 గజాలు యీ కొలత గజ యింద్లు.

—ఆర్. పరాంకుశరావు - కావలీలు.

జమీన్‌రైతు

శ్రీ క్రోధి మార్గశిర బహుళ సప్తమి
శుక్రవారం 25-12-1964

జీవులు లేకుంటే బ్రతగదా?

పంచాయతీ నమితులకు సంబంధించిన జీవులగొడవ దేశంలో పెద్దదైపోయింది. నమితులకు జీవులు అవసరమా? అని లేకుంటే బ్రతగదా? అనే మీమాంస ఎల్లెడల కనుపిస్తుంది.

ప్రతివక్షులవారు జీవులు దుర్వినియోగం గావింపబడుతున్నవని, వీటిని తిసివేసి ఈ దుర్వ్యయాన్ని అరికట్టవలసిందని కోరుతున్నారు. శాసనసభల్లో, పార్లమెంటులోకూడా వలుమారు ఈ సమస్య చర్చసీయాంశ మవుతున్నది. ప్రతివక్షుల వారు అడ్డేవిస్తున్నారని కాబోలు, జీవులు లేకుంటే నమితుల ప్రభుత్వ క్షణంబరగదని మంత్రులు బల్లగుద్ది నమర్థిస్తున్నారు. లేకుంటే ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ వంటి నాయకుడు వీటి అనావశ్యకతను గూర్చి బహిరంగంగా ప్రకటనజేసినా, కాంగ్రెస్ మంత్రులు వీటి అవసరాన్ని నొక్కివెప్పడానికే వీమనికావించాలి?

కాల విషయాలు ప్రతివక్షులవారినుండి ప్రస్తావించబడుతుండడంవల్ల, వ్యతిరేక ఫలితాలు కలుగుతున్నవి. వారివాదంలో, వారి ప్రతిపాదనల్లో నమంజసత్వం వున్నా, కాంగ్రేతరులనుండి వచ్చినవి కాబట్టి అదివనిగా త్రిప్పికొట్టబడుతున్నది. ప్రతివక్షులవారి ప్రతిపాదనలే, పాలకపక్షీయులనుండి రావడం సంభవిస్తే, వాటిపట్ల ప్రభుత్వాలవైఖరి మరోవిధంగా, అంటే నుముఖంగా, వుండితీరుతుంది. పంచాయతీ రాజ్యానికి సంబంధించిన జీవుల విషయమే తీసుకోండి. వీటి దుర్వినియోగాన్నిగూర్చి, అవావశ్యకత నుగూర్చి ప్రతిపక్షీయులకంటే, కాంగ్రెసీయుల అభిప్రాయాలే మరింత దృఢంగా వుంటాయి. కాని పార్టీబంధాలవల్ల, కాంగ్రెస్‌వాదులు వీధులలో, వ్యక్తిగత సంభాషణల్లో రంకశోష వెళ్లబోసుకొని, పార్టీ-శాసనసభ నమావేశాల్లోమాత్రం ఱిక్కినచేను పడివున్నట్లు పడివుండవలసి వస్తున్నది. ప్రతిపక్షీయులకు అనిర్బంధాలులేవు. అవకాశం దొరికితే ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేయడం కొంతవరకు ప్రతిపక్షుల పూనికగా వుంటున్నా, ఆ కారణంతో వారు సూచించే మంచిని కూడా పరిగ్రహించకుండడం భావ్యమా? నమాజవికాన కార్యక్రమం అమలుకువచ్చిన కొత్తల్లో ప్రతిక్షాకు ఒకజీపు అవసరం వుంటే వుండవచ్చు. కాని ఇప్పుడా అవసరం కనుపించదు. తొలిదినాలలో జీవులు వుద్దేశింపబడిన కార్యక్రమాలకే వినియోగింపబడేవి. ఇప్పుడు, నమితి కార్యకలాపాలకంటే, వ్యక్తిగతమైన ఇతర పనులకే అవి ఎక్కువగా వుపయోగ పెట్టబడుతున్నవి. ఈ దుస్థితిని ఎవరైనా కాదంటే, వారు నలువును తెలువనే వితండవాదులుగా వుండాలి. ఈ జీవులవల్ల రెండు అనర్థాలు సంభవిస్తున్నవి. జీవులమీద పాకును గూర్చి, దానిని వుపయోగించుకోవడాన్ని గూర్చి బ్లాకుఅధికారి, దాని అధ్యక్షుని మధ్య తీవ్ర విభేదాలు పుత్పన్నమవుతున్నవి; అది ఇదివరిమవ్య ప్రతిష్టా నమన్యగా పరిణమిస్తున్నది. ఈ పరిస్థితి నమితి పాలనకు శ్రేయస్కరంకాదు. రెండవది: జీవు శీతిలోవున్న కారణంగా

ఈ వారం విశేషాలు

అంధ్రుల చిరకాలవాంఛితాలలో ముఖ్యమైన ప్రత్యేక రైల్వేమండలం యిట్టికేలకు యేర్పడింది. సికింద్రాబాద్ ప్రధాన కేంద్రంగా 'దక్షిణ మధ్యమండలం' అనే పేరుతో కొత్త రైల్వేమండలం యేర్పాటు చేయడానికి కారతప్రభుత్వం నిర్ణయించినట్లు రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ పార్లమెంటులో అధికారయుతంగా ప్రకటించారు.

ఇంతవరకు అంధ్ర ప్రాంతానికివెందిన రైలుమార్గాలు వివిధమండలాలలో వడి వుండడంవల్ల అంధ్రప్రాంతంలోని వ్యాపారులు, ప్రజలు నానాఅవస్థలకు లోనుకావలసివచ్చింది. మూడు రైల్వేమండల అధికారులతో వ్యవహరించవలసిన దుర్గతకు లోనుకావలసివచ్చేది.

ఇవ్వటికి యింతమంది రైల్వేమంత్రుల చేతకాదనిపించుకొన్నా, కాదని తిరస్కరించబడినా, ఈ కొత్త రైల్వే మండలం యేర్పడుతున్నది. ఇందుకు శ్రీ పాటిల్‌ను అభినందించాలి.

అయితే యింతజరిగినా ప్రధానమైన అసంతృప్తి యింకా మిగిలేవుంది. ఈకొత్త రైల్వేమండలం మనం కోరుతున్న నమగ్ర రూపంలో రావడంలేదు. దక్షిణరైల్వేనుండి విజయవాడ, వాల్తేరుడివిజన్‌లను; మధ్య రైల్వేనుండి నికింద్రాబాద్, షోలాపూర్ డివిజన్‌లను విడదీసి దక్షిణ-మధ్యరైల్వే మండలం ఇవ్వతేర్చాటుచేయబడుతున్నది. దీనిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రెండు ప్రధానమైన రైల్వే డివిజన్‌లు-గుంతకల్, వాల్తేరులను యీ మండలంలో చేర్చలేదు. దీనివల్ల రవాణా సౌకర్యాలదృష్ట్యా ఆటు రాయలసీమ ప్రాంతాన్ని, యిటు విశాఖపట్నం ప్రాంతాన్ని మిగతా ఆంధ్రప్రాంతంనుంది విడదీసినట్లవుతుంది. అందువల్ల కొత్తమండలంవల్లపాతయిబ్బందులు కొన్ని తొలగిపోయినా, కొన్ని కొత్త చిక్కులు యేర్పడకతప్పదు.

అనల కొత్తరైల్వే మండలాన్ని యేర్పాటు చేయడంలో విశాఖపట్నం హార్బరును రాయలసీమవంటి వెనుకబడిన ప్రాంతాన్ని దృష్టిలోపెట్టుకొనివుంటే యీ నిర్ణయం యింకా నవ్యంగా, నమగ్రంగా వుండేది. వీవేవో సంబాలను దృష్టిలోపెట్టుకొని యేర్పాటు చేశారా అని పిస్తున్నది. వ్రస్తుతానికి కొన్ని కొత్తరైలు మార్గాలకు నర్వేలు త్వరలోనే జరిగిపోగలవు. దానితో తృప్తిపడాల్సిందే. వెంటనే కాకపోయినా, త్వరలోనే అంధ్ర రైల్వే మండలంవిషయమై నమగ్రరూపం సిద్ధపడగలదని ఆశిస్తాం.

' ' '

ఢిల్లీలోవున్న పాకిస్థాన్ హైకమిషనర్‌లోని ద్వితీయకార్యదర్శి శ్రీ గులాం మహమ్మద్ బేశంనుంది బహిష్కరింపబడ్డాడు. రాయబారి మునుగులోపుటూ గూఢచారి పనుల్లో తొరబడి ప్రమాదకారుడుగా ముఖ్యకారణంగా వీరిని బహిష్కరించారు. బాగానేవుంది.

ఈ వుద్యోగిని 24 గంటలలోగా దేశం నుండివెళ్ళిపోవలసిందని మనవారు తాకీదు యివ్వడం, అయితే అవుద్యోగి దేశంనుండి వెళ్ళిపోయేంతవరకు ఆ నమాచారాన్ని బహిరంగవర్చవద్దని పాకిస్థాన్ హైకమిషనర్ మనవారిని కోరడం, ఆకోర్కెను మనవారు వమ్ము మన్నించడం జరిగింది.

ఈలోగా పాకిస్థాన్ ప్రభుత్వం ప్రతికారచర్యగా పాకిస్థాన్‌లో వున్న మన హైకమిషనర్ ద్వితీయ కార్యదర్శి శ్రీ తోమీని బహిష్కరించేసినట్లు శ్రీ నందా పార్లమెంటులో ప్రకటించిన దానికంటే ముందుగానే ప్రకటించేశారు. పాకిస్థాన్‌లోని మన హైకమిషనర్ పాకిస్థాన్‌ను ఆ రకంగా 24 గంటల ముందుగా ప్రకటించవద్దని యిందువల్ల కోరివుండలేదో? ఏమైనా పాకిస్థాన్ బహిష్కరణలో వనవున్నా, లేకపోయినా యిట్టా పాకిస్థాన్‌చేత రెండోసారి మోసగించబడడానికి అవకాశాన్ని మనం చేచేతులారాకల్పించుకొన్నామని పార్లమెంటులో పలువురు విమర్శించడంలో అర్థం లేకపోలేదు.

పూర్వంకూడా మనం పాకిస్థాన్ వుద్యోగిని బహిష్కరించినపుడు యిట్లాంటి వుదంతమేజరిగి వారేముందుగా బహిష్కరించేసినట్లు వారిప్రకటననే ముందుగా వెల్వరించడం జరిగింది. మళ్ళీ యీతూరికూడా పాకిస్థాన్ ఎత్తుగడలను పూహించుకోలేక మోసపోయామనే అర్థమవుతున్నది.

పరంపరగావస్తున్న యీ ప్రత్యక్ష అనుభవాలవల్లనైనా మనం పాఠాలను నేర్చుకోలేకపోతున్నామంటె యేమనాలోమరి? ఇంతేకాకుండా యీ వుదంతంలో సంబంధించిన పిడుగురను అధికార రహస్యాల దట్టంక్రింద అరెస్టుచేసారు. వీరిని కఠినంగా దండిస్తామని శ్రీ నందా పార్లమెంటులో హామీ యిచ్చారు. కాని పూర్వం జరిగిన సంఘటనలో చిక్కినవారి పైయేవిధంగా కఠినచర్యల్ను తీసుకోలేదని నందాగారి ప్రకటనవల్ల అర్థమవుతుంది. దేశంలో గూఢచారి పనులకుదిగి, పట్టుపడినవారిపై కఠినంగా శిక్షించడం యిదేనా?

' ' '

మూడుపోకే మన రాజధాని నగరమైన ఢిల్లీలో యింతకూ జాతిపిత గాంధీగారి విగ్రహమైనా వున్నట్లులేదే, కొరా ఇదేమి దేశం అనిపిస్తున్నది. మొన్నపార్లమెంటులో ఆచార్య రంగాగారు ప్రభుత్వ అవ్వపై రాజధానిలో మహాత్మాగాంధి విగ్రహం నెలకొల్పాలని అంటే అప్పుడు యితర కాంగ్రెను నభ్యులు అవును నెలకొల్పాలించేనని అగంచేశారు. మహాత్ముని ప్రతిమ నెలకొల్పబడుతుందనే హామీయివ్వాలని నందాను నిలదీసి అడిగారు పార్లమెంటులో.

మనజాతి అగ్రశ్రేణినాయకుల్ని మరచిపోవడం అత్యాశ్చర్యాన దృశ్యమైనది. దేశంలో యిక్కడుబట్టినా చోటా, ఎడానాయకులు తమ విగ్రహాలను తామే ప్రతిష్టాపన చేయించుకొంటున్నారేగాని యామాత్రం జాతిగౌరవప్రదమైన పనులు చేయిద్దామనే తలంపు మన నాయకులలో యీకోశానా లేకపోవడం మన దౌర్భాగ్యం. సర్దార్‌పటేల్ విగ్రహంకూడా రాజధానిలో యిక్కడా నెలకొల్పినట్లులేదు. ఇకమీద ప్రైనా ముఖ్యమైన పట్టణాల్లో యిలాంటి జాతినాయకుల విగ్రహాలు యేర్పాటు చేయించే పథకాన్ని తయారుచేయడం దాగుంటుంది.

' ' '

సోషలిస్టుపార్టీ పార్లమెంటు సభ్యులకు అప్పుడప్పుడూ వురుగుదొలుస్తూవుంటుంది. పార్లమెంటు ప్రాధమిక మర్యాదలనే అతిక్రమించి మాటలు దురుసుగా ప్రయోగించడంపార్లమెంటుచేత అభిశంసించబడడం వాళ్ళకు మామూలైపోయినట్లున్నది.

—కొరవ 12.వ పేజీలో



శ్రీ దుండి శ్రీనివాసరావు బి. ఎ., సౌభాగ్యవతి కమలమ్మ
(శ్రీ సి. పి. ఎస్. శర్మ సోదరి) వీరి వివాహం 9 తేది కావలిలో జరిగింది.

జీవులు లేకుంటే బ్రతగదా?

బ్లాకు అధికారులందరూ అందులో ఎక్కి 'కుక్క సంతకు పోయినట్లు' గ్రామాలలో మెరువు సంచారంజేసి పాయంకాలానికి స్వస్థానాలకు చేరడం జరుగుతున్నది. ఇది నమాజవికాన ఆశయానికే విరుద్ధం. బి. డి. ఓ. కాని, శేక విస్తరణాధికారి కాని ఒక్కగంటసేపు వట్టుమని ఒక వల్లెలో నిలువలేకపోతే, ఆ గ్రామాన్ని గూర్చి వారు తెలుసుకోగలిగేదేముంటుంది? గ్రామస్తులు వారికి చెప్పకునే అవకాశమెక్కడుంటుంది? గ్రామాలతో, గ్రామస్తులతో నిత్య సన్నిహిత సంబంధమే నమాజవికాన కార్యక్రమ పరమార్థం. దాన్ని భగ్నమొనర్చే వికారాన్ని ప్రోత్సహించరాదు, నమర్థించకూడదు.

నమాజవికాన కార్యక్రమం ఎట్లా అమలు జరుగుతున్నదీ పరిశీలించుటకు నియమింపబడిన సంఘం, ఈ జీవులవల్ల మేలు కంటే కీడే ఎక్కువ జరుగుతున్నదని, అందువల్ల వీటిని వుపసంహరించవలసిందని సిపారసు చేసింది. ప్రభుత్వంమాత్రం ఈ సిపారసును బుట్టదాఖలు చేసినట్లుంది! వైశాల్యము ఎక్కువగాకలిగి, రాకపోకల సౌకర్యాలు తక్కువైన మెట్టప్రాంతాల్లో, విజన్నిప్రాంతాల్లో కొన్ని బ్లాకులకు జీవుల అవసరం కొంత వుండవచ్చు. అలాంటి వాటిలో వాటిని వుంచవచ్చు. కాని ప్రతిగ్రామానికి రోడ్డు, ప్రతిపూరికి. అన్ని సౌకర్యంగల డెల్టా ప్రాంతాల్లో జీవులుదండుగ. ఇవి బ్లాకువుపయోగానికి కాకుండా, దానికి నంబంధించిన వ్యక్తుల విలాసాలకు వుపయోగపడవలసిందే. ఇప్పటికే ఈ జీవులంటే ప్రజలలో అవహేళనాభావం, అసహనవైఖరి మితిమీరినాయి. వీటిమీద ప్రజాధనం లక్షలు కోట్లు తగలేస్తూ అవి దుర్వినియోగమవుతుంటే చూస్తూ వూరుకోడం ప్రజాప్రభుత్వం అవలంబించవలసిన విధానం కాదు. ఇప్పటైనా రాష్ట్రకేంద్రప్రభుత్వాలు వీటివిషయమై తమ పూర్వవైఖరిని పునఃపరిశీలనజేసి, ఈ జీవులను మరొక మంచి వనికి, అవనరమైనవనికి వినియోగింపచేయడం అభిలషణీయం.

— —



* రెండువిషయాల్లో రష్యా-అమెరికారాజీ
* వియత్నాంపోరాటం-జాన్సన్ వివేకికావాలె
* రష్యాచైనాల కమ్యూనిస్టుపోటీసభలు
* సింహళంఎన్నికలు-సిరిమావోఅంచనా
* టోరీలతో లేబర్ల రాజీలేని పోరాటం
* యుగోస్లోవియా అధ్యక్షుడుగా టిటో

ప్రపంచశాంతికి ఉపకరించే రెండు మందివసులేవముక్కంచే వారంలో జరిగినవి. ఒకటి: శాంతి దళాల బాకీ వ రి ష్కా ర మైనది. ఒకరు అడిగితే కాకుండా, తనకై తానే రష్యా ప్రత్యేక శాంతినిధికి విరాళా లిస్తుంది. ఐరాస కార్యదర్శి ఆనిధికి నంబా లకుడు. ఆనిధికి తన యిష్టంవచ్చినంత, యివ్వదలచుకున్న వ్యాళ్లా రష్యా యిస్తా వుంటుంది. ఈ వివరాన్ని అమెరికా ఐరాస ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్ లాటిన్ అమెరికా సీమల ప్రతినిధుల సభలో చెప్పి నాడు. ఈవిధంగా రష్యా - అమెరికాల రాజీ శాంతిదళాల బాకీలచెల్లింపు విషయమై కుదిరింది. శుభం.

రెండవది: ఐ రా స లో రాజ్యాలన్నిటి ప్రాతినిధ్యాన్ని సంస్కరించడానికై ఒక అంశ్త్రయ ప థ కా న్ని పూర్వం రష్యా సూచించెను. దాని ప్రకారం పాశ్చాత్యులు, ఎర్రజెండావారు, తటస్థులనే మూ డు ర కా ల రాజ్యాలకు ప్రాతినిధ్యం వుంటుంది. మనం దీనిని అంగీకరించలేదు. ఆ ప్రా సి యా రాజ్యాలతోబాటుగా మనం కొత్తగా ఐరా సలో చేరిన రాజ్యాలన్నిటికీ యూరప్ కే గాక యితరఖండాలకు చెందిన రాజ్యాలన్ని టికీ విస్తారంగా ప్రా తి ని ధ్యం రావా లన్నాము. దీన్నిబట్టి ఐరాస భద్రతా మండలిలో ఆర్థిక-సామాజికమండలి లో సంఖ్య పెరుగుతుంది. ఆవిధంగా పెరి గినంతవరకు నూత్న స్వతంత్రరాజ్యాల ప్రతినిధులువచ్చి కూ ర్చుం టా రు. 41 రాజ్యాలు, మనతోసహా, దీ ని ని ఆమో దించినవి. ఇప్పుడు రష్యా ఆమోదించి నట్లు తెలిసింది.

ఐరాస భద్రతామండలి శాశ్వతసభ్యులైన ఐదింటిలో రష్యాఒకటి. ఐదుగురి ఆమోదం అవసరం. ఇదిగాక, సాధారణ సభ్యులలో మూడింట రెండువంతుల ఆమోదం అవస రం. ఇకమీద, మిగిలిన శాశ్వతసభ్యుల ఆమోదం, సాధారణ సభ్యులలో అత్యధిక సంఖ్యాకుల అంగీకారం లభించడం కష్ట సాధ్యం కాదు.

పైరెండు చర్యలు ఐరాసను పటిష్టం చేయగలవు. రష్యా--అమెరికాల ఆమోదా నుసారం పనులు జ ర గ డా ని కి వీలవు తుంది.

. . .

ఐతే, ఆకాశం ఇంకా నిర్మలంకాలేదు. నీలిమేఘాలు పూర్తిగా తొలగలేదు. వియత్ నాం రంగాన జరిగే పోరాటాన్ని పెంచి ఉత్తరవియత్నాంమీదకు దూకడానికి అమెరి కన్ మిలిటరీ సన్నాహాలు జరిగితే, ఉ. వియత్నాం సీమను వెనకవేసుకొని ఎర్ర చైనా, రష్యా రాకతప్పదు. ఈ పరిణా మాన్ని గమనించి జాగ్రత్తగా నడుచుకునే వివేకం జాన్సన్ ప్రభుత్వానికి గ ల ద ని మా విశ్వాసం.



ఆనందాలూ, విచారాలూ, శుభాశుభవార్తాలాపాలను విలాసాలు మారకుండా మోసుకొచ్చి నిత్యమూ అందిచ్చే పోస్టుమేన్. పోస్టల్‌శాఖ అంటే ప్రజల దృష్టిలో పోస్టుమేన్‌లేకదా!

(గతవారం దేశమంతటా పోస్టల్ వారోత్సవం జరిగిన సందర్భంలో)

ఈ సందర్భంలో కంబోడియా - అమె రికా దళాలవైషమ్యం విషాదకరం. ద.వియత్ నాం నుండి అమెరికన్ మిలిటరీ దళాలు లేదా అమెరికన్ ఆయుధాలతో ద.వియత్ నాం సైనికుల దళాలు జరగడంతప్ప. వాటిని యికమీద లేకుండాచేతాం అనే ధోరణిని అమెరికా అనుసరించలేదుగనక అట్టివారితో సంప్రదింపులు సాగించి లాభంలేదని కం బోడియా రాకుమారుడు నరోత్తమ సింహ నాయకుడు ప్రకటించాడు. ఉ.వియత్నాంలో వుండే ద.వియత్నాం విమోచనసంఘ ప్రతి నిధులతో నరోత్తముడు మాట్లాడడమే అపరాధమని యెంచే అ మె రి క న్ల తో మాట్లాడి ప్రయోజనంలేదనికూడా ఆయన తెలియజేశాడు.

నరోత్తమ సింహనాయకుడు స్వాతంత్ర్య పిపాసి. అందువల్ల ఆయన అమెరికన్లను కొన్ని అంశాలలో విరోధించడం సబబు గానే కన్పించినప్పటికీ, తెగిందాకా రాకు లాగి అవలి మకాంలోచేరి, అవల రాగల దుష్పరిణామాలకు దుఃఖించినా లాభ ముండదు.

. . .

ప్రపంచంలోని కమ్యూనిస్టు రాజ్యాల- పా ర్టీ ల కూ టా న్ని మార్చి ఒకటిన మాస్కోలో జరిపించడానికి రష్యా పూను కుంటే, ఎర్రచైనా ఆసియా ప్రపంచసభను పోటీగా పిల్వదలచింది. దాని అండనా యి ట్లు న్న ది. ప్రపంచంలోని క. పార్టీ సభ్యత్వం నా లు గు కో ట్ల 20 లక్షలు. ఇందులో చైనా సభ్యత్వం ఒక కోటి 85 లక్షలు; ఇండోనిషియాది 25 లక్షల సభ్య త్వం; రెండూ కల్పితే రెండు కోట్ల 10

—కొరవ 11 వ పేజీలో

శాస్త్రిమంత్రం పారింది, జ్ఞానోదయం కలిగింది!

మన నదిపోత్తముడైన సామ్యశ్రీ మంత్రం పారింది. జ్ఞానోదయంకలిగింది. ఇండియా-ఆంగ్లసీమల వుమ్మడిప్రయత్నాల మూలంగా ప్రపంచానికొక న్యూక్లియర్ గ్యారంటీ (అణ్వస్త్ర సంరక్షణ) లభ్యం కానున్నది. రానున్న ప్రపంచ ప్రభుత్వ స్థితిగతుల సత్ఫలితాలకై ఈలబ్ధి ఎంతో వుపకారి.

ఆంగ్లసీమకువెళ్ళి న్యూక్లియర్‌షీల్డ్ లేదా న్యూక్లియర్ అంబ్రెల్లా (అణ్వస్త్రకవచం, అణ్వస్త్రఛత్రం) సంపాదించావా లేదా అని కొందరు, కొంపదీసి వాటినేతెచ్చావా యేమయ్యా అని మరికొందరు మనదేశంలో శాస్త్రీజీని ప్రశ్నించారు.

ఈ ప్రశ్నలకన్నిటికీ మన పార్ల మెంటులో మన ప్రధానమంత్రి చెప్పిన జవాబులకంటె మరింత స్పష్టమైన సమా ధానం బ్రిటిష్‌పార్లమెంటులో బ్రిటిష్‌ప్రధాని గావించిన ప్రసంగంద్వారా దొరికిందంటే నమ్మండి. బ్రిటిష్ ప్రధాని పల్కులతో బ్రిటిష్ రక్షణమంత్రి నుడువులను కల్పి చదువుకోండి.

విల్సన్: "అణుశక్తిసందానికి జలాంత ర్గాములు పోలారిస్‌రకంవుండగానే మనకు రక్షణ పూర్తికాలేదు. అమెరికా మనకు వాటికి అవసరమైనశక్తిని, పరికరాలను యియ్యవలసివున్నది. మన స్వంత అణ్వ స్త్రాలవలన మనకు ప్రపంచంలోని అగ్ర రాజ్యాలకూటమిలో గౌరవస్థానం లభిస్తున్న దనుకోవడం భ్రమ. ఈ పదవిలో నాకు ముందుండిన పెద్దమనిషి సోవియట్ రష్యాతో కలహంవస్తే ఒంటరిగా ఈదేశం పోరి, నెగ్గగలదని ఆయన భావించాడా లేక బ్రిటిష్ జనాభా తుడిచిపెట్టుకపోయే టందుకని కార్యక్రమం ఆరంభించదలచి నాడా? ఏమటి స్వంత అ ణ్వా స్త్ర ప టున్నాదం? జర్మనీ, స్పెయిన్, ఇటలీ, కెనడా, ఇండియా, జపాన్, ఈజిప్టు, ఇజ్రాయిల్ సంకల్పించుకుంటే సంవత్సరా లక్కరలేదు, కొన్ని మాసాలలో అవి అణ్వస్త్రరాజ్యాలు కాగలవు. ఓ హర్యామ్ దొరా! చైనాదెబ్బను కాచుకోడానికి ఇండి యాను అణ్వస్త్రరాజ్యంకమ్మంటావా? ఐతే పాకిస్థానో? దక్షిణాఫ్రికాకు ఆయుధాల సప్లయిలవిషయంలో, జాతి-రంగుభేదముల విషయంలోనూ మనం అవలంబించే వైఖరిపై మనకుదక్కే గౌరవం ఆధారపడి వుంటుంది."

వారం..
వారం...
దేశద్రిమ్మరి

హెలీనీహీలీ: "చైనాబాంబు అభినవిధా నాన్నను సరించే దేశాలకు, అణ్వస్త్రాలులేని సీమలకు గొప్ప వుపద్రవకారి. ఈదేశాల కన్నిటికీ అణ్వస్త్రరాజ్యాలు రక్షణనియ్య వలెను. పాశ్చాత్య అ. రాజ్యాలు రష్యాతో గావించబోయేదర్చలలో యిది ప్రాధాన్యం వహించవలెను. రష్యా అట్టిరక్షణకు అంగీ కరించనియెడల, పాశ్చాత్యరాజ్యాలే అట్టి రక్షణనివ్వగలగడంసాధ్యమా అనే సంగ తిని బ్రిటిష్‌ప్రభుత్వం ప్రస్తావించి, అందుకై పూనికవహించవలెను. చైనా బెదిరింపు వలన తమ రక్షణకార్యక్రమాలలోపడ్విన లోటును మనం భర్తీచేయకుండా, భీతి చెందినసీమలను అణ్వస్త్రాలను చేయవద్దని చెప్పడం సాధ్యమా? నిజంగా అవి అట్టి అస్త్రాలనుతయారుచేస్తే ప్రపంచానికి విప రీతమైనప్రమాదం తప్పదు."

ఈ యిద్దరి ప్రసంగాలకు తోడుగా బ్రిటిష్ నిరాయుధీకరణమంత్రి యిట్లనెను: "చైనా దుశ్చర్యనెదిరించి లాల్‌బహదూర్ శాస్త్రి అణ్వస్త్రోత్పత్తిపోటీకిదిగక నిశ్చ లంగా, నిర్భయంగావుండడం లోకమంతా ప్రశంసించి ఉచితంగా అభినందించవల సిన విషయం."

. . .

నాగాలాండ్ సమస్య కథకు మరింత క్లిష్టమగునో ఏమో తెలియదుగాని, కాశ్మీర్ సమస్యను మన వక్రభాష్యాచార్యులవారు మరింత విషమంగా తయారుచేయడానికి సంకల్పించినట్లు ఈ ప్రకటనవలన తేట తెల్లమైనది.

"ఇప్పటి మన కాశ్మీరనీతి అసందిగ్ధంగా వున్నది. దానికి ఒకదిశలేదు. ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావలెను. మనమాటకు చేతలకు భేదంవున్నది. అమాటలందునా భేదాలున్నవి. ఒకరు వల్కినట్లుంకొకరు వల్కరు. కాశ్మీర్ స్థితిలో భేదం వుండదని ఒకనాడు, అది కలిసిపోతుందని ఒకనాడు నాయకులు ప్రసంగిస్తున్నారు. పాకి స్తాన్‌తో మైత్రి కావాలంటున్నాము. కాని ఆ సీమతో మనసంబంధాలు మరింత చెడి పోయే పనులు చేస్తున్నాము. కాశ్మీర్ కల యిక ముఖ్యమా లేక పాకిస్తాన్‌తో మైత్రి, కాశ్మీర్ ప్రజాభీష్టాన్ని గౌరవించడం ముఖ్యమా? నన్నడిగితే, ఇప్పటి భారత ప్రభుత్వపు కాశ్మీర్ నీతివల్ల మనకు ప్రయో జనాలకంటె చిక్కులే ఎక్కువ."- శ్రీ జయ ప్రకాశ నారాయణ ప్రకటన, డిసెంబర్ 18 న కలకత్తాలో వెల్వడినది.

దాగ్గా నడగవయ్యా, చెప్తాడు.

సర్వోదయమండలి ఇక ఈ నాయకుని బ్రతిమాలుకుని మౌనవ్రతం చేయించడం అన్నిటికంటె ముఖ్యం.

మన సామ్యశ్రీ నల్ల విడవడంలో వచ్చిందీదోషం. ఆయన 'పూర్వీకుడు'

—కొరవ 8.వ పేజీలో

అశోకా రాయల్ టాల్క్ పౌడర్ డీలక్స్



నూతనోత్సాహానికి, మరులు గొలుపు పరి మళానికి, వేలాదిసినీ తారలు, సౌందర్య వతులు ఈ అపూర్వ మైన రాయల్ టాల్క్ పౌడరుడీలక్సును ఉప యోగించి, వారి సౌం దర్యమును పెంపొం దించుకొనుచున్నారు.

విజయా కెమికల్స్, 35, క్లైమెన్స్‌రోడ్డు - వపేరి వారం - మద్రాసు-7.

స్టాకిస్టు:, రామా ఏజన్సీస్ - నెల్లూరు.

లివర్ వ్యాధియా?
ఇందుకు తగిన చికిత్స

జమ్మివారి
లివర్‌క్యూర్



బిడ్డల యొక్క లివర్ మరియు, స్ప్లీన్ వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము.

జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4.

బ్రాంచీలు: బెంగుళూరు-2; కుంభకోణం; తిరుచిరాపల్లి-2; హైదరాబాద్-20

ప్రజాస్వామ్యంలో న్యాయపరిపాలన

న్యాయశాఖ మన నూత్న వ్యవస్థానుగుణంగా మార్పు చెందాలె!

నెల్లూరు భావుకుల సదస్సులో మంత్రి శ్రీ నరసింహరావు భావోదాత్త ప్రసంగం

"ప్రజల్లో అభిప్రాయ రాహిత్యం కన్నా ఆలోచనాత్మకమైన అరాచకాన్ని నేను కోరుకుంటాను. శ్మశాన నిశ్శబ్దాన్ని యెవరు కోరుకుంటారు? (I prefer nation-wide confusion rather than nation - wide opinionlessness. Who wants the silence of the grave?)" - ఏదో ప్రబలమైన కొత్త కంఠధ్వని వినబడుతున్నదే! ఎవరివబ్బా యీమాటలు! ప్రవక్తవా? తత్వవేత్తవా? కవివా? అని ఆశ్చర్యపడిపోనవసరం లేదు. ఈమాటలు మన మంత్రిగారివి, అవును సాక్షాత్తు మనమంత్రిగారివే, న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారివి. మన మంత్రివర్యులలో యింతటి భావుకులున్నారా? ఇంతటి లోతైన ఆలోచనా పరులున్నారా? అని అనుమానం ప్రకటించే వారికి నేనుచెప్పేదేమిలేదనుకోండి.

అయినా మనదేశంలో యిప్పటి పరిస్థితులెట్లావున్నాయంటే-వున్నత రాజకీయ పదవుల్లో, వుద్యోగాల్లోవున్న వ్యక్తులు చాలామంది యెట్లా తయారైవున్నారంటే అలోచిస్తే యెక్కడ మన అధికారం వూడిపోతుందోనని అసలు ఆలోచించడమే మానివేసి పొట్టిపోయిన వ్యక్తులుగా వున్నారా అనిపిస్తున్నది. ఇందుకు పూర్తి భిన్నమైన వ్యక్తిగా, నిత్యఅధ్యయనశీలిగా, సాంఘిక, రాజకీయ శాస్త్ర పారంగతుడుగా, అధునిక పండితుడుగా కనపడ్తారు న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారు.

మొన్న ఆదివారం "ఫోరంఫార్ ఫ్రీథాట్" వారి అధ్వర్యాన నెల్లూరు టౌను హాలు భవనంలో జరిగిన సభలో శ్రీ నరసింహారావుగారు చేసిన ప్రసంగం చాలామందిని ముగ్ధుల్ని చేసిందనకతప్పదు. మంత్రి అయివుండికూడా ఆయన అంతటి హార్దికమైన ధర్మచేతారంటే మరీ ఆశ్చర్యపడిపోయాం మాపోటివాళ్లం. ఇంతకూ ఆయన మాట్లాడినది-ప్రజాస్వామ్యంలో న్యాయశాఖ-అనే అంశంమీద. ఉపన్యాసాంశం యెంత రసహీనమైనదో ఆయన ప్రసంగం అంత రసవంతంగావుండింది.

ఆయనచేసిన ప్రసంగంలోని ప్రధాన భాగాలను యీక్రింద యిస్తున్నాం: అనాది నుంచీ మన సమాజంలో న్యాయపరిపాలన, ధర్మనిర్వహణ అనేవి ముఖ్య కర్తవ్యంగా యెంచబడుతున్నప్పటికీ-నేటి మన ప్రజాస్వామ్యంలో న్యాయపరిపాలన అనే దానికి యివ్వవల్సిన ప్రాథమిక ప్రాముఖ్యాన్ని యివ్వకుండా, అనినాదాన్ని మనం యీమధ్యన యెందువల్లనో మర్చిపోయినట్టున్నాం. ఎంతో పూర్వంనుంచీ గ్రామస్థాయిలో మనకు పంచాయతీల్లాంటివి వుంటున్నప్పటికీ వాటి ప్రధాన వుద్దేశ్యం న్యాయపరిపాలనేగాని, అభివృద్ధి కార్యక్రమాలనేది అనాడు అంతగాలేదు.

మంచి కానివ్వండి, చెడుకానివ్వండి, యిటీవల శాసనంద్వారా మనం యేర్పరుచుకొన్న పంచాయతీరాజ్య వ్యవస్థ ప్రభావం అట్టడుగునవున్న గ్రామస్థాయిలోకూడా కొంతకుకొంత కనపడుతున్నది. కాని ఈ నిష్పత్తిలోనైనా జుడిషియరీ న్యాయశాఖ) అనేది గ్రామస్థాయి ప్రజాజీవితంలో యెక్కడా నమ్మికతమై అవతరించినట్టుగా లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థ అవసరాలకు తగినట్టుగా నిజమైన జుడిషియల్ యంత్రాంగమనేది నేడు మనకు లేదనే చెప్పాలి. ఎప్పుడో బ్రిటిష్‌వారి హయాంలో ఫ్యూడల్ వ్యవస్థలో అవతరించిన యంత్రాంగమే నేటికీ యేమార్పులేకుండా కొనసాగుతున్నది. దీని పునర్నిర్మాణానికి మనం తీవ్రంగా యోచించాలి, ప్రయత్నించాలి.

ఒకరకంగా నేటి న్యాయస్థానాలు నగటుస్తాయి మనిషిని హింసించడానికి, వేధించడానికి, బాధించడానికి, నశాయించడానికి మాత్రమే తోడ్పడుతున్నాయా అనే అనుమానంకూడా కలగకపోలేదు. కోర్టులంటేనే, అక్కడ జరిపించాల్సిన దీర్ఘమైన తతంగాలంటేనే కొందరికి భయం. కోర్టులంటేనే యీసడించుకొంటూ, భయపడుతూ వాటిల్లో యేమాత్రం నమ్మకంలేని ప్రజలు కొన్నిగ్రామాదుల్లో వుంటుంటే, మరోప్రక్క నిత్యమూ కోర్టులచుట్టూ తిరుగుతూ కోర్టు వ్యసన్లాగవుండే గ్రామాదులు సైతం వున్నాయి. ఈరెండు ధోరణులు అనారోగ్యకరమైనవి.



నేటి నిత్యవ్యవహారంలో అనేకదోట్ల, అనేక పర్యాయాల పరిపాలన అనేది సామాన్యునిదృష్టిలో ఒక ప్రహసనంగా దృశ్యమానమవుతున్నది. దీనికి కారణాలు లేకపోలేదు. మంది బలంవల్ల, మూకబలం వల్ల శాసనసభల్లో చేయబడుతున్న శాసనాలు ఒకవైపు; శాసనవాక్య నిర్మాణంలో లొసగులున్నాయనో, లేక రాజ్యాంగ బద్ధంగా లేదనే కారణంవల్లనో చేసిన శాసనాలు కోర్టులచేత రద్దయిపోవడంవొకవైపు; సలక్షణంగా శాసనమైన తర్వాత అందులో గర్భీకృతమైన న్యాయానికి, సత్యానికి విలువ యివ్వకుండా కేవలం సాంకేతిక ధోరణిలో పనులునిర్వహిస్తున్న పరిపాలనా యంత్రాంగాలు; యిట్లా దేనిదారి దానిది, ఎవరి వరిది వారిదిగా అయిపోతూ, యీ మూటినీ ముడివేసే యేకగమ్యమూ, లక్ష్యమూ లేకుండాపోతున్నది. ఇట్లా యేకోన్ముఖతలేకుండా పరిపాలనాంగాలు వొకదానికొకటి స్పర్థించుకొంటూ పరస్పర వైరుధ్యం యేర్పడుతుంటే ప్రజాస్వామ్యం నిలవనూ నిలవదు; న్యాయపాలనకు అర్థం వుండనూ వుండదు. ఇట్లాంటి అగమ్యమైన వాతావరణంలో-సామాన్యునిలో న్యాయం పట్ల నమ్మకాన్ని, ప్రజాస్వామ్యంపట్లవిశ్వాసాన్ని ప్రోదిచేసే విలువలే లుప్తమైపోతవి.

రాజ్యాంగాన్ని (Constitution) వొక్క కోర్టులే యెప్పుడూ పరిరక్షించలేవు. అసలు ప్రజలకే దానిలో నమ్మకం, భక్తి వుండాలి. అదే దానికి రక్ష. రాజ్యాంగం ప్రజలకేమేమి ప్రసాదిస్తుందో, దాని లక్ష్యాన్ని, దానిలో గర్భీకృతమైవున్న సత్యాన్ని దృష్టిలో వుంచుకొనందే ప్రజాస్వామ్యానికర్థమేముంది?

—తరువాయి 11-వ పేజీలో

ఇద్దరు కేంద్రమంత్రుల రాక

రాష్ట్రంలో వాణిజ్య పంటల తగ్గుదల-వస్త్రాల కంట్రోలు-సహకారసంఘాల పాత్ర

గతవారం యిద్దరు కేంద్రమంత్రులు హఠాత్తుగా హైదరాబాదు వచ్చారు. ఒకరు వాణిజ్య మంత్రాంగంలో వుపమంత్రి యస్. వి. రామస్వామిగారు; మరొకరు సహకారం, సమాజవికాస మంత్రి యస్. కె. డేగారు.

వీరిద్దరూ ఆంధ్రప్రజలకు సుపరిచితులే. ఎస్. కె. డే. గారు రెండుమాసాలకొకసారి ఏదోఒక కారణాన (నెపంపైన) ఆంధ్రప్రదేశ్ రాజధానికి వస్తూవుంటారు. కనుక ఆయనగురించి మనకు తెలియకుండావుండడానికి వీల్లేదు. ఇక రామస్వామిగారి విషయం. ఈయన్ను ఆంధ్రులుకాని, ఆంధ్రులను యీయనకాని యిప్పట్లో మరువలేరు. గత సంవత్సరం కాకినాడలో జరిగిన వుదంతం అందరికీ తెలిసిందే. అప్పుడాయన రైల్వేమంత్రాంగంలో వుపమంత్రి. ఇప్పుడాయన వాణిజ్య మంత్రాంగంలో వున్నారు. ఎగుమతులకు వీలుగా అవకాశమున్న వస్తువులు, పదార్థాలవుత్పత్తి హెచ్చుగా జరిపించడానికి, అందులో రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని పొందడానికి ఆయన ప్రస్తుత రాజధానులన్నీటినీ సందర్శిస్తున్నారు. కొన్నిరకాలైన మిల్లుబట్టలపైన ధరల కంట్రోలు భారతప్రభుత్వం విధించింది. ఇవి సక్రమంగా, కట్టుదిట్టంగా అమలుజరిగి, బట్టలు అన్ని ప్రాంతాల్లో తృప్తికరంగా పంపిణీ జరిపించడంకూడా ఈయన బాధ్యత.

కేంద్రస్థాయిలోవలెనే, రాష్ట్రం-జిల్లా స్థాయిల్లోకూడా విజిలెన్సు సంఘాలు యేర్పాటుచేయమని రామస్వామిగారు రాష్ట్ర ప్రభుత్వానికి సలహాయిచ్చారు. ఈ సంఘాల్లో అధికార్లు, వర్తకులు బాధ్యతకల అనధికార్లు ఉండాలనీ, వస్త్రాలనన్నై సకాలంలో చాలినంతగాజరిగేటట్టు చూడడానికీ, ఇందుకోసం టెక్స్‌టైల్ కమిషనర్‌తో ఎప్పటికప్పుడు సంబంధాలు పెట్టుకొనడానికీ, వీలుగా పరిశ్రమలశాఖా డైరెక్టరును లైజను ఆఫీసరుగా వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

నాలుగు సంవత్సరాలక్రితం, బట్టల మిల్లుల యజమానులంతా ప్రభుత్వం వద్దకు

మా హైదరాబాదు విలేఖరి

పోయి, మేమే స్వచ్ఛందంగా ధరలను, ఉత్పత్తిని కంట్రోలుచేసి, ఆ ధరలకు అమ్మిస్తామని హామీఇచ్చారు. నిరుటివరకు ఈపద్ధతి అమల్లోవుంది. సూపర్‌ఫైన్, మీడియమ్‌రకాల బాగ్గపైన ఉత్పత్తిచేసిన మిల్లులోనే ధరలు అచ్చువేసి పంపిణీ చేశారు. కాని ఎందుచేతనో ఇంక ఈ పద్ధతినవలంబించలేమని ఈ సంవత్సరారంభంలో ప్రభుత్వానికి మిల్లుయజమానులు తెలియజేశారు. అందుకని ప్రభుత్వమే కంట్రోళ్లను విధించి, అమలుచేసే బాధ్యత వహించవలసివచ్చింది. ఈ కంట్రోళ్ళు భారతదేశం మొత్తం బట్టవుత్పత్తిలో దాదాపు సగం ఉత్పత్తిచేసే చేనేత పరిశ్రమకు వర్తించదు. మిల్లువస్త్రాల్లోకూడా మేలురకానికి చెందిన ధోవతులు, చీరెలు, షర్టింగ్సు, డ్రిల్లులాంటి కోటింగ్‌వస్త్రాలకే వర్తిస్తుంది. మిల్లుబట్టల ఉపయోగంలో నూటికి 40 వంతులు ఈరకం వస్త్రాలే ఉంటాయని రామస్వామిగారు చెప్పారు.

ఇంతవరకు బాగానేవుందికాని ఎగుమతులకు సంబంధించిన పదార్థాల వుత్పత్తి విషయంలోనే ఆయనచేసిన ప్రసంగం విస్మయాన్ని కలిగించకమానదు. మన రాష్ట్రంనుంచి యెగుమతి అయేవాటిలో పొగాకు, వేరుశనగ, చేతిపరిశ్రమలు ముఖ్యమైనవి. భారతదేశం ఏటా రూ 20 కోట్లు విలువచేసే పొగాకు యెగుమతి చేస్తుంది. ఇందులో అత్యధికభాగం ఆంధ్రదేశంలోనే వుత్పత్తిఅవుతుంది. కొన్నిసంవత్సరాలు ఆందోళనచేయగా, భారత స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషను (ఎస్. టి. సి.) మార్కెటులో ప్రవేశించి, విదేశకంపెనీలు ముఖ్యంగా ఇంపీరియల్ టొబాకోకంపెనీ వారు ధరలను కావాలనితగ్గించి, రైతుకు అన్యాయం చేయకుండా కాపాడేటందుకై, తగినధరకు వర్జీనియాపొగాకును ఖరీదుచేసి నిలవచేసేటందుకు ఈ సంవత్సరం నుంచి పూనుకున్నది. అయితే ఎస్. టి. సి. తన కార్యకలాపాలను పొగాకుప్రాంతంలో యింకా విస్తరించవలసిదే, పొగాకు వుత్పత్తిదార్లందరికీ ప్రయోజనంకలగడం సాధ్యంకాదు. రెండవది, మేలురకమైన పొగాకు వుత్పత్తి హెచ్చుగా జరిపించడంలో రాష్ట్ర ప్రభుత్వబాధ్యతకూడాచాలావుంది. ముందు ఉప్పుపట్టినప్రాంతాల్లో పొగాకు పండించకుండా ప్రభుత్వం నిషేధించాలి. వర్జీనియా పొగాకు ఎకరాటంట హెచ్చేట్టుచూడాలి. లేకపోతే ధర పెరగవచ్చును. అందువల్ల మన ఎగుమతులకే దెబ్బతినవచ్చును. ఐదు సంవత్సరాలక్రితంవరకు బ్రిటన్ లాంటి దేశాలు తమ వర్జీనియాపొగాకు అవసరాల కోసం భారతదేశంపైనే పూర్తిగా ఆధారపడేవి. కాని యిటీవల రొడీషియాలాంటి ఆఫ్రికాదేశాలు ఉత్తమమైన పొగాకు వుత్పత్తిని ప్రారంభించి, భారతదేశంతో పోటీ పడుతున్నాయి. మనమార్కెట్లను మనం దక్కించుకోవాలంటే నాటుపొగాకువుత్పత్తి పూర్తిగా తగ్గిపోవాలి.

—తరువాయి 11-వ పేజీలో

ప్రకటన

సూళూరు తాలూకా, మిట్టాత్మకూరు గ్రామకాపురస్తురాలు క్యానంపూడి మీనమ్మ ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడ మేమనగా:-

మా కుటుంబ భూములమీద నా భరణం ప్రథమ చార్జీగాను, మా ఇంటిలో నివాసముచేయు హక్కున్నూ వున్నది. భరణంబాకీ పాతది రూ. 3600/- లు వున్నది. కాబట్టి నా కుమార్డు శ్రీరాములురెడ్డి చేయు విక్రయములు, సదరు చార్జీకి, బాకీలకు లోబడి యున్నదనిన్ని, యిల్లు విక్రయించుటకు హక్కులేదనిన్ని లోకులు తెలుసుకొనవలయును.

క్యానంపూడి మీనమ్మ.
మిట్టాత్మకూరు, 15-12-64.

అమలాపురం డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

E. P. No. 429 of 1964.

S. C. No. 730 of 1963.

అల్లూరి నారాయణరాజుగారు —వాది.

(1) కట్టా సత్తిరాజు
(2) యూ. సుబ్రహ్మణ్యం } -ప్రతివాదులు.

పై నెంబరు డిక్రీబాకీగాను ప్రతివాదుల తాలూకు, ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టువారియెదుట 11-1-65 తేదిన పగలు 11 గంటలకు వేలము వేయబడును. పాడుకోదలచినవారు వచ్చి పాడుకోవచ్చును.

షెడ్యూలు:-

అమలాపురం తాలూకా, అమలాపురం సబురిజిష్టరులో చేరిన బోడసకుర్రు గ్రామం తాలూకు 1-వ ప్రతివాది తాలూకు.

(1) తిరాయితీ మెర్క రివిజను సర్వే నెం. 184/2 రులో వుత్తరంవైపు య 0-19 సెంట్లుకు హద్దులు:- [తూ] తుంత [ద] దొమ్మేటివారి కొబ్బరితోట [ప] శ్రీరామాలయం [వు] చెల్లుబోయిన లక్ష్మమ్మగారి కొబ్బరితోట. ఈ హద్దులమధ్య య 0-19 ట్లున్నూ అందలి నానాఫలవృక్షములున్నూ.

(2) గ్రామకంఠం రివిజను సర్వే నెం. 185/12 రులో తూర్పువైపు య 0-20 సెంట్లుకు హద్దులు:- [తూ-ద] రోడ్డు [ప] కడలి సూరన్న యిల్లు [వు] కట్టా నరసింహామూర్తిగారి యిల్లు. యీ హద్దులమధ్య య 0-20 ట్లు భూమిన్నీ, ఇందులోని దబలుబంగాళా పెంకుటియిల్లు, యింటిని అంటివున్న తల్పులు, ద్వారబంధములు, సైకప్పువగైరా, నానాఫలవృక్షములున్నూ వెరశి:- 2 ప్రతులు బోడసకుర్రు O.C.S. వారిపేర 1-వ ప్రతివాది 26-4-57 తేది వ్రాయించియిచ్చిన అస్వాధీనపు తనఖా పత్రము తాలూకు బాకీ రమారమి రూ. 4000/- లకు లోబడిన్నీ.

2-వ ప్రతివాది తాలూకు.

(2) యీనాంమెర్క రివిజను సర్వే నెం. 181/4 రు పూరా, య 2-90 ట్లులో దక్షిణంవైపు య 1-40 ట్లులో వుత్తరంవైపు య 0-74½ సెంట్లుకు హద్దులు:- [తూ] సర్కారుపుంత [ద] కట్టా శ్రీరాములుగారి భూమి [ప] రోడ్డు [వు] దొమ్మేటి సత్తిరాజు అనే పశ్శెయ్య భూమి. యీ హద్దులమధ్య య 0-74½ ట్లు భూమిన్నీ ఇందులోవున్న పెంకుటిబంగాళాయిల్లు, దానికి అంటివున్న తల్పులు, ద్వారబంధములు, సైకప్పు వగైరాలున్నూ, కొబ్బరితోటవగైరా, నానాఫల వృక్షములున్నూ బోడసకుర్రు O.C.S. వారిపేర 2-వ ప్రతివాది 15-4-57 తేది వ్రాయించియిచ్చిన అస్వాధీనపు తనఖా పత్రము తాలూకు బాకీ రమారమి రూ. 4900/- లకు లోబడిన్నీ వేలము వేయబడును.

— సూచిమంచి ప్రకాశం.
వాది అడ్వకేటు.

వార్తలు

★ ఆత్మకూరు కలరా: నాశిరకం బియ్యం
★ తాళ్లూరు కాంగ్రెస్‌వాదుల అలౌకిక
వైఖరి: మంత్రి వుచితసమాధానం
★ జయంపుకు త్వరలోటెలిగ్రాం,టెలిఫోన్
★ కనిగిరిక్లబ్బు: భూమి తనఖాబ్యాంకు
★ కోటలో శ్రీ వామనరావు, బుల్లెయ్య

కోడూరు బస్సు 'రికార్డుబ్రేక్'

ఆన్మకొక శివరాత్రి అంటారు. దీనిభావ మేమో వాకుతెలియదుకాని; ఆన్మ లో కాసుండికాని, ప్రైంపు తిరిగికాని ఎరుగని కోడూరు బస్సు ((బ్రెండ్) మొన్న ఒక సెకండు కూడాలేకుండా రాకపోకలు సాగిం చింది. ప్రపంచ చిత్రాలలో ఒకటిగా వరిగ ణింపదగిన ఈ చిత్రాన్నిచూచిన ప్రతి ఒక్కరికి సంభ్రమాశ్చర్యాలు కలిగాయి. ఆ డ్రైవర్ అన్నట్లు అది రికార్డుబ్రేక్! ఈ అపూర్వ సంఘటనకు మొదలియార్‌గారిని అభినందించాలా? లేక, డ్రైవరు కండక్ట రును ప్రశంసించాలా? ఆదీగాకపోతే, ఆ బ్రిడ్జిపై ప్రయాణించినవారి ఆదృష్టాన్ని కొనియాడాలా?

—ఒకపాత ప్రయాణీకుడు

కోలగట్ల పంచాయతీ

33 ఏండ్లు నిరవధ్యకాధిపత్యంగా పం చాయతీని ఏలి, గ్రామాభివృద్ధికి నిస్వార్థంగా కృషిచేసిన శ్రీ పండ్రూరు వెంకటసుబ్బా రెడ్డి నమితి అధ్యక్షుడైన కారణంగా రాజీ నామా యివ్వగా, ఆయన స్థానంలో పం చాయతీ ప్రెసిడెంటుగా శ్రీ చిట్టమూరు వెంకటకృష్ణారెడ్డిగారు ఎన్నుకోబడినారు. శ్రీ వెంకటకృష్ణారెడ్డి యువకుడు, విద్యా వంతుడు, వుత్సాహి, శ్రీ ఆనం సంజీవ రెడ్డిగారి అనుంగుమిత్రుడు, శ్రీ వెంకట సుబ్బారెడ్డిగారి అల్లుడు. —ఒ. వి.

శాఖవరం మరణం

కవి, రచయిత, ఉపాధ్యాయుడైన శ్రీ సోమరాజుపల్లి వెంకయ్యగారి తల్లి శ్రీమతి కోటమ్మ హృద్రోగంతో 12 వేది ఆదివారం కాసేంది. ఆమె వయస్సు 68 సంవత్స రాలు. శ్రీమతి కోటమ్మ, ఆమె భర్త సుబ్బయ్య వెంగుపూరు రామకృష్ణ మఠా నికి చెందిన శ్రీ యతీశ్వరానందస్వామివారి వుపదేశాన్ని పొందినవారు.

తల్లినికోల్పోయిన శ్రీ వెంకయ్యకు, కుటుంబానికి మా సానుభూతి.

ఉదయగిరి ప్రకటన

ఉదయగిరి తాలూకా కనియంపాడు, దాకలకొండ పిర్కాలలో కొంతభాగం మినహా తక్కినప్రాంతమంతా ప్లేగు ఎండి పోతున్నది. 1200 ఎకరాల ఆయకట్టుకల నక్కలగండి 10, 11, 12, 13, తూముల క్రింద సిరందక ప్లేగు ఎండిపోతున్నది. భైరవరం, గుంజెమడకల, నందిపాడు, తెక్కుపాడు, భీమవరం, పెదమాదనూరు, అడవేపి, గండిపాళెం, కొండారెడ్డివల్లె, దాబోలు, వెంకటాపురం గ్రామ చెరువుల క్రిందకూడా సిరుదాలక ప్లేగు దెబ్బతిని పోయినది. ప్రభుత్వంవిదారింది, నష్టపడిన గ్రామాలకు శిస్తు రెమిషన్ యివ్వవల సిందిగా కోరుతున్నాము.

—ఎన్. బాదర్‌వల్లి

పెద్దపవని వర్ధంతి

పంచాయితీ ప్రెసిడెంటు శ్రీ వసుపు లేటి శ్రీరాములుగారి అధ్యక్షతన అమర జీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి నభ జరి గింది. హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ ఎం. వి. రామా, బి. బాగేశ్వరరావు, జి. బాపిరామమూర్తి, ఎస్. లక్ష్మీకాంతయ్య గారలు శ్రీరాములుగారి ఆత్మార్పణాన్ని గూర్చి వుపన్యసించారు. గ్రామసేవకుడు శ్రీ కె. కృష్ణారెడ్డి వందన సమర్పణం గావించారు.

—కొరవ 7 వ పేజీలో



అబ్బాకొక కొడుకు, అమ్మాకొక కూతురు
హాయైన బ్రతుకు!

(కుటుంబ నియంత్రణను అనుసరించిన తెలివైన
శ్రీ అబ్బారెడ్డి మరుమూడవరెడ్డి దంపతులు)

★ పుట్టి పెరగడానికి జీవితమంతే అరణ్యంకాదు;
అది ఒక ఆరామం వంటిది—ఈ అవగాహనతోనే ★

కుటుంబ నియంత్రణం కావాలంటాను!

ఈనాడు ప్రపంచ మానవకోటిని యెదుర్కొనే ముఖ్యసమస్యలలో ఆనాభా సమస్య వొకటి. ఈ 30 సంవత్సరాలలో ఆనాభాదాదాపు రెట్టింపైనది. ఇకవచ్చే 30 సంవత్సరాలకు ప్రపంచ ఆనాభామరెం డింతలవుతుందట. ఇలా పెరుగుతూపోతే మానవుని మనుగడ యిట్టాగఅనిశ్చయవడే పరిస్థితులు యేర్పడ్డాయి. ఆనాభా పెరుగు దల అనేది భయంకర సమస్యగా తయా రైన దేశాలలో మనదికూడా వొకటి.

కాస్త్ర పరిశోధనలు యిక్కువై మంది మంది మందులు కనిపెట్టబడినవి. డాక్టర్లు, నర్సులు, మంత్ర సానులు, ప్రసూతి కేంద్రాలు, అనువత్రులు, మాతా శిశు సంరక్షణకేంద్రాలు, మండుల పాపులు యేర్పడినవి. పల్లెలుకూడాయీ సౌకర్యాలు పొందుతూన్నవి. గర్భిణీ స్త్రీ డాక్టరు సల హాలు పొందుతున్నది. కాన్పులో జరిగే మరణాలు, పసిబిడ్డలదావులు బాలవరకు అరికట్టబడ్డాయి. యుక్తవయస్సు రాగానే, 14, 15 సంవత్సరాలు రాగానే, ఆడపిల్ల లకు పెండ్లిండ్లు చేయడంద్వారా యిక్కువ మంది పిల్లలలను తక్కువ వయస్సులోనే పొందడం జరుగుతున్నది.

మనదేశ పరిస్థితులను దృష్టిలో వుంచు కొన్నవాడు కుటుంబ నియంత్రణ యింత అవసరమో బోధపడుతుంది. దేశంలో యివ్వాడు చదువు సంధ్యలున్నవారి సంఖ్య కన్నా, చదువురానివారి సంఖ్యే బాలా ఇంతకూ ఈ 'కుటుంబనియంత్రణ' అంటేయేమిటి? దేశాభివృద్ధికి ప్రణాళిక లంటూ కొన్నిరూపొందించుకొని ముందుకు పోడానికి ఎట్టా వ్రయత్నిస్తున్నామో, అలాగే సంసారస్థాయిలో ప్రతి భార్యా భర్త ఓ ప్రణాళికవేసుకొని కుటుంబ జీవి కాన్ని రూపొందించు కోవడమే. మన కుటుంబ ఆదాయమెంత? ఆరోగ్యపరిస్థితు లేమిటి? వంశపారంపర్యంగావుండే జబ్బు లేమైనా వున్నాయా? అనే విషయాలను దృష్టిలోవుంచుకొని,సంతానంఅవసరమా? అవసరమైతే యిందరు సంతానం వుండాలి? అనే ఆలోచనతో వంసారపథకాన్ని రచిం చుకోవాలి. మనం యింతమంది సంతానం కావాలని నిర్ణయించుకొంటామో అంతకు మించి బిడ్డలు కలుగకుండా జాగ్రత్తపడి తగినయేర్పాట్లు చేసుకోవాలి. అంతేకాని అనాలోచితంగా కనడం సరదాకాదు. జన్మించబోయే ప్రతిశిశువునూ ఆనందంగా, వుత్సాహంగా ఆహ్వానించేటట్టుండాలిగాని

శ్రీమతి రేబాల దమయంతిదేవి

హెచ్చుగావుంది. వుట్టిన ప్రతిబిడ్డ వున్నత విద్యావంతుడు కాదగిన పరిస్థితులు మన దేశంలో ఎప్పటికి యేర్పడుతాయో? బాలిక కానీండి, బాలుడు కానీండి నిర్భయంగా నైపా విద్యనభ్యసించండే దేశానికి ముక్తిదేమ. ఇక ఆరోగ్యం సంగతి చూద్దామాఅంటే అనారోగ్యంతో, వ్యాధు లతో, యిన్ని జీవితాలు దుఃఖభరితమై పోతున్నామో అంతులేదు. పిటన్నిటిని ప్రతిగృహస్థు సక్రమంగా పొందేటట్లుం డాలి. స్వాతంత్ర్యం యేలా జన్మహక్కుగా భావిస్తున్నామో, సుఖసంతోషాలతో జీవిం చడంకూడా జన్మహక్కుగా భావించి జీవితా లను,సంసారాలను క్రమబద్ధంచేసుకోవాలి. ఈ అవగాహనతో చూసినప్పుడు కుటుంబ నియంత్రణ యింత అవసరమో అర్థమవు తుంది. అప్పుడే అమృతమైన ఫలితాలు పొందవచ్చు.

తమ మనోబలహీనతతో యేదోకని వారిని నిర్భయంగా పెంచకుండా, విద్యాహీను లుగా, ఆరోగ్యవంతులుగా, దరిద్రులుగా వుంచి దేశాన్ని బలహీనపరచకూడదు. మన సంతానం దేశానికేకళాశ్రీలు అనేగుర్తిం పుతో వ్యవహరించాలి ప్రతిగృహిణి.

స్త్రీకి కాన్పుకు కాన్పుకుమధ్యకనీసం 2, 3 సంవత్సరాలైనావ్యవధివుండాలి. ఇలా జరగనివ్యక్తంలో తల్లిఆరోగ్యం దెబ్బతినడం, బిడ్డలు బలహీనంగా జన్మించడం జరుగు తుంది. శిశువును పదినెలలు గర్భంలో పోషించి, ఆతర్వాత వొకసంవత్సరం తన స్తన్యంతో పాకి, కుటుంబనిర్వహణ, సంసారం బాధరబందీచూస్తూ, ఇంటిలోని వారికి సౌకర్యాలను చూడవలసిరావడంతో బలహీనమై, రోగం, దినుసు యిక్కువై అనందం అనేమాట అటుంది సరళమై

—కొరవ 12-వ పేజీలో

కూనిరాగాలు *

★★★ 'లోకలిస్టు'

* భావుకుల సదస్సు ** వి. ఆర్. కాలేజి సాంస్కృతిక తిరునాళ్ల

నాకేమో 'భావుకుల సదస్సు' అన్న పేరేకాగుండి, కొందరేమొస్తేద్యాభావనా సదస్సు అని అన్నారు. ఇటీవల నెల్లూరులో "ఫోరంఫార్ ఫ్రీథాట్" అని వొక సాంస్కృతిక సమాజం యేర్పడిం దన్న విషయం చాలమందికి తెలిసిందేనను కొంటాను. ఇప్పటికే మన నెల్లూరులోవున్న నంమాలు, సమాజాలు చాలక యీమరో వరికొత్తసంఘం యేమిటయ్యా, ఈసంఘం యింతకూ యే జాతిలో చేరుతుంది? కదా అనే అనుమానాలు కొందరిలో దొర బడుతున్నాయని 'లోకలిస్టు' పసిగట్టగలి గాడు. ఈ అనుమానాల సంగతిత్వాత చూద్దాంగాని, అయితే యింతకూ దీనికి ఇంగ్లీషు పేరెందుకయ్యాఅని కొందరడుగు తున్నారుగనుక దీని విషయంమాద్దాం మండు.

ఈ ఇంగ్లీషుపేర్లలో పెద్ద తకరారు లుబ్బాయి. ఉదాహరణకు: నెల్లూరులో "ప్రోగ్రసివ్ యూనియన్" అని వొక వురాతన పా హి త్య సంస్థవుంది. దీన్నే తెలుగులో 'వర్ధమాన సమాజం' అని పిలుస్తూవున్నప్పటికీ మన తెలుగు దిన పత్రికొకటి 'అభివృద్ధి సమాజం' అని ప్రక టిస్తున్నది. ఇట్లాంటి తపిసిట్లులేకుండా ముందుగానే యీ'ఫోరంఫార్ ఫ్రీథాట్'కు కూడా కొక తెలుగుపేరు అలోచించడం బాగుంటుందని యోచించగా, 'భావుకుల సదస్సు'అనిఅంటే సరిపోతుందనితోచింది.

మరి యీ సదస్సు వొరగబెట్టేదేమి టయ్యా అని ప్రశ్నించేవారికి మొన్న అది వారం దీని అధ్వర్యంలో జరిగిన వ్యాయ శాలామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు గారి వుపన్యాససరళకు వచ్చివుంటే బాగా అర్థమయ్యివుండేది. కేవలం మంత్రిగారొక అలోచనాపరుడుగా అయనచేసిన ప్రసంగం కాల గొప్పగావుండింది.

వాకు అర్థమైనంతవరకు ఈ 'భావు కుల సదస్సు' ప్రధాన ఆశయం అలోచ

—కొరవ 12-వ పేజీలో

ఒంగోలు

★ పోస్టల్ సౌకర్యాలు: ప్రజల కోర్కెలు
★ నాగుపాముల వేట
★ కస్టమర్ కోలాసొసైటీ

మా విశేషరి

పోస్టల్ వారోత్సవం సందర్భంలో పెద్దపోస్టాఫీసు, ఇతర పోస్టాఫీసులలో వుంచబడిన విజిటర్సు పుస్తకాలలో టపుటా పోస్టల్ సౌకర్యాలనుగూర్చి ప్రజలు వ్రాస్తు న్నారు. పొరుల నలహాలలో ముఖ్యమైనవిః (1) రామనగర్, క్లాపేట, సి. ఎన్. ఆర్. కళాశాల ప్రాంతం, సివిల్‌కోర్టులవద్ద పోస్టాఫీసులు పెట్టాలె. (2) సంతపేటలో టెలిగ్రాఫ్ ఆఫీసు పెట్టాలెఃనడఆఫీసు లన్నిటిలోకూడా టెలిగ్రాం సౌకర్యం కల్గిం చాలె. (3) టపుటా మధ్యభాగంలో పబ్లిక్ టెలిఫోన్ నెలకొల్పాలె (4) టపుటాలో ఉదయం 8 గంటలలోగానున్నా, సాయం కాలంకూడాఉత్తరాలు బట్వాడాచేయించాలె (5) ఉదయం 7 గంటలనుండి స్టాంపులు అమ్మించాలి (6) పెద్దపోస్టాఫీసుకు ఉత్త రములు వ్రాసుకొనుటకు బల్లలు ఏర్పాటు చేయాలె.

, , ,

ఉత్తర ఆర్కాట్‌నుండి ఒక వ్యక్తివద్దిఃనాగుపాములపేట పొగిస్తున్నాడు. అతడు పి. బి. ఎం. గర్ల్స్ హైస్కూలులో బాగ స్వరం పూదగానే 25 పాములు వచ్చా యట. అట్లనే మిషన్ హాస్పిటల్‌లో 18, సంతపేటలో ఒక దోట బారెడుపొడవు పాము ఒకటికూడా వచ్చాయట. పిటన్ని టిని పట్టుకొని ఎగుమతిచేస్తున్నాడని అంటున్నారు. ఇతనినిగూర్చి వింత వింత కథలు వట్టణమంతా ప్రచారమవు తున్నాయి. ఒక్కటోట ఇవం వండలకొలది చేరుతున్నారు.

, , ,

ఒంగోలులోవున్న గుంటూరు జిల్లా కస్టమర్స్ కోఆపరేటివ్ కోల్‌సొసైటీ ఎన్నికలు, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండా వారపరెడ్డి నియమించిన మూర్తి త్రయం (మోవర్తి వున్నయ్యచౌదరి, పోతుల వెంచయ్య, దింకా కామదం(వారెడ్డి) నంమ సభ్యవర్తిత్వంలో సామరస్యంగా,వెబోటీగా

—కొరవ 12-వ పేజీలో

నెల్లూరు వుజ్జీల్లు

విమర్శకుడు

రివిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రా రెడ్డిగారు 1 తేది నుండి 4 తేది వరకు జిల్లాలో పర్యటిస్తారు. గతవారం ప్రకటించిన వారి కార్యక్రమంలో మార్పులేదు.

శ్రీ వి. సి. సుబ్బారెడ్డిగారు 1 తేది రాత్రి నెల్లూరువచ్చి, 3 తేది పోతారట.

ఆర్థికమంత్రి డా క్టరు చెన్నా రెడ్డిగారు 6 తేది నెల్లూరు వస్తారట.

• • •

విశాఖకు బదలీయైన జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ సూర్యనారాయణగారికి జిల్లాపరిషత్తు 17 తేది ఆత్మీయమైన వీడ్కోలిచ్చింది. వారిస్థానంలో శ్రీకాకుళంసెక్రెటరీ శ్రీ అప్పారావుగారు రావచ్చునంటారు. లక్ష్మీనారాయణగారుమాత్రం రాలేరట.

• • •

సీలేరు నిర్మాణ అధ్యక్షుడైన శ్రీ అల్లూరు రామరెడ్డిగారి తల్లి శ్రీమతి పుల్లమ్మ మునగల్లులో కాలధర్మం చెందారు.

హైకోర్టు న్యాయవాది శ్రీ పి. కృష్ణారెడ్డి, మైకావ్యాపారి శ్రీ పి. పోలారెడ్డి గారల తండ్రి శ్రీ పూనూరు ఆదిరెడ్డి కోవూరులో స్వర్గస్థులైనారు.

రామరెడ్డిగారికి, పూనూరు సోదరులకు మా సానుభూతి.

• • •

ఇదివరలో ఒక జూనియర్ యింజనీరును కొట్టిన ఐపాజి యింజనీరే, మొన్న ఒక అసిస్టెంటు ఇంజనీరుమీద చెయ్యి ఎత్తాడట. ఇంత సంస్కృతి, సభ్యత లేనివారా ఈ ఐపాజి ఇంజనీర్లు?

• • •

ఐవ్వూలో పంపకానికి 26 అంగళ్ల ద్వారా 103 బస్తాలమైదా, 150 బస్తాల గోధుమ విడుదల చేశారు డిప్యూటీ కలెక్టరుగారు. ఈ మాసారంభంలోకూడా ఒకసారి విడుదలచేసి వున్నారు. అయావార్డుల వారు అంగళ్లక్కడో విచారించి, ఈ పదార్థాలను పొందండి.

• • •

దర్గామిట్టలోని ఒక భవనంలో శిథిల పరుపబడిన జిల్లాపరిషత్తువారి పాలపిండి కొంత చోర గ్రస్తమైనదట. ఎంత, ఎవరు, ఎట్ల అనే వివరాలు తెలియవలసివుంది.

• • •

కనిగిరి తాలూకాలో 6, కందుకూరు తాలూకాలో 3, గూడూరు తాలూకాలో 2, కోవూరు, దర్శి తాలూకాలో ఒకగ్రామం కలరాకు గురియై మొత్తం 54 మందికి తగులగా, 24 మంది మరణించారు. 19 తేదితో అంతమైవారికి ఆరోగ్యశాఖ లెక్కయిది.

నెల్లూరు అంటువ్యాధుల ఆస్పత్రిలో 17 తేది నుండి 24 తేదివరకు 70 మంది కలరారోగులు చేర్చుకోబడగా, 12 మంది చనిపోయారు. ఇందులో ఇద్దరు నెల్లూరువారట. 24 తేది ఆస్పత్రిలో 12 మంది రోగులున్నారు, అందులో ఆరోజు అడ్మిట్ అయినవారు 4 గురు.

• • •

గూడూరులో 17 తేది నుండి 24 వరకు 20 మంది వ్యాధికి గురికాగా, 5 మంది చనిపోయారని మా విలేఖరి వర్తమానం.

కనిగిరిలో 22 తేది 5 గురికి తగిలి, ఒకరు చనిపోయారట. చనిపోయిన రోగి శవాన్ని తీసివేసేవారులేక రెండురోజుల నుండి అచ్చటే పడివున్నదని, ఆస్పత్రికి ఎవ్వరూ పోవడంలేదని; పంచాయితీ శానిటరీ ఇన్‌స్పెక్టరు లేదని, సమితి, ఆరోగ్యశాఖవారి సిబ్బందికూడా తగినంతగా లేనికారణంగా, నిరోధచర్యలు కూడా సరుగ్గా జరగడంలేదని మా విలేఖరి తెల్పుతున్నారు. ప్రజలు భయభ్రాంతులైవున్నట్లు కూడా వ్రాస్తున్నారు.

• • •

ఈవారం ధాన్యంధరలు:–

మొలగొలుకులు పుట్టి రూ 465 ల నుండి రూ 485 ల వరకు.

జి. బి. (కొత్తవి) రూ 400–00

జిల్లా క్రీడోత్సవాలు

—ఒక సమీక్ష

ప్రతిసంవత్సరంమాదిరిగానే యీసారి ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు కౌన్సిల్ ఆధ్వర్యాన జిల్లా క్రీడోత్సవాలు మామూలుకంటే సందడిగా జరిగాయి–డిసెంబరు 10 నుండి 22 తేదిదాక.

పక్షంరోజులపాటు జరిగిన యీ క్రీడోత్సవాలద్వారానైనా నెల్లూరులో క్రీడారంగానికి సంబంధించినంతవరకు కొన్ని కొరతలు, ఇబ్బందులు, అత్యవసరంగా కావలసినవి కొట్టొచ్చినట్లుగా కనబడ్డాయి. ఇందులో మొదటిది– క్రీడలకు అనుగుణమైన విశాల మైదానాలు, కోర్టులకొరత. దీంవిషయమై టౌనులోని కాలేజీలు, హైస్కూల్లు, క్లబ్బులు, క్రీడాభిమానులు సమష్టిగాయోచించి టవునుకు దగ్గరగా ఏదైనా విశాలమైనస్థలంతీసుకొని, క్రీడల మైదానంగా రూపొందించి నిర్వహించడం బాగుంటుందేమోననిపిస్తుంది. లేకుంటే యీ యిబ్బంది యిబ్బందిగానే శాశ్వతంగా వుండిపోతుంది. నెల్లూరు క్రీడారంగవికాసమనేది ఈజన్మలో జరగదేమోననికూడా అనిపిస్తుంది.

హాకీ, బాస్కెట్‌బాల్, వాలీబాల్, కబాడి, కో-కో ఆటలు వి. ఆర్. హైస్కూలు మైదానంలోను; పుట్‌బాల్ సి. వి. ఎం. హైస్కూలు గ్రౌండులో ను; టెన్నిస్ మెట్టుస్ఫక్లబ్బులలోను క్రికెట్ టౌనుమైదానములోను జరిగాయి. పుట్‌బాల్ విషయంలో కొంత గొడవ జరిగిందికూడా. సి. వి. ఎం. హైస్కూలు గ్రౌండులో ఫుట్‌బాల్ ఫైనల్సు ఆడమన్నారు – అంత పెద్ద గుంటలు, గతుకులు (మున్సిపాల్టీ రోడ్లు గతుకులు మాదిరిగా) పెట్టుకొని మేమెట్లా ఆడేదని చిత్రగుంటటీమువారు ఆడడానికి నిరాకరించడం, దానిమీదట కమిటీవారు యంగ్‌రైజింగ్‌స్టార్ టీమువారు గెల్చినట్లుగా ప్రకటించడం జరిగింది.

ఇక అనుకొన్న కార్యక్రమం ప్రకారంగా ఆటలు జరగలేదని, నోరున్నవారు వారికి నచ్చినప్పుడు ఆడుకొన్నారని చాలమంది పిర్యాదు.

ప్రతి ఆటకూ అంపైర్లను ముందుగా నిర్ణయించలేదు. అప్పటికప్పుడు ఎవరినంటే వారిని అంపైర్లుగా నిర్ణయించడం జరిగిందనికూడా పిర్యాదులు వినబడకపోలేదు. ఇక ఆటల వివరం–విశేషాలు:–

హాకీ:- ఇది హాకీ ఆడినట్లుగాలేదు. ఏదో కర్రలతో పోటరిపోటరు బాదుకొన్నట్లుగా వుండింది. ఉన్నంతలో కాస్త బాగఆడింది బి. కృష్ణారావు గారొక్కరు. గెలిచినవారు 'యంగ్‌రైజింగ్‌స్టార్'.

బాస్కెట్‌బాల్:- ఆటస్థాయి బాగానే వుండింది. ఆంధ్ర టీములో ఆడి, ఆంధ్ర ప్రతినిధిగా పేరుగన్న ఆర్. విజయకుమార రెడ్డి గొప్పగా ఆడారు. గెలిచినవారు– 'యంగ్ రైజింగ్‌స్టార్'.

వాలీబాల్:- నెల్లూరు – అల్లూరు టీములకు జరిగిన సెమి ఫైనల్ పోటీ బాగారక్తి గట్టింది. అంపైరింగ్ అసక్తవరగావుండిందని పిర్యాదు. ఫైనల్సు నెల్లూరు – కందుకూరుకు జరిగి కందుకూరు గెలిచింది. బషీర్, కె. సుబ్బారెడ్డి, కె. వి. రమణారెడ్డి, యన్. ప్రభాకరరెడ్డి అద్భుతంగా ఆడారు.

కబాడి:- వరికుంటపాడు టీము దబాయించి ఆడరగొట్టేశారు. ప్రతిభావంతంగా ఆడారు. వారే గెల్చారు.

టెన్నిస్–సింగిల్సు:- శ్రీ లీలాప్రసాద్ (లీలామహల్) – వెంకటగిరి నారాయణదాసును ఓడించారు. లీలాప్రసాద్‌గారి ఆట సర్వసంపూర్ణమైంది. ఉన్నంతలో మజా ప్రతిభావంతమైన ఆట ఆడారు. వయసుమళ్ళినవారైనా నారాయణదాసు అలసటలేకుండా చాకచక్యంగా ఆడారు.

టెన్నిస్–డబుల్సు:–వి. బాబూరావు, జి. మదనగోపాల్ – తౌహరిల్లా, జి. జానకి రామయ్యగారలను 4 సెట్లలో ఓడించి కప్పును గెలుచుకున్నారు. బాబూరావు 'పవర్', మదనగోపాల్ 'ప్లవర్ ప్లేస్‌మెంట్సు' వారి గెలుపుకు కారణమైనా, తౌహరిల్లా, జానకిరామయ్యగారలు వయోవృద్ధులు కావడంవల్లకూడానని పలువురి భావం.

క్రికెట్:– ఇందులో గమనించదగిన అంశం– నెల్లూరుటౌనుటీము రెండుగా విడిపోవడం. ఒకదానికి బుల్లెయ్య (అనంసుబ్బరామరెడ్డి), రెండోదానికి వి. యస్. రామచంద్రరావుగారలు నాయకత్వం వహించారు. ఇందువల్ల నెల్లూరుటీము బలహీనమైపోయింది. వెంకటగిరి సంస్థానం టీము సులభంగా గెల్చుకోగల్గింది. వెంకటగిరిటీములో ఆడిన యువరాజా సోదరులు రాజగోపాల్‌గారు (ఆంధ్రాస్టేట్ రెప్రజ) అద్భుతంగా ఆడారు. సెంచరీకొట్టి నెల్లూరులో రికార్డు సృష్టించారు. కె. ప్రభాకరరెడ్డి, వెంకటగిరి కుమారరాజా, పి. సుధాకరరెడ్డి, మహమ్మద్ నైముతుల్లాగారలు కూడా బాగాఆడారు.

స్పోర్ట్సు:- ఇందులో సుబ్బారావుగారు చాంపియన్‌గా వచ్చారు. రన్నింగ్ యీవెంట్సులో జయదేవ్‌నాయుడుగారు ప్రథములుగా వచ్చారు. ఇద్దరు కూడా నెల్లూరుజిల్లావారుకారు. ఒకరిది కృష్ణాజిల్లా అయితే, రెండోవారిది చిత్తూరుజిల్లా.

ఆఖరురోజు యేర్పాట్లు మొన్నజరిగిన గ్రిగ్ స్పోర్ట్సుకంటేకూడా లీసికట్టుగా వుండినాయని పలువురు భావించారు. కలెక్టరు అధ్యక్షించారు. కలెక్టరు సతీమణి బహుమతులను పంచారు. జిల్లాక్రీడా సంఘం కార్యదర్శి, కోశాధికారి డి. ఇ. ఓ. శ్రీ వి. స్వామిదాస్‌గారు నివేదికచదివారు. నెల్లూరు క్రీడారంగ శిష్యాచార్యులు శ్రీ వి. వెంకటప్పయ్య, మహమ్మద్ తౌహరిల్లా, యువకుడు శ్రీ ఆర్. సుబ్బరామరెడ్డి సహాయకార్యదర్శులుగా శక్తివంచన లేకుండాపనిచేశారు. ఆర్. సుబ్బరామరెడ్డికి టెన్నిస్ ఆటలో కాలు సున్నితంగాబెణికి, పాపం! మంచం పట్టారు.

ఈ సంవత్సరం క్రొత్తగా వెంకటగిరి రాజాగారు క్రికెట్ ట్రోఫీని బహూకరించారు. హాగుంట రామచంద్రారెడ్డి సోదరులు స్త్రీల బ్యాండ్‌మింటన్‌ట్రోఫీని బహూకరించారు. మరిదానిసందోయే, స్త్రీలకుకూడా ఆటలపోటీలు జరిగాయి. బ్యాడ్‌మింటన్, త్రోబాల్, టెన్నికాయిట్ – యీమూడు ఆటల్లోనూ కస్తూరిదేవి పాఠశాల బాలికలే గెల్చుకొని, నెల్లూరు మహిళాక్లబ్బువారు రన్నర్సుగావచ్చారు. నెల్లూరు మహిళాక్లబ్బువారు కాస్త పాపాచారముచేసేంకే వచ్చేసంవత్సరం పోకనైనా గెల్చుకోగలరో లేదో అనుమానమే. ఇవి జిల్లా క్రీడోత్సవాల విశేషాలు. —మా క్రీడాభిరాముడు.

నెల్లూరు కమీషనర్ అజిత్‌సింగ్ కావాలె!

శ్రీ జి. వి. సుబ్బారెడ్డి

సమగ్ర సీటువళకం పేరుతో టౌన్‌లోని వీధులు, సందులు, గొందులు అన్నీ పగులగొట్టబడివున్నాయి. తిరుగా యింతవరకూ వాటిని సరిగ్గా పూడ్చని కారణంగా వీధులన్నీ మిట్టపల్లాలుగా గుంటలు, గోతులతో పొకబట్టు వానపడగానే టౌనంతా మురికినీటి వరద్నుతో యిది నిజంగా పూర్వంనెల్లూరేనా అని అనుమానించవల్సి వస్తుంది.

వి. సి. గారు ఛైర్మన్‌గా వున్నంతకాలం టౌనులో యెవ్వరు యిల్లుకట్టినా, బంకులు పెట్టినా మున్సిపల్‌స్థలం ఆక్రమించుకొన్నా వారిదృష్టికి తేకుండా పని జరిగిందిలేదు. టౌనుఅందం చెడకుండా రాకపోకలకు యిబ్బందిలేకుండా పోకవద్దతిలో చట్టానికి లోబడే అనుమతించడం జరిగేది. కాని తర్వాత పరిస్థితి యథారాజా తథాప్రజామాదిరిగాఅయింది. పర్మిషన్‌తో అవసరం లేకుండానే, చట్టాన్ని అతిక్రమిస్తూ ఎవరిష్టంవచ్చినట్టు వారనుసరిస్తున్నారు.

సొంతయింటి రిపేరుకు పోకబండి యిసుక తెప్పించి యింట్లో పోసుకొనే లోగానే, యెప్పుడూ ఆ పరిసరాల్లోనే కనపడని అధికారులు ప్రొక్కసారిగా గంటగంటకూమాటి ప్రశ్నలతో వేధిస్తారు. రాకపోకలకు యిబ్బందిగావుండే బంకులు వీరి దృష్టికి యెందుకని కనిపించవో అర్థం కాదు. బంకుయజమానులపై వీరికింత దయ కలగడానికి కారణాలు ప్రజలు పలురకాలుగా చెప్తారు.

ఇటీవల నెల్లూర్లోని దాదాపు 800 బంకు యజమానులు పొక శకముపూరాన సమావేశమై తమమీద దయతో చట్టాన్ని, టౌనుఅందాన్ని, రాకపోకల యిబ్బందినీ లెక్కచేయకుండా తమకింత ప్రోత్సాహమిచ్చి నెల్లూరును బంకుల బజారుగా రూపొందించిన మాజీఛేర్మెన్, మాజీ టౌన్‌ప్లానింగ్ ఆఫీసరుగార్ల నభినందిస్తూ వారి ఫోటోలను తమబంకుల్లో తగిలించుకోవాలని తీర్మానించుకొన్నారని అనుకొంటున్నారు.

టౌన్‌లో రోడ్లరిపేరుచేసినా మరునాడు గుంటలు పడిపోతున్నాయి. దీనికికారణం కంట్రాక్టర్లు తమలోతాము పోటీలు పడి నూటికి 40 వంతులు తగ్గించి టెండర్లు పెట్టడంకాదా? ఇంత తగ్గించిపెట్టినా తమ లాభాలు తమకేవిధంగా వస్తున్నాయి? అధికారులు యెందుకీవిధంగా జరుగనిస్తున్నారు?

టౌనులో యిప్పుడు చిన్నచిన్న రిపేర్లు సైతం జరగడంలేదు. ప్రతి సెందుగొందెల్లో బురదార్లు అందులుపగిలి అసహ్యంగా వుంటున్నాయి. 2, 3 సంవత్సరాలకుపూర్వం శాంక్షన్ అయిన పనులు కూడా పూర్తికావడంలేదు. ఆఫీసులో అడిగితే ఆ కాగితాలే తమవద్ద లేవంటారు. ఈ పనులన్నీ పూర్తయ్యేందుకు తిరుగా పంచవర్ష ప్రణాళిక కావల్సివుంటుంది.

ప్రజాప్రతినిధులైన కౌన్సిలర్ల పరిపాలనలో యెన్నికల మొగమోటంతో చట్ట సమ్మతంగా వ్యవహరించలేదనేది మామూలుగా అనుకొంటారుగానీ, ఈనాడు అధికారుల నిర్వహణలోకూడా అంతకంటే మెరుగ్గా యేమీ జరగడంలేదనేది ప్రజలకు బాగా అనుభవంలోకి వచ్చింది. ప్రజలు కూడా అది గవర్నమెంటువారి బాధ్యత అన్నానే మనస్తత్వంతో యెవరికివారే సరిపెట్టుకుంటున్నారు. ప్రజల యీ నిరాశ అధికారులకు మరింత అలుసుగావుంది.

విజయవాడకు అజిత్ సింగు, విశాఖపట్నానికి గురురెడ్డి చేసినసేవను ఆదర్శంగాతీసుకొని, నెల్లూరు స్పెషలాఫీసరు నరసింహస్వామిగారు వ్యవహరించి ప్రజల అభిమానాన్ని, ప్రభుత్వప్రశంసను పొందగలరని ఆశించవచ్చా?



శ్రీ ఏలూరు పట్టాభిరామరెడ్డి

ఇందుపూరువాసి శ్రీ ఏలూరు సుబ్బరామరెడ్డిగారి కుమారుడు శ్రీ పట్టాభిరామరెడ్డి మూడేళ్ళపాటు అమెరికాలోని టోలెడో విశ్వవిద్యాలయంలో వున్నతవిద్యనభ్యసించి, మాస్టర్ ఆఫ్ సైన్సు మెకానికల్ ఇంజనీరింగ్ (Master of Science Mechanical Engineering) డిగ్రీనిపొంది, మొన్న నవంబరులో స్వగ్రామం చేరుకున్నారు. శ్రీ పట్టాభిరామరెడ్డి అనంతపూరు ఇంజనీరింగు కళాశాలలో బి. ఇ. డిగ్రీని పొందినవారు.

మరొక స్త్రీ హత్య!

కోవూరు తాలూకా పంచేడువాసి, బొమ్మా రమణమ్మ అను స్త్రీ శవం 10 తేది కోవూరుకు ఉత్తరంగా సందులగుంట ఎదురుగా రైలుకట్టమీద పడివుండగా, రైల్వే పోలీస్ అది అనాథశవమని భావించి, పంచాయతీ జరిపించి, అక్కడే పూడ్చిపెట్టించారట; తర్వాత రమణమ్మ తండ్రి కావోలు సందేహించి బిట్రగుంట పోలీసుకు రిపోర్టుచేసి, శవాన్ని బయటకు తీయించి, అది తనకుమార్తె శవమేనని గుర్తించి, అది హత్యగా వుంటుందని అనుమానాన్ని వ్యక్తంచేయగా, బిట్రగుంట రైల్వేపోలీస్ శవపరీక్ష జరిపించి దర్యాప్తు ప్రారంభించిందని, కాని యింతవరకు ఆచూకీ తెలియనందున, కేసు దర్యాప్తును కోవూరు పోలీసుకు బదలీ చేస్తున్నదని తెలుస్తున్నది.

రమణమ్మ భర్త బొమ్మా వెంకటసుబ్బారెడ్డి పరారీలోవుండడంతో ఇది హత్యేమోనని, అతనే యీ హత్యకు కారకుడైవుంటాడేమోనని అనుమానిస్తున్నారు. కోవూరు పోలీస్ దర్యాప్తులోగాని, వివరాలు బయటపడకపోవచ్చు.

రమణమ్మకు ఒకటిన్నర సంవత్సరం క్రితమే వివాహమైనదని, ఒక బిడ్డగూడా వున్నాడని తెలుస్తున్నది.

నెల్లూరు స్త్రీహత్య: ఒకవ్యక్తి అరెస్టు

నెల్లూరు కస్తూరిదేవి విద్యాలయం ఎదురుగావున్న తోటలో 18 తేది జరిగిన హత్యకు సంబంధించి, పత్తేఖాన్‌పేటవాసి పట్నం రాధాకృష్ణయ్య అనువ్యక్తి అరెస్టు గావింపబడ్డారు.

పామూరురోడ్డు బావిలో శవం!

కనిగిరికి 6 ఫర్లాంగుల దూరంలో, పామూరు రోడ్డులోని ఒకబావిలో ఐదు రోజులనుండి ఒక శవం తేలుతున్నది. కలరా రోగిదని కొందరు అంటున్నారు. దాని ప్రస్తావన పెట్టుకున్నవారుమాత్రం లేరు. —మా క. వి.

కోర్టు తీర్పులు

కోవూరుతాలూకా ఇన్నమడ్లె హత్యానేరం త్రోసివేయబడింది.

రాపూరుతాలూకా తూటుకూరు-భార్యను చంపిన పట్నం కొండయ్యకు 5 ఏండ్ల శిక్ష విధించబడింది.

పల్లెలు

(5 వ పేజీ తరువాయి)

ఈ సందర్భంలో గ్రామస్థుల విరాళాలతో శ్రీరాములుగారి విగ్రహంవద్ద ఒక రేడియోను ప్రతిష్ఠించుటకు నిర్ణయించు కోగా; దాని నిర్వహణకయ్యే ఖర్చును తాను భరించగలనని పంచాయతీ అధ్యక్షుడు వాగ్దానంచేశారు. సభానంతరం శ్రీరాములు వర్ధంతిని ఘనంగా గుర్తుంచుకుంది గొప్ప వుత్సవం గావించారు.

—కనుమర్తి పాపారావు

తాళ్లూరు అసంతృప్తి

తాను, మారం పాపిరెడ్డి తాళ్లూరు రైతులపక్షంగా మంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారి వద్దకు కనిగిరి మకాంలో రాయబారంపోయి, దర్శి తాలూకాలోని మోటబావులకు విద్యుచ్ఛక్తి సరఫరాను వాగ్దానంచేయవలసిందని, లేకుంటే అద్చటనుండి కదలబోమని చెప్పగా; తాను తమకంటే మొండివాళ్లని, విద్యుచ్ఛక్తి ఇవ్వను ఏమిచేసుకుంటారో చేసుకోపొమ్మని శ్రీ పి. సి. సమాధానం చెప్పారని, యిది ఎన్నికల వాగ్దానభంగమని, తాళ్లూరుసమితి యేరియా కాంగ్రెస్‌కార్యదర్శి శ్రీ బి. ఎల్లారెడ్డి వ్రాస్తున్నారు.

మీ ఆలోచన, అనుచిత ప్రవర్తనకు, మంత్రిగారి సమాధానం తగినట్లేవున్నదే, ఇక మీ అసంతృప్తికి, నిర్బంధకు అవకాశమెక్కడ? పెంకితనం మీదా, వారిదా? నచ్చచెప్పుకోవడం, కార్యం సాధించుకోడంలో అనుసరించవలసిన పద్ధతి యిది కాదు. ఈ బి. ఎల్లారెడ్డిగారు, ఆ బద్దం ఎల్లారెడ్డిగారి మార్గానగాకుండా, అడగ తగినధోరణిలో అడిగివుంటే, మంత్రిగారి సమాధానంకూడా చెప్పతగిన విధంగానే వుండివుండేదేమో! అంతమాత్రానికి ఆయాసపడకండి, అసంతృప్తి పడకండి, ఇంకోసారి సౌమ్యంగాపోయి మంత్రిగారికి విన్నవించుకోండి!

ఆత్మకూరు వార్తలు

కలరావల్ల 16 తేది ఆత్మకూరు హరిజనవాడలో యిరువురు మరణించారని, తూర్పువీధిలో ఒకరు చనిపోయారని తెలుస్తున్నది. పల్లెలనుండికూడా కలరా రోగులు చికిత్సకై యిద్చటకు తీసుకరాబడుతున్నారు. ఇది కలరాకాదని, గాస్ట్రో ఎంటైటిస్ అని ఆరోగ్యశాఖ అంటున్నది. ఆరోగ్యశాఖ శక్తివంచనలేకుండా పనిచేస్తున్నది. కాని వారికిచ్చే ½ సి. సి. సూదిమందు వ్యాధినిరోధానికి ఏమాత్రం చాలదంటారు. నిజమేనా?

. . .

టిక్కెట్లలో బంగారు తీగలపేరుతో యిస్తున్న పనికిమాలిన బియ్యం ప్రజలు తినలేకపోతున్నారు. గాస్ట్రోఎంటైటిస్ వ్యాధి వ్యాపకానికి ఈబియ్యం కారణమనే అనుమానంకూడా ప్రజలకు కలుగుతున్నది. దయచేసి మొలగొలుకులబియ్యం యిప్పించి పుణ్యం కట్టుకోండి!

—మా. వి.

వెంకటగిరి వారోత్సవం

పోస్టల్ వారోత్సవాన్ని పోస్టుమాస్టరు శ్రీ బి. బాలకృష్ణయ్య ప్రజాసన్నిహితంగా ప్రశంసనీయంగా జరిపారు. ప్రజాప్రతినిధులను, పౌర ముఖ్యులనేకాక, పాఠశాలల పిల్లలను కూడా ఆహ్వానించి పోస్టాఫీసు ఎలా పనిచేసేది ప్రత్యక్షంగా చూపెట్టారు, వివరించారు. ఈ సందర్భంలోనే బంగారుపేట సబ్‌పోస్టాఫీసు రాగలదని; బయుంపులో టెలిగ్రాము, టెలిఫోను సౌకర్యాలు కల్గించబడుతవని శ్రీ బాలకృష్ణయ్య వెల్లడించారు. వెంకటగిరిటవును పోస్టాఫీసుకు ప్రస్తుతం 21 బ్రాంచి పోస్టాఫీసులు అనుబంధించబడి వున్నవి. చింతగుంట, రాణిపేట, తిర్లపాడు గ్రామాలలో కూడా ఈ ప్రణాళికాకాలంలో పోస్టాఫీసులు నెలకొల్పబడుతవి. వెంకటగిరిలో 20 పోస్టుతో ఒక టెలిఫోను ఎక్స్చేంజి వున్నది. ఈ వివరాలన్నికూడా పోస్టుమాస్టరు శ్రీ బాలకృష్ణయ్యగారు చెప్పారు.

—బ. వి.

కనిగిరి వార్తలు

శ్రీ కొడవలూరు సుబ్బరాయుడు అధ్యక్షతన 20 తేది జరిగిన కాస్మోపాలిటన్ క్లబ్బు సర్వసభ్యసమావేశంలో; క్లబ్బు అధ్యక్షుడుగా జిల్లామునిసిఫ్ శ్రీ డి. విశ్వేశ్వరయ్య, ఉపాధ్యక్షుడుగా శ్రీ చిమట రామారావు, కార్యదర్శిగా శ్రీ టి. జానకిరామయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ పి. మాలకొండయ్య, కోశాధికారిగా స్టేట్ బ్యాంకి ఏజంటు శ్రీ పి. సూర్యనారాయణ; సభ్యులుగా శ్రీయుతులు వి. శ్రీనివాసరావు, పి. రామసుబ్బారెడ్డి, డి. శ్రీరామమూర్తి, ఎం. వరంధాములు ఎన్నుకోబడినారు.

శ్రీ పర్నా వెంకయ్యనాయుడు, శ్రీ వి. వి. కొండయ్యగార లిచ్చిన విరాళాలకు కృతజ్ఞత తెల్పుతూ తీర్మానించబడింది.

. . .

శ్రీ వి. వి. కొండయ్యగారి అధ్యక్షతన జరిగిన మహాజనసభలో భూమితనఖా బ్యాంకుకు ఈక్రింది పాలకవర్గం యెన్నుకోబడింది.

అధ్యక్షుడు— శ్రీ బి. రామసుబ్బారెడ్డి; ఉపాధ్యక్షుడు— శ్రీ వెండిదండి పిచ్చిరెడ్డి; కార్యదర్శి— శ్రీ పి. సీతాంజనేయులురెడ్డి; కోశాధికారి— శ్రీ ఏల్చూరి సంగయ్య; సభ్యులు— పర్నా వెంకయ్యనాయుడు, బి. సి. పుల్లయ్య, షేక్ మహమ్మద్ ఖాసిం సాహెబు, వేముల రామానాయుడుగారలు.

—మా. వి.

కోటలో విద్యార్థికార్లు

జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ బి. స్వామిదాస్ ఆదేశంమేరకు కోటసమితిలోని అన్ని పాఠశాలల్లో విద్యావస్తోత్సవాలు ప్రబోధాత్మకంగా, ప్రయోజనకరంగా జరుపబడ్డాయి.

ఈ సందర్భంలోనే వాకాడుసంస్థలను చూచుటకువచ్చిన తిరుపతి విశ్వవిద్యాలయ వుపాధ్యక్షుడు శ్రీ డి. సి. వామనరావు, రాష్ట్రవిద్యాశాఖడైరెక్టరు శ్రీ ఎల్. బుల్లయ్యగారలు 20 తేది కోటకువచ్చి యీ వుత్సవాల్లో పాల్గొన్నారు. కోట హైస్కూలులో అన్ని విద్యాలయాలవారు యేర్పాటుచేసిన ప్రదర్శనాన్ని శ్రీ బుల్లయ్య ప్రారంభించారు. ప్రదర్శనాన్ని తిలకించిన పెద్దలందరు వుపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. సమితికార్యాలయంలో పరిషత్తుఛేర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారి ఆధ్వర్యంలో చందోదయమిట్టలో ఒక కళాశాలను ఏర్పాటుచేయవలసిందిగా నల్లపరెడ్డి సోదరులు విద్యాశాఖాధికార్లకు విజ్ఞప్తిచేసారు. ఇకోర్కెవల్ల వారు సుముఖతను కనబరచారు.

విద్యాశాఖ డైరెక్టరు, వైస్‌ఛాన్సలర్ గారల రాకసందర్భంలో రోడ్లోని ప్రతి గ్రామంలో వారికి అఖండ సన్మానాలు యేర్పాటుచేసి, కళాశాలకోర్కెను ప్రతిధ్వనింపచేసారు— సమితిఅధ్యక్షుడు శ్రీ శ్రీనివాసులురెడ్డి. ఇంతటి అపూర్వ ప్రజాసత్కారాన్ని ఆ విద్యాధికార్లు ఇంతకుముందు పొందివుండరు. ఈ విద్యాధికార్లు కేవలం గ్రామీణ స్వచ్ఛందసేవాదళంవారి శ్రమదాన కార్యక్రమాన్ని చూచి తమ హర్షాన్ని ప్రకటించారు.

—బ. వి.

రైల్వే మండలం

(మొదటి పేజీతరువాయి)

మధ్యలో ఉండడంవల్లనూ, మద్రాసు-కలకత్తా, మద్రాసు-ఢిల్లీ మధ్య రాకపోకలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేటందుకే ఉద్దేశించబడ్డాయి కాని స్థానిక ప్రజలు, వాణిజ్యం మొదలైనవాటి అవసరాలకోసం కాదు. ఇది శోచనీయమైన స్థితి అనే వేరే చెప్పనక్కరలేదు.

సికిందరాబాదు-హైదరాబాదు దేశానికి దాదాపు నడిబొడ్డున వున్న కేంద్రస్థానం. పారిశ్రామికంగాను ఇతర విధాలను అభివృద్ధిచెందితే, దేశానికంతా లాభంచేకూర్చగల ప్రదేశం. నిజానికి దేశ రవాణావ్యవస్థలో ఇప్పటికే అది కీలకమైన పాత్రను ఈప్రదేశం నిర్వహిస్తున్నది. రైల్వేలకు సంబంధించిన సిగ్నలింగ్ మొదలైన శిక్షణాసంస్థలు యిక్కడ యిప్పటికే వున్నాయి. కాని స్థానికప్రజలకు వుద్యోగ కల్పనచేసి, వారి ఆర్థికాభ్యున్నతికితోడ్పడే రైల్వేపరిశ్రమలు రాకుండాపోతున్నాయి. మొదట డీజలు యింజనుల నిర్మాణ ఫ్యాక్టరీ సికిందరాబాదులో స్థాపించాలని నిర్ణయించి సర్వే మొదలైన ప్రాథమిక చర్యలుకూడా తీసుకున్నారు. కాని చివరకి బనారసులో ఆ ఫ్యాక్టరీస్థాపన జరిగింది. నాల్గవ ప్రణాళికలో మరొకఫ్యాక్టరీ యిలాంటిది స్థాపించే ప్రతిపాదనవుంది. దానినైనా మనం దక్కించుకోవలెగాలి. రైల్వే సిగ్నలింగ్ ఫ్యాక్టరీకోసం ప్రాథమిక చర్యలన్నీ తీసుకున్నారు, టెండర్లను ఆహ్వానించడం, అవిరావడంకూడా జరిగింది. కాని స్థాపనలో ఎందుకో ఆలస్యం జరుగుతున్నది. ఈ విషయాన్ని మంత్రి శ్రీ పాటిల్ తో ప్రస్తావించారు. ఇంక జాప్యం జరగదని శ్రీ పాటిల్ హామీయిచ్చినట్లు తెలుస్తున్నది.

కొత్తమండలంలో, ప్రస్తుతసదరన్‌రైల్వే గుంతకల్ డివిజన్, సౌత్-ఈస్టర్న్‌రైల్వే వాల్తేరు డివిజన్లు వుండవని తెలుస్తున్నది అంటే అటు విశాఖ—శ్రీకాకుళం జిల్లాలు, ఇటు రాయలసీమప్రాంతం రైల్వేలదృష్ట్యా ఆంధ్రదేశానికి వెలుపలేవున్నట్లు భావించాలి. ఈ డివిజన్లుకూడా త్వరలోనే కొత్తమండలంలోచేర్చుతారని ముఖ్యమంత్రి తమ ఆశాభావాన్ని ప్రకటించారు. కాని వుదాసీన్యం వహించక, ఆందోళనచేస్తూ వుండడం అవసరం.

రైల్వేమండలం నిర్మాణం జరిగిన తరువాత విమానయానం గురించికూడా రాష్ట్రప్రభుత్వం, పార్లమెంటు సభ్యులు శ్రద్ధ వహించడం అవసరం. విశాఖపట్టణం మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు, హైదరాబాదువలెనే ప్రధానమైన పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నది. అయినా నాలుగువందల మైళ్ళదూరంలో వున్న ఈ రెండు నగరాలకుమధ్య ప్రతిరోజూ వచ్చిపోయే విమాన సర్వీసులేదు. ఢిల్లీకి హైదరాబాదుకు మధ్య, మద్రాసు-ఢిల్లీమధ్యవలె కారవెల్లి విమానాల సౌకర్యంలేదు. పాతవైకౌంటులో, ఎడ్లబండితో సమానమైన డకోటాలో ఇంకా పువయోగిస్తున్నారు. రాత్రి ఎయిర్‌మెయిల్ సర్వీసుకూడా దేశంలో ఐదవ పెద్దదైన ఈ నగరానికి ఇంతవరకూలేదు.

నెల్లూరుజిల్లా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనములు

వి. ఆర్. సి. హైయ్యర్ సెకండరీ స్కూల్ ఆధ్వర్యమున

స్కూలు భవనమునందు

డిసెంబరు 28, 29, 30 తేదిలలో

ఉ. 9 గం. మొ. 12-30 గం. వరకు

సా. 2 గం. మొ. 4 గం. వరకు

జరుగును.

జిల్లాపరిషత్ అధ్యక్షులు

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు

ప్రారంభోత్సవము జరుపుదురు.

శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు

అధ్యక్షత వహించెదరు.

పౌరులు, విద్యార్థులు పై ప్రదర్శనలను చూచి ప్రోత్సహించప్రార్థన.

కె. రామలింగారెడ్డి,

ప్రధానోపాధ్యాయులు.

NELLORE MUNICIPALITY

NOTICE OF PUBLICATION OF NOTIFICATION No 1 UNDER RULE 34 (a) OF THE M.T.P. RULES

1. The following notification was published on 14—12—1964 on the Notice Board of the Municipal Council, Nellore.

Rc. No. F-2—16498-64 Dated 14—12—1964.

1. Notification No. 1 under Sec. 10 of the M.T.P. Act under Rule 33 (a) of the M. T. P. Rules.

It is hereby notified under Sec 10 of the M. T. P. Act of 1920 (Madras Act VII of 1920) that the Municipal Council of Nellore passed under Sub-section (1) of Sec. 9 the following resolution in No. 671 dated 16—11—64.

Under Sec. 9 (1) of the M. T. P. Act 1920 (Madras Act VII of 1920) the Municipal Council, Nellore decided to prepare a town planning scheme in respect of the area detailed below.

The area measuring Ac. 131—46 cents of land bounded by Kondayapalem Road on north and Municipal limit on south and Southern Railway line in East and G. N. T. Road on West and Comprising S. No. 493, 522, 523, 524, 525, 526, 527, 528, 531, 532, 533, 534, 535, 536, 537, 538, 539, 540, 541, 542, 543, 573, 574, 575, 576, 577, 578, 579, 582, 583, 584, 585, 586, 587, 588, 589, 590.

A copy of the plan of the area included in the scheme(Map No. 1) will be kept for inspection during office hours at Municipal Office, Nellore on any working day.

—G. NARASIMHASWAMI,
Special Officer & Municipal Commissioner.

2. Under Sec. 17 of the M.T.P. Act 1920 no person may erect or proceed with any building or work or enter into or carryout a contract in respect of land within the area included in the scheme without applying for and obtaining permission from the Municipal Council or by the responsible authority.

3. Under Sec 23 of the Madras T. P. Act 1920 whereby the making of a T. P. scheme the value of any property has increased or is likely to increase, the municipal council shall be entitled to recover from the owner of such property on annual betterment contribution of such term of years (after the publication of a notification of the Government sanctioning the scheme under Sec.14 and at such uniform rate as may be fixed in the scheme, under Sub-Sec. (1) of Sec. 25 such betterment contribution shall be a first charge on the property on which it is due subject to the prior payment of land revenue if any due to the Government thereon and shall be paid in half yearly instalments on half of the amount fixed for the year.

4. Under Rule 66 of the M. T. P. Rules:

1. When after the publication of a notification under Sec. 10 or 12 the title of any person in respect of any premises within the area covered by such notification is transferred the person whose title is transferred and the person to whom the same shall be transferred shall within three months after the execution of the instrument of transfer or after its registration if it be registered or after the transfer is effected, if no instrument be executed give notice of such transfer to the Executive Authority of the Municipality.

2. When after the publication of a notification under Sec. 10 or 12 the owner of any premises within the area covered by and notification dies, the persons to the title of whom the deceased shall be transferred as heir or otherwise shall give written notice of such transfer to the Executive Authority of the Municipality within one year from the death of the deceased.

3. The notice to be given under the rule shall be in such form as the executive authority of the municipality may direct and the transferer or the person to whom the title passes as the case may be shall if so required be bound to produce before the Executive Autority of the Municipality any document evidencing the transfer of succession and :

4. Every person who makes a transfer as a foresaid without giving such notice to the executive authority of the Municipality shall in addition to any other liability which he incurs through such neglect, continue liable for the payment or the bettermen tcontribution which may be assessed on the premises transferred untill he gives notice or until the transfer shall have been recorded in the municipal register but nothing in the rule shall be held to affect:-

(a) The liablity of the transferee for the payment of the said contribution or,

(b) The prior claim of the council under Sub-Sec. (1) of Sec. 25.

Executive Authority, Nellore Municipality.
Municipal Office, Nellore. 16-12-64.

పక్షవాతం - కామెర్లు
భయపడవనిలేదు
డాక్టరు సి. రామయ్యంగారు.
రంగనాయకులు పేట—నెల్లూరు

రేపల్లె డి॥మును॥ కోర్టులో
O. S. No. 322 of 1959.

E. P. No. 733 of 1964.

శ్రీ వరదరాజస్వామి దేవస్థానంవారు, పెదపులివర్రు ... —వాది.
కొమ్మినేని వెంకటసుబ్బయ్య—ప్రతివాది.

D. H. R. (వాది) తరఫున ఈ డిక్రీ బాకీక్రింద J. D. R. బాలూకు హామీ వుంచబడి యాలము కావలసిన స్థిరాస్తి-

పెద్యూలు:-

గుంటూరు డి॥ వల్లిపోలు సబ్ డి॥ ఇలాకా, పెదపులివర్రు గ్రామములో ప్రతివాదికి హక్కుభుక్త స్వాధీనానుభవములో యున్నటువంటిన్ని ఈ డిక్రీ బాకీక్రింద హామీగా యుంచబడి యాలము కావలసిన ఆస్తివివరము:-

(1) డి. నె. 328 రు, యు 1 42 లో రూ. 13/- లు శిస్తుగల యు 0-52½ టుకు హద్దులు:- [తూ]పోతరకట్ట [ద] డి. నె. 328/4 రు భూమి [ప] వి. అచినారాయణగారిభూమి[ఉ] కె. రాధాకృష్ణభూమి. యీ హద్దుల మధ్య యు 0-52½ సెంట్లు శేరిమాగాణిభూమి.

సర్కారుధర రూ. 1500/- లు.

(2) డి. నె. 296/1 రు, యు 0-30 సెంట్లులో రూ. 6-75 పైసలు శిస్తుగల యు 0-29 టుకు హద్దులు:- [తూ]బాయింటు గట్టి హద్దు [ద] కె. వెంకటరత్నం భూమి [ప] డి. నె. 295/3 రు భూమి [ఉ] కె. లక్ష్మీభూమి. ఈ హద్దులమధ్య యు 0-29 సెంట్లు శేరీ మాగాణిభూమి.

సర్కారుధర రూ. 1500/- లు.

(1) 174-219 | 1770-1950 } 7-9-60 తేదిన రు. 6000/- లకు కొమ్మినేని నాగయ్యపేర, నాదెళ్ళ కృష్ణారావు వ్రాయించియిచ్చిన విక్రయం. సదరు విక్రయంవల్ల ప్రతివాదికి హక్కు యేర్పడినది. సదరు నాగయ్య ప్రతివాది తండ్రి అయియున్నాడు.

(2) 199-382 | 1025-1955 } 30-5-55 తేదిన రు. 1000/- లకు కొమ్మినేని వెంకట్రామయ్య, వెంకటసుబ్బారావు (ప్రతివాది) రాధాకృష్ణమూర్తిగార్ల పేర కొమ్మినేని లక్ష్మీపెరుమాళ్ళు వ్రాయించియిచ్చిన విక్రయం. సదరు విక్రయం వలన ప్రతివాదికి హక్కు యేర్పడినది.

(3) 201-340 | 1027-1955 } 4-7-55 తేదిన కొమ్మినేని నాగయ్య, వెంకట్రామయ్య, వెంకటసుబ్బారావు, లక్ష్మీపెరుమాళ్ళు, రాధాకృష్ణమూర్తి వ్రాసుకొనిన భాగపంపిణీ దస్తావేజు వలన ప్రతివాదికి హక్కు వచ్చినది.

(4) 199-390 | 1943-1955 } 22-7-55 తేదిన వాది దేవస్థానము వారిపేర ప్రతివాది వ్రాయించియిచ్చిన హామీదస్తావేజు సదరు దస్తావేజులోనిఆస్తిని వేలముకు సిద్ధకొని వాది వచ్చియున్నారు.

(5) 207-234 | 970-1956 } 9-6-56 తేదీ శ్రీ వరదరాజస్వామి దేవస్థానము పెదపులివర్రువారిపేర ప్రతివాది వ్రాయించి యిచ్చిన హామీ దస్తావేజు దర్శిలా వ్రాయబడినందున శోధన చేయవలసినది లేదు.

ప్రతివాదికి సర్వసంపూర్ణ హక్కుభుక్తములు గలవు. సదరాస్తి వేలము వేయించవలయును. వేలంవాయిదా 1-2-65 తేది. భర్తర్ హియరింగు 8-2-65 తేది.

—మండలి సుబ్రహ్మణ్యం,
డిక్రీహోల్డరు లాయరు.

శివారెడ్డి పద్యాలు

తెలివిగల కుక్క

ఒక్కకాలిచెప్పు కుక్క కొట్టుకపోయి
పక్కముక్కనమిలి వాపుయిచ్చె,
కాంగ్రెసాడిపొత్తు కాలకోటివిషమ్ము
కడుపునొప్పి తింటె కాళ్ళతిత!

విశ్వాసరాహిత్యం

ఇంతకు విశ్వాసరాహిత్యమేమయింది?
పీగిపోయ్యింది కాసేపపూగులాడి
దిమ్మదిరిగింది శనశక్తి తెలుసుకుంది
శోకముడిచింది బాల్లేదు మూకబలము

వావిలాల కొంతవరకు పోట్లాడాడు
అలసిపోయ్యినాడు అంతలోనె,
ప్రక్కతాళమేసి పద్మవ్యూహమునన్ని
విఫలుడాయె పాపం విశ్వనాథం!

హెచ్చరించినాడు వి. సి. సుబ్బారెడ్డి,
ముందుకురికినాడు ముఖ్యమంత్రి
బల్లగుద్దినాడు బెల్లాచెదురయ్యాయి
కారుమబ్బులన్ని కళ్లముదుట!

ఎక్కడాముతీసి వెళ్లామిమానాల్లో
ఆదరించుతాము అశ్రితులకు
బంగళాల్లో వుంచాం బత్తాలుద్రాజేస్తాం
నీదిగాదు తమ్ము! మాదిరాజ్యం.

పాలిటిక్సుగారవ పట్టించుకోరాదు
వ్రేలుపెడితె నిప్పు కాలుతుంది
మనసుమార్చుకోను మడిగట్టికూర్చోను
నాకుచేతగాల పట్టులాలా!

విద్యార్థి సమ్మె

మరుగుబడిపోయిందిగురుశిష్యన్యాయమ్ము,
తరుగుబడిపోయింది తల్లిదండ్రి
సంధుమధ్యనున్న సంబంధమేనాడో
తెగిపోయింది లింకు యుగముతీరు!

బియ్యంరవాణి

తిండికొఱకు ఎంతో తిప్పలుబడ్డారు
ప్రజలు శెరశాలో వంటకొద్ది
అడుకుండిపోయి ఆహారవిషయంలో
తెమగవారతనమ్ము మనసుమ్మడుపు!

కావడంల తనకు కాంగ్రేసు నష్టంటె
శేరకాలలేదు గౌరవమ్ము
పాతపక్క మనిషి హైముసిష్టరు శాస్త్రి
గుక్కపడివినాడు గోడుమాన్ని!

శ్రీ కె. రామనాథశర్మగారి
దివ్యస్మృతి

వి. ఆర్. హైస్కూలు టీచరుగా, ఇందుకూరుపేట హైస్కూలు హెడ్మాస్టరుగా, స్వర్గీయ కె. రామనాథశర్మ—విద్యార్థులు, తల్లిదండ్రుల క్షేమగోరివారలను ఆత్మీయంగా చూరగొన్నవారు. వారి దివ్యస్మృతికి కవుల పద్యాంజలి—

సహజమనీషియై, గణిత
శాస్త్రమునం గడిదేటి, నాటి శ
శ్వాసదరులందు మేటియయి
దట్టులదిట్టలు(రేసి, బంధువ
ర్గ హితపదో హితైషియయి
ప్రాలిన యొజ్జలకొజ్జ రామనా
థు, హతవిధీ! గ్రసింపనెటు
బోచెనో? వ్రేళ్ళిడినట్లు మ్రింగితో!

ఎవరిగి యొకింతయేని వహ
యించము సియెడింకసింక, మహ
యెఱుగమ యెదియో తెలుప
శే పలుకే యుపదంతిగాఁగ నే
తెలుగుననఁ బాకశాల మము
దీజనిశోకము వార్ధినిన్ని క
న్నీజిగిపో నిత్యసౌఖ్యపద
ముజ భజియించగ వేగినాఁడవో!

తిరనిలోపమయ్యె, పరి
దేవనమే యుపశిష్టమయ్యె, నే
యూరటగల్లదయ్యె, మరి
యుండియు శేనిదయ్యె, నేదియో
మారువుదోఁచనయ్యె, వీను
మానముఁబూ పెడిదయ్యె, నీదు నం
దారములేనివాఁడె యట,
దారుదరస్మితపూర్వభాషణా!

—ఇందుకూరుపేట
ఉపాధ్యాయబృందం.

*

ఇక నీ కీర్తి 'రామనాథ' జగమం
దెవ్వారికిన్లేదు మే
టిక మున్నిందిన లాభమున్నదె సదా
యిష్టార్థమున్నీకు పా
యక విద్యార్థుల నిత్యవృద్ధియును, వ
ద్యన్మూర్తియున్గాన యి
న్నికతో వానిని నిర్వహింతుము భవ
త్స్నేహత్వ సమ్యక్ స్తుతిజా.

—తూరుబిండి
వెంకటసుబ్రహ్మణ్యం.

వారం......వారం

(3 వ పేజీకొరవ)

అబ్దుల్లాను పాకిస్తాన్ పంపింది, పాక్—భారత మైత్రిని సాధించే యత్నంలో మునిగి, కాశ్మీర్ గొడవను మరచిపొమ్మన్నాడు. అంతే జరిగివుండేది. కాని ఆ తర్వాత అపనమ్మపు సర్వోదయ-అవ్యవహర్తను శాస్త్రీజీ ప్రోత్సహించేసరికి, అబ్దుల్లాకు మళ్ళీ ఊపిరివచ్చింది. రాజాజీబలం కూడా దొరికేసరికి, కాశ్మీర్ ప్రజాభీష్ట ప్రతీకగా తన్ను తానెంచుకొని, అబ్దుల్లా చెలరేగెను. దానికి ప్రతిఫలం ముట్టింది. వలుకుబడి పూజ్యమైనది. రాజకీయంగా సాదిక్ అబ్దుల్లాను ఢీకొన్నాడు!

బైటిని విడిచి, వన్మానింపజేసి, అతడి నైజాన్ని బయల్పడజేసి, మళ్ళీ బహిరంగంగానే అతణ్ణి విరోధించి సాఫల్యం పొందిన సాదిక్ భారత ప్రజాస్వామికానికి పరమపూజ్యుడు.

బక్షీని (అవినీతికొరకు) బంధీజేయుట మైనది. అనారోగ్యంవలన అతణ్ణీ విడిపించవమైనది.

అబ్దుల్లాకు పరిపూర్ణమైన స్వేచ్ఛ (హైకాని చెప్పడూ అయనకు పేచీ లేకుండెను) నిచ్చి, అతడి వైపరీత్యాన్ని విరోధించడంకంటె భారత ప్రజాస్వామిక సుగుణం మరేమి కావలెను.

, , ,

భారత కమ్యూనిస్టుపార్టీ (రైటిస్టు) కాంగ్రెస్ ప్రభుత్వపు అర్థిక నీతిని ఎంత తప్పు అంచనావేసిందీ లోగడనే తెలుసుకున్నాం.

ఆ మినహాయింపుతో, ఈపార్టీ ఇటీవల బొంబైలో మహాసభ గావించుకుని చేసిన తన దీర్ఘర్శన తీర్మానం పరిశీలించదగినది. దాని సారాంశం: లక్ష్యం జాతీయ ప్రజాస్వామికం(Nationaldemocracy):

ఇది కొత్త మాట - కమ్యూనిస్టువ్యమనిఘంటువులో. కొంతకాలంగా మనదేశంలోని రైటిస్టు క. పార్టీయే ఈమాట అంటున్నది. లెఫ్టిస్టులింకా పాతపాటే పాడుతున్నారు-జనగణ ప్రజాస్వామికం, (Peoples, Democracy). ఇదేమిటో అందరికీ తెలుసును. రష్యాలో వచ్చిన స్టాలినిజంయొక్క ప్రతిరూపంగా తూర్పు యూరప్, మధ్యయూరప్ కమ్యూనిస్టు రాజ్యాలలో నెలకొంది; హంగరీ విప్లవ ఉన్మదాత. దీనిని ఆ సీమలలో సవరిస్తున్నారు. ఆ దెబ్బ వరిణమిస్తుందో చూడవలసియున్నది. కత్తిలేని పాతపద్ధతే కావలెనని మన లెఫ్టిస్టు కమ్యూనిస్టులు కోరుతున్నారని వినికిడి.

ఐతే రైటిస్టులుకోరే కొత్తమాటకర్థం? కార్మికులు, కర్షకులు, విద్యాధికులు, స్వతంత్రంగా మన ఆర్థికాభివృద్ధి కావాలని కోరే దేశీ బూర్జువాలు కలిసి ఏర్పరచే ప్రభుత్వం నడిపే కర్మకాండకు జాతీయ ప్రజాస్వామికమట పేరట. సామ్రాజ్యవాదాన్ని, ఫ్యూడల్ పద్ధతిని, గుత్తపెట్టుబడిదారీ పద్ధతిని ఈ నూత్నపద్ధతి సంపూర్ణంగా విరోధిస్తుందట. శాంతియుతంగా సోషలిజాన్ని ఈ దేశంలో సాధించవచ్చునట.

ఇదంతాచూస్తే, కాంగ్రెస్ మహాసంస్థ కార్యక్రమంవలెనేవున్నది. అంటే మన సోషలిజం ఎంత విశాలవ్యాప్తమంటే, దాని కోసం అనేక పార్టీలను పెంచుతున్నాం, దానిని విరోధించడానికి అనేక పార్టీలను పోషిస్తున్నాం.

అవన్నీ ఏకమై ఒకపక్షంగా రాణిస్తే, ఇవన్నీ ఏకమై ఇంకొకపక్షంగా రూపొందితే ద్వి-పక్ష ప్రజాస్వామికం మనకు దక్కగా నడుస్తుంది.

తన లక్ష్యాన్ని వివరించడంకాక, భారత క. పార్టీ మహాసభ ఎర్రదైనా తత్వాన్ని ఖండించింది. రష్యా ప్రశంసను పొందినది.

దేశంలో అనేక విషయాలలో అందోళనవున్నది గనక దేశవ్యాప్తమైన ఉద్యమం ఒకటి తమకు లక్ష్యమవుతుందని ఈ పార్టీ ఆశిస్తున్నది. కాని, అట్టి ఉద్యమం పాలించే పక్షాన్ని నవరించడానికే పనికివస్తుంది గాని దానిస్థానే మరొకపక్షాన్ని ప్రజలముందుకు తేవడానికి ఎక్కువగా ఉపయోగించదు.

అందోళనను వినియోగించుకొనే వారిని దేశం కొంతవరకు సమర్థిస్తుంది; బాధ్యత వహించి, సమస్యలను తీర్చగలవారినే దేశం విశ్వసిస్తుంది. ప్రతిపక్షాలిది తెలుసుకోవడం ముఖ్యం.

, , ,

హిందీతోబాటు అంగ్లం అధికారభాషగా వుంటుందని ముఖ్యమంత్రులసభలో అంగీకారం కుదిరింది. హిందీఅయితే పరవాలేదు. కాని, వీరేశలింగంగారి గ్రంథాలు చదివి మండల కరగ్రాహియని సంబోధించినమిగల జిల్లాకలెక్టర్ పలుకునా? అల్లే, హిందీగదాయని మూల్యపత్రికను కోరితే టిక్కెట్ దొరుకునా? వ్యవహార్థము వత్తై పెట్టిన దరఖాస్తువావసురాగా, మరాఠీలో సిమిత్ అనివాడేమాటను ప్రయోగించి మళ్ళీ దరఖాస్తుపెడితే సిమెంట్ వచ్చిందట.

, , ,

1972 తర్వాత విదేశీసాయమక్కరలేదని అశోకమెహత అభయం. పంచమ ప్రణాళికలో మన పాదపు, పెట్టుబడి దాల అధికమవుతుదిగనక విదేశీసాయంతో పనివుండదట. వందనశతమయ్యా! కాని, అనవరిమంచైనా శేషజ క్రమంగా ఇప్పించవంటే- సుబ్రహ్మణ్యానికిజెప్పి- రొంబ థాంక్స్, బ్రదర్!

, , ,

గజదొంగలను (ధనవంతులలో లటాదోర్లను) పట్టడానికిగాను మనవారికి సాయంగా ముగ్గురు పెద్దవుద్యోగులను అమెరికానుంచి తెప్పించారు- కృష్ణయ్య, సుబ్రహ్మణ్యం కలిసి. రష్యానుంచేగనక వీరిని తెప్పించివుంటే రాజాజీ వినునే వారో? ఇందులో అయినకేమీ మసాలా దొరకదు. ఆకాశంగానికి సానుభూతి!

, , ,

తాము అఫ్గన్‌పఠాన్లము కామనీ, పాకిస్థానులోనే భాగంగా పఖ్తూనిస్థాన్ను కోరుతున్నామని లండన్లో దీక్ష పొందుతూవుండిన ఖాన్ అబ్దుల్ గాంధి పల్కినాడు. నామకరణం పలానా అనే పట్టుదల లేదన్నాడు. ఫక్తూనిస్థాంతాకలిసి బలంగావుంటే పాకిస్థానుకు బలం. 'కాని నన్ను ద్రోహి అంటారు. ప్రభుత్వంలోకి రమ్మని పిలుస్తూవుంటారు. అందులోకివెళ్లి నావాండ్లను మర్చిపోతే ద్రోహినికానా?' అని అడిగినాడాయన.

కలరా
నిరోధానికి తీసుకోవలసిన జాగ్రత్తలు

డాక్టరు జి. మోహనరత్నం

ఈక్రింది జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి నిరోధానికి చాలా తోడ్పడుతుంది. మనం త్రాగేనీరు, పాలు బాగా మరగకాచి త్రాగాలి. కలరా రాకుండుటకు ఇనాక్యులేషన్ చేయించుకోటం మంచిది. ఉడికి ఆవిరి వచ్చుచున్న పదార్థములే తినాలి. కలరావున్న ప్రాంతములవారు అకుకూరలు, త్వరగా జీర్ణముకానట్టి పదార్థాలు, దుంపకూరలు, పెసరపప్పు, శనగపప్పు, అరటికాయ, అవడలు, పచ్చికాయలు, దోసకాయలు, పచ్చిపండ్లు, మగ్గీమగ్గనిపండ్లను మిగుల మగ్గినపండ్లను తినకూడదు. వీధులలోకొన్న ఆహారపదార్థములను వుడకబెట్టకుండా తినరాదు. ఆహార పానీయములను తాకుటకుముందు చేతులను సబ్బుతోను, డెట్టాల్‌తోను, వేడినీటితోను కడుక్కోవాలి. కలరా వ్యాపించియున్న పేటలలోనివారిని, కుటుంబములోనివారిని సాధ్యమైనంతవరకు తాకవద్దు.

ప్రయాణము చేయునపుడు మీ పానపాత్ర, తువ్వాలు మొదలైనవికూడా తీసికొనిపోవుట మంచిది. ఈగలు,బొద్దింకలు, చీమలు కలరా పురుగులను మోసికొనిపోతాయి. ఆహారపానీయములమీద ఈ క్రిమికీటకములు ప్రాకకుండా మూతవేసియుండాలి. ముఖ్యంగా ఆహారం వండినతర్వాత ఈగలు వ్రాలకుండా మూతవేసి వుండాలి. రోగిగదిలోనుండి తీసివేసిన తరువాత ఉడకబెట్టకుండా కలరారోగి వుపయోగించిన తువాళ్ళు, జేబురుమాళ్ళు, గిన్నెలు, గరిటెలు మొదలగునవేవియు వుపయోగించకూడదు. చద్దిఅన్నం, పాసినఅన్నం, ఈగలుముసిరిన పదార్థాలు (అన్నం, నూనెమిఠాయిలు, అరటిపండ్లు యిట్టివి) తినకూడదు.

ఇండ్లలో మురికి చేరనివ్వరాదు. ఈగలకు అస్కారంయివ్వకూడదు. కలరా అనుమానముగల రోగులగుడ్డలు, బహిరంగ నీటివనరులవద్ద(బావులు, పంపులు, చెరువులు మొదలగుచోట్ల) వుతకకూడదు. రోగులవద్దకు వెళ్ళినవారు వేపాకు కషాయముతోగాని, పోటాషియం పర్మాంగనేట్ కలిపిన నీటితోగాని స్నానం చేయాలి. ఇంటిని, మరుగుదొడ్లను ఫినాయిల్‌తోగాని, లైసాల్‌లోషన్‌తోగాని శుభ్రంగా కడిగిస్తుండాలి. కలరారోగులచే మలినం చేయబడిన వస్త్రములను దగ్ధము చేయవలెను, లేదా భూమిలో లోతుగా పాతిపెట్టాలి. తక్కినవాటిని ప్రత్యేకించి బాగుగా వుడికించి వుతికి వాడుచుండాలి. రోగనివారణార్థం కలరాప్రాంతమందుండువారు కనీసము రోజుకొక పొటాషియం పర్మాంగనేట్ బిళ్లను మ్రింగుచుండుటమంచిది. కనీసం ఒక ముద్దకర్పూరం మాత్రనైనను మ్రింగుచుండవలెను. పొట్టఎప్పుడూ నిండుగా వుంచుకోవాలి. ఎందుకంటే నిండుపొట్టలో జరిగే మార్పులవల్ల ఆమ్లోత్పత్తి పెరుగుతుంది. కలరా క్రిములు ఆమ్లంలో చస్తాయి. క్షారంలో పెరుగుతాయి. దుమ్ముదూసరాలకు, ఈగలకు ఆకరమైన తినుబండారాలను తాకవద్దు. ఐస్‌క్రీములు, చల్లనిపానీయాలు మందుముక్కలు అనలేముట్టవద్దు. ఎప్పుడూ వేడివేడి ఆహారాన్నే తీసుకోవాలి. అజీర్ణముచేయకుండాకాపాడుకోవాలి. విరేచనాలకు వేసుకోవద్దు, వినెగర్ (ఒకరకం పులుసు) నిమ్మరసం పుచ్చుకోవచ్చు. కలరా వాక్సిన్ తీసుకొని తమ్ముతాము రక్షించుకోవాలి.

చిత్ర జగత్

కొలను బ్రహ్మానందరావు

★ అదే హీరోయిన్‌తో మళ్లీ అదృష్టదీపుడు
★ పి.ఎ.పి. చిత్రానికి సూరి స్థానంలో ఆత్రేయ
★ బొంబయిలో తల్లిపై కూతురు కేసు
★ కొడుకు కోసం హాలివుడ్ తార తాపత్రయం
★ తిరుగా వసంతకుమారరెడ్డి ప్రవేశం

మళ్ళీ "అదృష్టదీపుడు"?

తమిళనాడు టాకీస్‌వారు ఒక దశాబ్దం క్రితం 'అదృష్టదీపుడు' చిత్రాన్ని నిర్మించారు. గుమ్మడికి అదే తొలిచిత్రం కూడా. కృష్ణకుమారి ఆచిత్రంలో హీరోయిన్. అదే కథను తాపీ చాణుక్య దర్శకత్వాన సురేష్ ప్రొడక్షన్స్‌వారు, కాంతారావు, కృష్ణకుమారిలతో నిర్మించాలనే సన్నాహాల్లో వున్నారు.

ఎన్. టి. రామారావు, అంజలీదేవిలతో నిర్మించనున్న 'శ్రీకృష్ణ తులాభారం' రామారావు కాల్‌షీట్సు అలస్యం కావటం వల్ల జూన్ నెల వరకూ వాయిదా వేశారని, ఈలోగా ఈ జానపదచిత్రాన్ని నిర్మించాలని వారు ప్రయత్నిస్తున్నారు.

పి. ఏ. పి. లో ఆత్రేయ

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సువారు యద్దనపూడి సులోచనారాణి కథను కొన్నారు. ఈ కథను అన్నపూర్ణావారు నిర్మించాలనుకున్నారు. కాని కారణాంతరాలవల్ల వారు దానిని విరమించుకుని, పి. ఏ. పి. వారి కిచ్చారు. మల్లాదివల్ల సూరిగారు దీనికి కొంత వరకు సంభాషణలుకూడా రాశారు. కాని పెద్దల వత్తిడివల్ల, మల్లాదివల్ల సూరిగారి స్థానే ఆత్రేయను నియమించి సంభాషణలు రాయిస్తున్నారు.

తల్లిపై కూతురు కేసు

హిందీతార నూతన్, తనతల్లి శోభన సమర్థ్‌పై బొంబాయి కోర్టులో, ఫోర్జరీ, ధనాపహరణ అంశాలపై కేసుపెట్టింది. తల్లీకూతుళ్ల కోర్టుకెక్కడం, నూతన్ భర్త అయిన మిలిటరీఆఫీసరు బోనెక్కి సాక్ష్యం చెప్పటం జరుగుతోంది!

కొడుకుకోసం తార తాపత్రయం

అమెరికాలోని హాలీవుడ్‌లోవున్న లాస్ ఏంజెల్స్ పట్టణంలోని ఒక హోటల్లో ప్రముఖనటుడు మార్లిన్ బ్రాండో మాజీ భార్య కాష్లీ రాత్రిపూట నైట్‌డ్రెస్‌లో, అర్ధనగ్నంగా వున్నప్పుడు పోలీసులు గదిలోకి రాగా, ఆమె అలాగే వారితో తలపడింది. ఎంత గింజుకున్నా పోలీసులు ఆమెను వదల్లేదు. చివరికి ఆమెచేతులకు బేడీలువేసి పోలీస్టేషనుకు తీసుకువెళ్ళారు. పోలీసు ఉద్యోగిని చెంపమీద కొట్టిందని ఆమెపై నేరారోపణ చేయబడింది.

మార్లిన్ బ్రాండోకు, ఆమెకు కలిగిన మగబిడ్డ క్రిస్టియన్‌దేవి, ఎవరిపోషణలో వుండాలనే తగాదానుకూలంగా ఈఘర్షణ జరిగింది.

కొడుకు తండ్రి సంరక్షణలోనే వుండాలని జడ్జి తీర్పునిచ్చారు. కాని ఆమె బ్రాండో యింట్లోకిదూరి బిడ్డను ఎత్తుకు వచ్చింది. ఆమె ఎక్కడవుంటుందో తెలుసుకొని బ్రాండో మళ్లీ అబిడ్డను తీసుకువచ్చారని పోలీసులు అంటారు. అతను వెళ్ళగానే పోలీసులు ఆమెను అరెస్టుచేశారు. ఆ తర్వాత ఆమెను బెయిలు మీద వదిలారు. ఇప్పుడామె యింటిచుట్టూ, బ్రాండో యింటి చుట్టూ పోలీసుకాపలా వుంటున్నారు.

పాదుకా పట్టాభిషేకం

పొన్నలూరి వసంతకుమారరెడ్డి మళ్లీ చిత్రనిర్మాణంలోకి దిగుతున్నారు. ఆయన స్టుడియో పోవటం, కుమారుడు మరణించటం మొదలైన యిబ్బందులతో కొంతకాలం దూరంగావుండి, యిప్పుడు మళ్ళీ దూకుతున్నారు. ఈసారి కాంతారావు హీరోగా 'శ్రీరామ పాదుకా పట్టాభిషేకం' చిత్రాన్ని నిర్మించబోతున్నారు. ఆయనే దర్శకత్వ బాధ్యతకూడా వహిస్తారు. బహుశా ఫిబ్రవరినెలలో సెట్స్‌మీదకు పోవచ్చు.


"విజయసింహ" లో నాట్యతార విజయలక్ష్మి

కీలుబొమ్మలు

'అన్నపూర్ణా మందిర్' హిందీనవలను ఆధారంగా తీసుకొని హైదరాబాద్ మూవీస్ వారు నిర్మిస్తున్న 'కీలుబొమ్మలు' చిత్రం దాదాపు పూర్తిఅయింది. ఈనెల 28 తేదీన సెన్సార్ కూడా కాబోతుంది. జగ్గయ్య, జమున, కన్నాంబ, రమణారెడ్డి, వాసంతి తదితరులు నటించిన యీ చిత్రం సి. ఎస్. రావు దర్శకత్వాన తయారవుతోంది. ఈ సంవత్సరం రాష్ట్రపతి బహుమతులపోటీకి యీ చిత్రాన్నికూడా పంపే అవకాశం లేకపోలేదు.

సుమంగళి

పీనస్ అశోక్‌వారి 'సుమంగళి' పూర్తి అయింది. ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వాన హైదరాబాద్ శ్రీ సారధీ స్టూడియోలో తయారైన ఈ చిత్రంలో నాగేశ్వరరావు, సావిత్రి, నాయికానాయకులు. జనవరి ఒకటవ తేదీన నవయుగవారు ఈచిత్రాన్ని విడుదలచేస్తారు.

పాండవ వనవాసం

కమలాకర కామేశ్వరరావు దర్శకత్వాన మాధవివారు నిర్మిస్తున్న 'పాండవ వనవాసం' చిత్రం పూర్తికావచ్చింది. రామారావు, రంగారావు, గుమ్మడి, లింగమూర్తి, సావిత్రి మొదలైన హేమాహేమీలంతా నటించిన యీ చిత్రం జనవరి 14 తేదీన విడుదలవుతుందని తెలుస్తోంది.

ప్రశ్నోత్తరావళి

ఆర్. రంగారెడ్డి — నెల్లూరు

ప్ర: క్రొత్తగా తీయనున్న 'పరమానందయ్య శిష్యులు' చిత్రమంటే, పాతచిత్రాన్ని క్రొత్తగా ప్రింటుచేస్తారా లేక విడిగా తీస్తున్నారా?

జ: పాతచిత్రానికి వీరు తీయబోయేచిత్రానికి యేమీ సంబంధంలేదు.

కల్యాణకుమార్ — యం.పురం

ప్ర: నాగేశ్వరరావుకన్న రామారావు గొప్ప నటుడంటాను. మీ అభిప్రాయం?

జ: మీరు అనుకోటానికి నా అభ్యంతరం దేనికి? గోదావరిస్నానానికి మల్లుభొట్లు అనుమతి కావాలా!

కె. సూరోజిరావు — పొన్నలూరు

ప్ర: ప్రకాశ్ వారి 'దీక్ష'లో నటించిన రామగోపాల్ ప్రస్తుతం యెక్కడున్నారు?

జ: ఇక్కడే అసిస్టెంట్ డైరెక్టరుగా పనిచేస్తున్నారు.

కృష్ణమూర్తి — నెల్లూరు

ప్ర: తెలుగుచిత్రాలలోకన్నా హిందీ చిత్రాలలో నటిస్తే డబ్బు యెక్కువయిస్తారట. నిజమేనా?

జ: కాదామరి! వాళ్ల మార్కెట్ పెద్దదికదా!

కె. ఎల్. శర్మ — కలువాయ

ప్ర: రామారావు, నాగేశ్వరరావులలో విరాళాలు యెక్కువ యిచ్చినదెవరు?

జ: రామారావు ట్రస్టులోంచి యిటీవలనే లక్ష పదివేల రూపాయలు విరాళమిచ్చారు. నాగేశ్వరరావు యిచ్చిన మొత్తం విరాళాలు లెక్కవేస్తే యింకా యెక్కువేవుంటాయ్. అదంతా ఆతను పర్సనల్‌గాయిచ్చిందే.

ప్రసాద్‌రెడ్డి — చేనిగుంట

ప్ర: కాంతారావుతో బి. సరోజాదేవి నటించిన చిత్రమేదైనావుందా?

జ: లేదు.

—తరువాయి 10 వ పేజీలో

ప్రశ్నలను

ఈ క్రింది చిరునామాకే పంపాలి.
శ్రీ కొలను బ్రహ్మానందరావు,
69 లేక్‌వ్యూరోడ్, మాంబలం,
మద్రాసు—33.





పెనుకొండ డి॥ ము॥ కోర్టులో

O. S. No. 20 of 1960.

E. P. No. 181 of 1964.

లింగప్పదాపేగౌడగారి యీరప్ప కుమార్డు హెందుమారు - మడకశిరా తాలూకా ... —డిక్రీహోల్డరు.

(1) హనుమంతప్ప - క్యాత తిమ్మణ్ణగారి గుజ్జారప్ప కొమారుడు - పుల్లికుంట - (Pullikun'ha, Madakasira Tq. వగైరాలు —జడ్జిమెంటు డెట్టారు-

యేలం యిస్తిహారు -

పై నెంబరులోని డిక్రీహోల్డరు ప్రతి వాదియొక్క అస్తులు యేలముచేయ కోరి యుండగా పై కోర్టువారు 9-2-65 తేదిన బహిరంగముగా యేలము వేయుదురు. పవాలుదార్లువచ్చి కొనవచ్చును.

షెడ్యూలు:-

అనంతపురం డి. డి. మడకశిరా సబ్ డి. డి. కు చేరిన అమరాపురం గ్రామం పొలంలోగల 1-వ్రతివాది ఆస్తివివరం:-

(1) స. ఖుష్కి, సర్వే నెం. 308 రు, యె 22-80 ట్లు, శిస్తు రు. 5-12-0 లు. యీ జమీనున్నూ, ఇందులోగల యావత్తు ఫలవృక్షాలు, యిందులోవుండు రాతి కట్టడం బాది పూరా సిటిహక్కు. పైజమీను యీ వాదికి 4-4-52 తేది రూ. 1500/- లకు 100-కి నెల 1-కి వడ్డి రూ. 1-00 వ్యవహారంగా యిచ్చేదిగా రూవుదాయకము వుందినాడు. సదరు అసలువడ్డికి లోబడి యేలము వేయబడును.

—డి. రాఘవేంద్రరావు, అడ్వకేటు.

నెల్లూరు ప్రిన్సిపల్ సబ్ జడ్జిగారి కోర్టులో

E. P. No. 88 of 1964.

S. C. S. No. 8 of 1964.

మాపిళ్ళ రంగప్పగారిచిన్నయ్య ... —డిక్రీహోల్డరు.

(1) సల్లిబోయిన నరసయ్య.

(2) సల్లిబోయిన వెంకటలక్ష్మమ్మ —జడ్జిమెంటు డెట్టార్సు.

ఈ నెంబరున వారంటు అములు నడున రింది. ఆత్మకూరు తాలూకా, కలువాయి గ్రామములోని సర్వే నెం. 643-3-B రు యె 0-84 కి గాను, యె 0-45 సెంట్లు, సర్వే నెం. 532 రు,

యె 5-06 [illegible] లో, యె 0-34 సెంట్లు.

—మొత్తం:- యె 0-79 సెంట్లు

మాగాణిభూమిని అందలి సర్వహక్కులతోటి 4-1-65 తేది పగలు 11 గం॥ మొదలు సా॥ 5 గం॥ వరకు పై కోర్టువారు వేలం జరిపెదరు. సదరు ఆస్తిపైన ఆత్మకూరు కో-ఆపరేటివ్ భూమితనఖా బ్యాంకివారికి 27-4-1961 తేది గల రూ. 480/- లు అయుటిలాకి లాక్టిలోబడి

—సర్కారుపాటు రూ. 2370/- లు.

—వి. లక్ష్మీనారాయణరావు, డిక్రీహోల్డరు అడ్వకేటు.

హిందూ వివాహచట్టం

(గతవారం తరువాయి)

15. కోర్టుద్వారా వివాహమును రద్దు చేస్తూ విడాకుల డిక్రీని పొందినప్పుడు, విడాకులడిక్రీమీద అప్పీలు లేనప్పుడు, అప్పీలు వున్నప్పటికి అప్పీలు దాఖలు చేయకుండా అప్పీలు కాలము గడచిపోయి నప్పుడు వారిద్దరూ మరల చట్టబద్ధముగా వివాహము చేసికొనవచ్చును. అయితే వారు మొదటి కోర్టుడిక్రీ అయిన తేదినుండి ఒక సంవత్సరముదాకా వివాహము చేసి కొనకూడదు.

16. సెక్షను 11, 12 ప్రకారము ఒక వివాహము రద్దయినపుడు అంతకుముందే గర్భములోవున్న బిడ్డకాని, పిల్లలుగాని వివాహము రద్దుగాక పూర్వము వున్నవారు చట్టబద్ధమైన బిడ్డలు కాగలరు.

చట్టబద్ధముగాని బిడ్డలకు ఆస్తిలో ఎలాంటిహక్కు ఏర్పడదు.

17. ఏ స్త్రీకైనా భర్తవున్నప్పుడు, ఏ పురుషునకైనా భార్యవున్నప్పుడు రెండవ వివాహము చెల్లనేరదు. అట్టి వివాహము నేరముకాగలదు. ఇండియన్ పీనల్‌కోడ్ సెక్షను 494, 495 ప్రకారము 7 సంవత్సరములు శిక్ష విధించవచ్చును.

18. ఏవ్యక్తి అయిన వివాహము చేసి కొనుటలో ఈ క్రిందిషరతులు ఉల్లంఘించి

> **శ్రీ చిమ్మిరి నరసింహరావు**
> బి. ఏ., బి. ఎల్.

నపుడు నేరముచేసినవారు కాగలరు.

(ఎ) సెక్షను 5 లో చెప్పినట్లు వివాహ కాలమునాటికి పురుషునకు 18 సం॥లు, స్త్రీకి 15 సం॥లు నిండనియెడల 15 రోజులు సాధారణశిక్షయున్ను రు 1000/-లు జుల్మానా వరకు విధించ వచ్చును. లేక 15 రోజులు శిక్షయున్ను రు 1000/-లు జుల్మానా విధించవచ్చును.

(బి) పార్టీలమధ్య నిషేధించబడిన బంధుత్వము వున్నయెడల; అయితే ఆచారము, అలవాట్లు ప్రకారము క్రమమయి నప్పుడు నేరముకాదు. పార్టీలు యిద్దరు సపిండులు కానియెడలను;- అయితే ఆచారము, అలవాట్లుప్రకారము క్రమమయి నప్పుడు నేరముకాదు.

ఈ పైరెండు నేరములకు నెలరోజులు సాధారణ శిక్షగాని లేక వెయ్యిరూపాయలు జుల్మానాగాని విధించవచ్చును.

(సి) వధువునకు 18 సం॥లోపు వివాహము చేస్తున్నప్పుడు గార్డియన్ అనుమతి పొందనియెడల రు 1000/-లు దాకా జుల్మానా విధించవచ్చు.

జ్యూరిస్‌డిక్షను-పద్ధతులు

19. ఈ చట్టము క్రింద ప్రతిపిటీషను యున్నూ ఏ ప్రాంతపు జిల్లాకోర్టు ప్రాంత ములో వివాహము జరిగినదో లేక భార్యా భర్తల్లుగా నివసించారో లేక ఆఖరుసారిగా నివసించారో;- ఆతే ప్రభుత్వమువారు సబ్ కోర్టుకు జ్యూరిడిక్షను యిచ్చుచూ అధికారము బదిలీచేసియున్నారు.

20. ఈ చట్టముక్రింద దాఖలుచేయు ప్రతి పిటీషనులో కోరబడిన పరిహారము నకు ఆధారభూతమైన విషయములున్ను స్పష్టీకరించి తర్వాత పిటీషనరుకున్ను, రెస్పాండెంటుకు మధ్య లాలూచీ లేదని తెలుపవలెను.

ప్రతి పిటీషను చట్టబద్ధమైన వ్యక్తిచేత ధృడపరుపబడియుండవలెను.

21. హైకోర్టు రూల్సుచేసిన ప్రకారమున్ను, సి. పి. సి ప్రకారము యీ చట్టము అములుజరుగును.

22. (1) వివాహము పార్టీలలో భార్యగాని, భర్తగాని విచారణ రహస్యముగా జరుగవలెనని కోరినయెడల కోర్టుకుకూడ ఆ విధముగా జరుగుట న్యాయమనితోచిన యెడల రహస్యముగా జరుగును. అటు వంటప్పుడు ఆ విషయమును ఎవ్వరు పబ్లిష్ చేయుటగాని, ప్రింటు చేయుటకు చట్ట విరుద్ధము కాగలదు. ముందే కోర్టు పర్మిషన్ పొంది అచ్చువేయించవచ్చును. (2) చట్ట విరుద్ధముగా ఏవ్యక్తి అయినను ప్రచురించి నను, ప్రింటు చేయించినను రు 1000-లు వరకు కోర్టుజుల్మానా విధించవచ్చును.

23. ఈ చట్టముక్రిందవచ్చే అన్ని ప్రొసీడింగ్సులోను ప్రతివాది తనతరపు వాదించి నను వాదించకపోయినను కోర్టు తృప్తి పడినయెడల.

(ఎ) వికారణములయినను పిటీషనరు కోరేపరిహారములున్నవని భావించినఎడల మరియు పిటీషనరు తన తప్పుకాని లేక లోపముకాని ఆ పరిహారముకొరకు అవ కాశము తీసుకొననియెడల.

(బి) వివాహమయిన తర్వాత సె 10 (1) (ఎఫ్) ప్రకారము తన భర్త భార్యతో గాకుండ ఇతర స్త్రీతో లైంగిక సౌఖ్యము పొందిన యెడల, అదేవిధ[illegible] భార్య ఇతర పురుషునితో లైంగికసౌఖ్య మనుభవించినయెడల, మరియు పురుషుడుగాని, స్త్రీగాని సె 13 (1) (i) ప్రకారం వ్యభిచారవృత్తిలో నివసించుచున్నప్పుడు, పిటీషనరుకు తెల్పియుండి లేక ప్రోత్సహించి అటువంటివనులను క్షమించియుండి యున్నప్పుడును, పిటీషనులో హింసించు నట్టు కారణము చెప్పినప్పుడు, పిటీషనరు హింసించునది క్షమించినప్పుడున్ను.

(సి) పిటీషను రెస్పాండెంటుతో లాలూచీపడి వ్యవహారము జరుపునప్పుడు.

(డి) పిటీషను దాఖలుచేయునప్పుడు అనవసరమైన అకారణమైన ఆలస్యము జరిగినప్పుడును.

(ఇ) ఏ విధమైన చట్టబద్ధమైన కారణము ప్రకారము కోరిన పరిహారము పొందుటకు వీలులేనప్పుడు.

అప్పుడు, అటువంటి కేసులలో ఇతర విధములైనది కానప్పుడు కోర్టుకోరిన పరి హారము ప్రకారం డిక్రీయిచ్చును.

(2) ఇటువంటి పరిహారము ఇచ్చు నప్పుడు, మొదట ప్రతికేసులోను వీలయి నప్పుడు, కేసు స్వభావమునుబట్టి పరిస్థితు లనుబట్టి పార్టీలమధ్య సామరస్యము చేయుట కోర్టువిధియై యున్నది.

ఈ చట్టముప్రకారము అన్ని ప్రొసీడింగ్సులలో భార్యకుగాని, భర్తకుగాని స్వంత ఆదాయము లేనప్పుడున్ను, ఈ ప్రొసీడింగ్సుకు అవసరమగుఖర్చులు భరించు శక్తిలేనప్పుడు భార్యగాని, భర్తగాని కోర్టులో పిటీషను దాఖలుచేసినప్పుడు ప్రొసీడింగ్సు ఖర్చులున్ను, నెలఖర్చులున్ను, పిటీషనరుగల ఆదాయమునుబట్టిన్ని, రెస్పాండెంటుకుగల ఆదాయమునుబట్టిన్ని, కోర్టుకు న్యాయమని తోచిన విధముగా రెస్పాండెంటు పిటీషనరుకు చెల్లించవలసి నదిగా కోర్టు ఆర్డరువేయును.

25. ఏకోర్టు అయినను ఈ చట్టము క్రింద జ్యూరిస్‌డిక్షను కల్గియున్నప్పుడు, డిక్రీపాస్ చేయునప్పుడుగాని, తర్వాతగాని భార్యగాని, భర్తగాని వివాహముగాకుండా యుంటే అప్లికేషను పెట్టిన వాని పోషణకు, సహాయమునకు ఒకేసారి మొత్తము భర ణముగాని లేక నెలసరిగాగాని; అప్లికేషను పెట్టినవ్యక్తి జీవితాంతమువరకు, రెస్పాం డెంటు స్వంతఆదాయమును బట్టిన్నీ, ఇతర ఆస్తినిబట్టిన్నీ, అప్లికేషను పెట్టిన వాని ఆదాయమును బట్టిన్నీ, ప్రవర్తనను బట్టిన్నీ, కోర్టుకు న్యాయమని యుక్తమని తోచిన రీతిగా అవసరమైనయెడల రెస్పాండెంటు ఆస్తిమీద చార్జికూడ యిచ్చుచూ, డబ్బు వచ్చునట్లు చేయవచ్చును.

(2) కోర్టు పార్టీలపరిస్థితులలో మార్పు వచ్చినదని, ఆర్డరు పాస్‌చేసిన తర్వాత భావించినయెడల ఏ పార్టీ అప్లికేషనుమీద ఆర్డరును, మార్పుచేయుటగాని, రద్దు చేయుటగాని కోర్టుకు న్యాయమనురీతిగా చేయవచ్చును.

(3) కోర్టు ఏపార్టీకి అనుకూలముగా ఆర్డరుచేసినదో, ఆ పార్టీ మరల వివాహము చేసికొని యున్నసంగతి నిజమని తృప్తి పడినయెడల, అపార్టీ భార్యఅయినయెడల, శీలముచెడిపోయినయెడల (పాతివ్రత్యము లేనియెడల) అట్టి పార్టీ భర్తఅయివుండి అతడు ఇతర స్త్రీతో అక్రమ సంబంధము కొనసాగించిన యెడల ఆ ఆర్డరును కోర్టు రద్దుచేయును.

సె. 26. ఈచట్టముక్రింద అన్ని ప్రొసీడింగ్సులోను బిడ్డలపోషణ, రక్షణ, విద్యా బోధనకు సంబంధించిన ఆర్డర్లు చేయ వచ్చును.

27. వివాహకాలమందు బహూకరించిన ఆస్తినిగురించికూడ భార్యాభర్తలకు సంబంధించి ఆస్తినిగురించి డిక్రీలో తగువిధముగా ఏర్పాటుచేయవచ్చును.

28. ఈ చట్టముక్రింద పాస్ చేసిన డిక్రీలన్నియు [illegible] సివిల్ జ్యూరిస్ డిక్షను [illegible] అములుజరుప వచ్చును. అప్పీలు [illegible] చ్చును. అయితే ఖర్చులనుగురించి అప్పీలు చేయుటకు వీలులేదు.

ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీ తరువాయి)

యద్దనపూడి సురేష్ నెల్లూరు

ప్ర: వెంకటాద్రి పిక్చర్సువారి 'కాళీ మహాత్మ్యము' చిత్రం ఎంతవరకు వచ్చింది?

జ: అది ప్రారంభోత్సవంలోనే ఆగి పోయింది.

బి. వెంకటేశ్వర్లు కందుకూరు

ప్ర: హరనాథ్ స్వగ్రామమేది? ఎంతవరకు చదివాడు? ఏఏచిత్రాల్లోవున్నాడు?

జ: హరనాథ్ పిఠాపురం వాసి. బి. ఏ. చదువుకున్నాడు. పల్నాటియుద్ధం, అంజలీపిక్చర్సు, చంద్రహాస, పాండవ వనవాసం మొదలైనచిత్రాల్లో నటిస్తు న్నాడు.

పి. ఖాసిం వాకాడు

ప్ర: గాయకులు ఘంటసాల, గాయని పి. సుశీలగార్లకు వివాహమైనదా?

జ: ఘంటసాలకు వివాహం అయింది, పిల్ల లున్నారు. సుశీలకూ వివాహమైంది. భర్తపేరు మోహన్. సంతానంలేదు.

కె. హనుమంతరావు కావలి

ప్ర: అన్నపూర్ణా సంస్థలో ఎస్. రాజేశ్వర రావు, అదుర్తి సుబ్బారావులు భాగస్తు లట. నిజమేనా?

జ: శుద్ధ అబద్ధం.

సి. హనుమంతరావు నెల్లూరు

ప్ర: 'వారసత్వం'లాంటి చెత్తచిత్రానికి దర్శకుడు చాణక్య యెలావొప్పుకున్నాడు?

జ: 'వారసత్వం'చిత్రానికి ఆయన దర్శకత్వంవహించేరోజుల్లో ఆయనకు ఒక్కచిత్రమూలేదు. నాగావాడవల్లో ఆచిత్రానికి పారశ్యం వహించాడు. కొన్నాళ్ళకు ఆ చిత్రం ఆగిపోయింది. తర్వాతనే 'రాముడు-భీముడు' చిత్రానికి అవకాశంవచ్చింది. ఇప్పుడు మంచి డిమాండ్‌లోవున్నాడు చాణక్య.

వై. యం. కె. రావు కందుకూరు

ప్ర: 'మూగమనసులు'లో పద్మనాభం పాడినపాట స్వయంగా పాడాడా?

జ: అతను పాడలేదు.

కె. రాజగోపాల్ కంద్రిగ

ప్ర: గుమ్మడి, రామారావుల్లో ఎవరు పెద్ద?

జ: రామారావే పెద్ద!

పి. నరసింహాచారి సంగం

ప్ర: 'నర్తనశాల'లో రామారావు, 'కృష్ణార్జునయుద్ధం'లో నాగేశ్వరరావు- వీరిద్దరిలో అర్జునుడుగా యెవరు బాగా నటించారు?

జ: రెండుపాత్రలూ విభిన్నమైనవి. ఇద్దరూ బాగానే నటించారు. కాకపోతే మనకు వచ్చేసందేహం ఒక్కటే- అసలు అర్జునుడు యెలావుండేవాడాఅని!

జి. రాధాకృష్ణ శానాయపాళెం

ప్ర: వాసంతి సినిమాల్లో చేరాక బి. ఏ. పూర్తిచేసిందని క్రితంపత్రికలో మీరు వ్రాసారు. అది నిజమేనా?

జ: నేనెప్పుడూ వ్రాయలేదు. వాసంతి బి. ఏ. పూర్తిచేసి, 'లా' చదువుతూ మానేసి సినిమాల్లో చేరింది.

ఏ. కమలాకరం నెల్లూరు

ప్ర: అంజలీదేవి ఆర్థికంగా యిబ్బందులలో వున్నదని మీరువ్రాసారే. ఆమె రామారావు ట్రస్టులోనుండి డబ్బుతీసుకొని, మంచిచిత్రాలు తీయకూడదూ?

జ: అపని ఫిలింఛేంబరువారు చేయాలి! ఐనా అంజలికివచ్చిన ఆర్థిక యిబ్బందికి రామారావుట్రస్టు సరిపోతుందా! రామారావు అంజలీదేవికి మాట సహాయం మాత్రం చేస్తున్నందుకు అభినందించాలి.

బి. వెంకటేశ్వరరావు

ప్ర: 'నవగ్రహ పూజామహిమ'లో రావణునిపాత్ర ధరించినదెవరు?

జ: సత్యనారాయణ.

యం. సి. రాయ్ కోట

ప్ర: హిందూనేశన్, కలైనేశన్‌వంటి పత్రికలకు తారలే ఒకరిపైనొకరు అసూయతో వార్తలనందిస్తారంటాను. మీరేమంటారు?

జ: తారలే అందించనవసరంలేదు. తారల యిళ్ళలో పనివారు, కారుడ్రైవర్లుదాలు!

రామప్రసాదరావు వెంకటగిరి

ప్ర: 'పునర్జన్మ', 'బాటసారి' లాంటి ప్రభుత్వ ప్రశంసలందుకున్న చిత్రాలు ఆర్థిక విజయాన్ని పొందలేకపోవుటకు కారణం?

జ: ప్రభుత్వ ప్రశంసలనందుకునే చిత్రాలు ఆర్థిక విజయాన్ని అందుకోటం కష్టం. ఆ చిత్రాలను జనం చూడొద్దూ!

కె. వెంకటేశ్వర్లు అల్లూరు

ప్ర: ఇప్పుడువస్తున్న కొన్ని సినిమాలను ప్రేక్షకులు యెంత విమర్శించినను తిరిగి అలాంటిచిత్రాలనే తీయడంలో నిర్మాతల వుద్దేశ్యమేమి?

జ: విమర్శలవల్ల కొద్దిసేపే బాధపడతారు. ప్రజలం తెలివిమీరి ఆ చిత్రాలను చూడకుండావుండాలి. నిర్మాతలకు 'గల్లాపెట్టె'మాత్రమే పాఠంనేర్పుతుంది.

జె. శ్రీధర్ వెంకటగిరి

ప్ర: కొన్ని సినిమాల్లో తారలు వీణమీటుతూ కన్పిస్తారు. వారంతా నిజంగా వీణ వాయిస్తారా?

జ: కొంతమందికి వాయించటంచేతనవును.

ఎస్. రత్నయ్య ఊటుకూరు

ప్ర: జగ్గయ్యకు మొదటిచిత్రం, పేరు[illegible] చిత్రం యేది?

జ: 'ప్రియురాలు'. పేరుతెచ్చింది 'బంగారుపాప'.

సుధాకరరావు దుగరాజుపట్నం

ప్ర: ఒకపత్రికలో 'మంచిమనిషి' చిత్రం లోని ఒక పోస్ట్మన్‌వేషాన్నిగురించి వ్రాయబడింది. కాని చిత్రంలో ఆవేషం కన్పడలేదేమి?

జ: ఫైనల్ ఎడిటింగ్‌లో అనవసరమని తొలగించివుంటారు.

యస్. బాష మర్రిపూడి

ప్ర: సావిత్రి, జెమినీగణేశన్‌లవలె భార్యాభర్తలుకలసి యెవరైనా సినిమాలలో నటిస్తున్నారా?

జ: తెలుగులోలేరుగాని- రేలంగి, గిరిజను కూడా అందులోనే జమవేయవచ్చు.

— —

★★ కూని రాగాలు ★★

(5 వ పేజీ తరువాయి)

నలను రేకెత్తించడం; ఆలోచనలను రేకెత్తించే చర్చలను, గోష్ఠులను, ఉపన్యాసాలను యేర్పాటు చేసి, విజ్ఞానలోకపు ప్రపంచానికి, ఆలోచనాపు, భావనాపు జగత్తుకూ కాస్తసేపైనా చేరువగా వెళ్ళేందుకు ప్రయత్నించవచ్చుననిపిస్తుంది.

మనదేశంలో యిప్పుడు జనాభాతో బాటు సరిసమానంగా పెరిగిపోతున్నది మరొకటుంది. అదేమిటంటే 'పూర్వ దంపుడు ఉపన్యాసాల'ను చేయడం. చోటానాయకులనుండి బడా బడా నాయకులు, మంత్రివర్యులదాకా రోజూ యెక్కడో, యెప్పుడూ పూరదంపుడు ఉపన్యాసాలు చేస్తూనేవున్నారు.

ఇట్లాంటి పూరదంపుడు ఉపన్యాస సంరంభాట్టహాసాలతో దట్టంగా అలుముకొనిపోతున్న వాతావరణానికి అలవాటుపడ్డ యీ రోజుల్లో "మేము కేవలం ఆలోచనల్ని రేకెత్తించే ఉపన్యాసాలను మాత్రమే యేర్పాటుచేస్తాం" అని యీ భావకుల సదస్సు ముందుకురావడం, చిన్నదైతే, సాహసంగానేవుంది. వారు యేర్పాటుచేసే ఉపన్యాసాలకు వేలమంది అక్కర్లేదు, వందలాదిమందికూడా అక్కర్లేదు. గట్టిగా పదిపదులమంది ఆలోచనాపరులు లేదా ఆలోచించడానికి అభిలాష గలిగినవారువస్తే చాలుననికూడా అంటున్నారు, యీ భావుకుల కూటమివారు. తమతమ జీవనమాలంవునిబీసి, మనుగడను, అభివృద్ధిని జాగ్రత్తగా పరిశీలిస్తుండడమే కాదు, వీలైతే అప్పుడప్పుడూ పాల్గొంటుండడంకూడా బాగుంటుందని నాకోరిక. కళారంగంలో కాస్త వున్నతాభిరుచిని ప్రదర్శిస్తూ యిటీవల యేర్పడిన 'యువభారతి' కూటమిలాగా, సాంఘిక – రాజకీయ రంగంలో యీ భావుకుల సదస్సు వారుకూడా మౌలికమైన అభిరుచిని, అభిమానాన్ని వ్యక్తీకరిస్తున్నారు.

ఈ భావుకుల కూటమికి పీఠంవేసి, దీని కార్యక్రమ వేదికకు రూపకల్పనచేసి, దీనికి మూలస్థంభాయమానంగావుంటూ, యీ సదస్సుకు నేతృత్వాయిని చేకూర్చిన వ్యక్తి శ్రీ జి. సి. కొండయ్య. శాసనసభ్యులంటే, 'పకాళి'గారన్నట్లు 'ఆసన సభ్యులు'గా వుంటూ గ్రామాలమ్మట బడి శంకుస్థాపనలు, పునాదిరాళ్లువేస్తూ, ప్రారంభోత్సవాలుచేస్తూ, రాజధానిలో మాత్రం మంత్రులచుట్టూ, నాయకులచుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ అభివృద్ధి ప్రోజక్టులను, పనులను సాధించేందుకు సేతువులుగా వుంటున్నారు. కొండయ్యగారు తన నియోజకవర్గంలో యిట్లాంటి పనులేవీ చేయడం లేదని కొన్నివర్గాలలో పిర్యాదులు వినబడుతున్నాయి. కాని నెల్లూరు జిల్లాకు సంబంధించినంతవరకు ఆ 'ఆదరణశీలురకోవ'కు చెందిన నాయకులు దండిగానే వున్నారు. వారి ఛత్రఛాయల్లో కొందరు యువతరంవారుకూడా దండిగానే తయారవుతున్నారు. కాని ఆలోచనాశీలిగా భావుకులను, ఆలోచన్నాపరులను సమీకరించి వారిలో గి జ్ఞానతృష్ణను, విజ్ఞానదాహాన్ని రగిల్చి, దేశీయ సమస్యలపైన ఆలోచలను మళ్ళించి, అవగాహనను పెంపొందించి, అధ్యయన శీలత్వాన్ని ప్రోదిచేసే అవసరాన్ని కొంతకు కొంతైనా కొండయ్యగారు గుర్తించినట్లున్నారు. ఒక రకమైన "అకడమిక్ ఇంట్రస్టు"ను సమీకరించాలనే ఉద్దేశ్యంతోనే యీ భావుకుల సదస్సును యేర్పాటుచేసినట్లున్నారు. అధ్యక్షులుగా శ్రీ ఆర్. డి. ఆర్., కార్యదర్శిగా శ్రీ యం. సుందరాచారి ఎన్నికయ్యారు. భూస్తాం భవిష్యత్తులో యిది యేమేమి కార్యక్రమాల్ని చేపడుతుందో.

ఆశ్చర్యంగాలేదూ? నెల్లూర్లో యేమూలకాకి కావుమన్నా దినపత్రికల్లో పేపర్‌బిట్స్ వార్తల్కింద ప్రముఖంగా దర్శనమిస్తున్న యీ రోజుల్లో; నెల్లూరు వి. ఆర్. కాలేజీలో ఐదారురోజులపాటు (13 నుంచి 19 తేదీదాక) తిరునాళ్లమాదిరిగా సాంస్కృతికోత్సవాలు జరిగితే వాటినిగురించిన కథా కమామీషు దినపత్రికల్లో యెక్కడా యేమీ రాలేదంటే ఆశ్చర్యంగాలేదూ? అయితే దీన్ని బట్టి వి. ఆర్. కాలేజీకి 'ప్రెస్' అంటే యెంత బిడియమో మళ్ళీ మరోసారి బుజువైంది కూడా! ప్రెస్ వారికెవరికీ ముందుగా ఆహ్వానం లేదుగనుక వారెవరూ అసాయలకేరాలేదు. నేనుమాత్రం వారి ఆహ్వానంతో నిమిత్తంలేకుండా వారి సాంస్కృతిక తిరునాళ్ళను దర్శించే భాగ్యాన్ని వదులుకోలేక పోయాను.

వి. ఆర్. కాలేజీ సాంస్కృతిక వుత్సవాలు యెంతస్థాయి కలిగినవో, యెంత గౌరవప్రదమైనవో పొరటి రెండు పురంతాలు చెప్తే చాలుననుకొంటాను. ఈ వుత్సవాల్లో నిర్వాహకులుపెట్టిన గ్రామఫోన్ రికార్డుపాటలు యేమేమంటే–'సంగం'లోని 'బుడ్డామిల్ గయా', 'చక్కనిచుక్కని పక్కనే వుందోయ్ మామా' మొదలైన పరమనాసిరకానికి చెందిన సినిమాపాటలు అక్కడ వుత్సవసభల్లో మార్మోగి వింటుంటే –ఇదేదో చిన్న హోటల్ ప్రారంభోత్సవమో లేక యేదో–పోలాసావు సాంవత్సరిక మో అనిపిస్తుందిగాని కాలేజీ సాంస్కృతిక సభలని అనుకోడానికి ఆస్కారంలేకుండా పోయింది. (ఇదే, అమధ్య మన పొరుగున వున్న కాలేజీ వుత్సవాలకు వెళ్ళినపుడు అక్కడ వారు పెట్టిన రికార్డులు – బడే గులామ్ అలీఖాన్, ద్వారం, సుబ్బులక్ష్మి వగైరాలస్థాయి కలిగిన సంగీతాలుకాని యిట్లాంటివేమీ వినబడలేదు.)

ఇక ఈ వుత్సవాలలో ఆహ్వానితులుగా వున్న ఆరుగురు వ్యక్తులలోను నలుగురు సినిమాతీపులు–రాజసులోచన దంపతులు, బాలయ్య, రాజబాబుగారలు–మిగతా యిద్దరు వైస్‌ఛాన్సలర్ శ్రీ వామనరావు, ఆచార్య యెద్దనపల్లిగారలు. వి. ఆర్. కాలేజీవారి దృష్టిలో సంస్కృతిఅంటే జ్ఞాపకమొచ్చేది పొక్క సినిమా రంగమే నా, మరేమీలేదా అనిపిస్తుంది. ఇది విద్యార్థుల లోపమేమీకాదుపాపం! వారిని నడిపే కాలేజీ వుపన్యాసక–నిర్వాహకుల ప్రతిభావ్యుత్పత్తులేగదా కారణం!

అలాగే పొకచిన్న విషయం–చాలామందికి జ్ఞాపకమే అనుకొంటాను, అమధ్య విద్యార్థులసమ్మె చేయబోతున్నామని పొక నోటీసు జారీచేసివున్నారు. ఆ నోటీసులో వారుకొన్ని కోర్కెలు కోరివున్నారు. కాలేజీస్థాయిలో మాతృభాషలోనే బోధన జరగాలనీ, గ్రాంధికభాషేకాకుండా వ్యావహారికాంధ్రాన్నికూడా విశ్వవిద్యాలయం వారు అంగీకరించాలనీ కోరివున్నారు. బాగానేవుంది. కాని ఆ కోర్కెలు కోరిన విద్యార్థినాయకులే యీ వుత్సవాల్లో–చిన్న చిన్న వరిదయావన్యాసాలు, కథకు వందన సమర్పణలుకూడా – ఇంగ్లీషులో కాకపోతే లక్షణంగా తెలుగులో మాట్లాడకూడదా? స్వేచ్ఛగా స్వచ్ఛమైన తెలుగు శిష్టవ్యావహారికంలో మాట్లాడడం నామర్దానా?

ఇవంతా చెప్పినతర్వాత విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, సంగీతపోటీలు, విచిత్రవేషాలు వగైరాల విషయం గురించి చర్చించడం అవసరమంటారా? ఒకటి మాత్రం నిజం! నాటికలు చాలావరకు బాగానే వున్నాయని చెప్పొచ్చు. రెండు, మూడు మరీ ప్రతిభావంతంగా వున్నాయి. అయితే యీ నాటికలనుచూసిన జనం మాత్రం బొత్తిగా చాలతక్కువే నని చెప్పాలి. చలిలోకూడా ఒక్కేలు అన్ని నాటికలను వోపిగ్గాచూసి విలువగట్టినందుకు వారిని అభినందించాలి.

మరోవిశేషం–విచిత్రవేషాలు, సంగీతపోటీలలో విద్యార్థినులు బాగా దండిగానే పాల్గొన్నారు. ఇది మరింతగా ప్రోత్సహించతగింది.

ఏమైనా ప్రతిభకలిగిన విద్యార్థులను కూడదీసి, చక్కని శిక్షణనిచ్చి, వారిని సక్రమంగా నడిపించిన కాలేజీ వుపన్యాసక–నిర్వాహకులూ, ఆ వాతావరణమూ లేనందువల్లనే యీ వుత్సవాలిట్లా వున్నాయనక తప్పదు. వచ్చేసంవత్సరమైనా నేతిబీరకాయలోని నెయ్యి మాదిరిగా కాకుండా, సాంస్కృతికోత్సవాలలో కాస్త యెన్నతగిన 'సంస్కృతి' ప్రదర్శిత మయ్యేట్లు కాలేజి నిర్వాహకులు ప్రయత్నించగలరని ఆశిస్తాను, భవిష్యత్తులో నమ్మకమున్న వాణ్ణిగనుక!

కుటుంబ నియంత్రణం

(5 వ పేజీతరువాయి)

ప్రత్యక్షమవుతుంది సంసారంలో. ఆకారణంగా బిడ్డలను కొట్టడం, యెప్పుడూ ఏదో చిరాకుతో మానసిక దౌర్బల్యం పొందుతుంది స్త్రీ. ఇక ఆడపిల్లలు కలిగేరా యెంత చదివించనవసరంలేదనుకొన్నా పెండ్లిచేయడం సామాన్యవిషయం కాదు. ఎన్ని శాసనాలుచేసినా, బిల్లులు వచ్చినా ఆడపిల్లల జీవితాలు అలాగే వున్నవి. కట్నంరూపంలోనో, లాంఛనాల రూపంలోనో పుచ్చుకోనిదే కన్యను పరిగ్రహించే దాతలేడు. ఇక యేదైనా దురదృష్టంవల్ల యేదైనా అపాయం సంభవిస్తే యితరుల దయాదాక్షిణ్యాలమీద ఆధారపడ వలసివస్తున్నది. ఇవేమీ గుర్తించుకోకుండా అనాలోచితంగా సంతానాన్ని కనడం సరదాకాదు.

ఇష్టంవచ్చినట్లు పుట్టి పెరగడానికి జీవితంఅంటేఅరణ్యంకాదు.అదివొక ఆరామం, పూలతోటలాంటిది. ఎంత జాగ్రత్తగా, శ్రద్ధగా పెంచితే అంత నేత్రానందకరమూ, హృదయానందకరమూ అవుతుంది. దరిద్రం, విద్యాహీనత, అనారోగ్యం దేశం నిండా తాండవిస్తున్న యీ తరుణంలో వీటి నిర్మూలనకై జరిగేపోరాటంలో కుటుంబ నియంత్రణ ద్వారా ప్రతి కుటుంబమూ పాల్గొనాలి. కుటుంబనియంత్రణకు సంబంధించిన శాస్త్రీయ సమాచారం గ్రామీణ కుటుంబాలకుకూడా అందుబాటులో వుండేటట్లుండాలి. డాక్టర్లు, నర్సులు ప్రతిగృహిణికి అర్థమయ్యేలా నచ్చచెప్పి వారిలోని భయాలను, సందేహాలను పారద్రోలేందుకు తోడ్పడాలి.

చదువుకొన్నవారు, ధనవంతుల సంసారాల్లో యీ కుటుంబ నియంత్రణను కొంతవరకు అమలు జరుపుతున్నారు. కాని, పేద–మధ్య తరగతి ప్రజలలో యీవిషయమై అంతగా చైతన్యం కలగడంలేదు. నిర్బంధంగానైనా వీరిలో కుటుంబనియంత్రణం అమలు జరిపేట్లు చూడని యెడల యిప్పుడు దేశాన్ని యెదుర్కొంటున్న సమస్యలతోబాటు యీ జనాభాసమస్యకూడా భయంకరరూపందాల్చక తప్పదు. నగర ప్రాంతాల ఆసుపత్రులలో విడిగా కుటుంబ నియంత్రణ విభాగాన్ని యేర్పాటుచేసి ... గ్రామస్థాయిలోకూడా దీన్ని శాస్త్రీయ విజ్ఞానాన్ని అందించాలి. కుటుంబనియంత్రణ వారోత్సవాలు జరిపించి తృప్తిపడేదానికన్నా యీ ... లో కృషిజరగడం అవసరం.

ఈ వార[ం] విశేష[ాలు]

(2 వ పేజీ తరువాయి)

డాక్టరు లోహియాగారుకూడా సంప్రదాయాన్నే అనుసరించారు. ... సహజంగా దురుసుగనిపి, క్రోధశీలి, రాగద్వేషాలెక్కువ. ... విమర్శ ఎప్పుడూ తీవ్రమైనదిగా ఉండి మేగాక వ్యక్తిగతమైనదిగాకూడా వుంటుంది. మొన్న ఆయన తన తీర్మానాన్ని మరుగా లోకసభలో చర్చించాలి వాదడం, అంతేకాకుండా అవిడుగా చర్చిచని పక్షంలో సభాకార్యక్రమాలకు అంతరాయంకల్గిస్తానని బెదిరించడంతో మన్ను లోకసభ ప్రస్తుత సమావేశం యుగిసేవరకు స్పీకరు సస్పెండుచేశారు.

ఇదిజరిగి రెండురోజుల్లావోకే మరోసం. సోషలిస్టుపార్టీసభ్యుడు మాటుతూ "ఇదేమన్నా లోకసభా లేక చేపలాయి దర్బారా?" అని అగౌరవస్వరంగా మాట్లాడారు. సభాపతి ఆమాటఉపసంహరించుకోవల్సిందిగా కోరినప్పుడాయన నిరాకరించారు. తర్వాత ఆయ... బహిష్కరించి బయటకు పంపించడానికి మార్షల్‌నుకూడా ...పించవలసివచ్చి... ఇట్లా బరితెగించి ...సహనంగా ప్రవంచడం సోషలిస్టులకు యేం మర్యాద?

జరిగిన
టకు ?
కోటిల
వెంక
కాలి...
ఎన్ను కోబ

Before ...
Tribun...
N...
A. 451 o...
గంపా...

...గిరి
...టుగవర
...

...వ్వా
యేళ
వాం
వగ
చోట

ఢిల్లీ

హావ్‌వర్డ్ ద...

వారి మంచులు ...

అరుణోదయ...

ట్రంకురోడ్డు

నెల్లి...

ప్రారంభోత్సవ ... 64

'గార్మెంట్స్'

ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

కనకమహల్ ఎదురుగా: నెల్లూరు.

వర్కుషాపు : పార్కు స్ట్రీట్, స్టోన్‌హౌస్‌పేట–నె...

★ ★ ★ ★

"గార్మెంట్స్" ఈ రూమును నెల్లూరులో కనకమహాల్ ఎదురుగా యేర్పరచినామని తెలుపుటకు సంతసించుచున్నాము.

"గార్మెంట్స్" ఈ విలువగల బట్టలను సురక్షితముగాను, పరిశుభ్రముగాను, అమిత తెల్లగాను తయారుచేయగలదు.

"గార్మెంట్స్" మరి అనుభవముగల పనివారంచే నూతన పరికరములతో ఆధునిక పద్ధతులలో మీ బట్టలు శుభ్రపరచ నకాశములో యివ్వగలదు.

"గార్మెంట్స్" సరసమైన రేట్లతో అందరికి అందుబాటులో వుంటుంది.

'గార్మెంట్స్' పనితనము ఒకసారి చూచిన మీరే తెలుసుకో గలరు.

నేడే మీ విలువైన

ఉలెన్, సిల్కు, టెర్లిన్, కాటను మొదలగు అన్ని రకముల దుస్తులు యిచ్చి మా "గార్మెంట్స్" పనితనమును గమనించండి.

Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nelore. (A P)

...త్రం ★

...పత్రికలు మా ముఖాన్ని అలవరుస్తారు. ...శేణిశాల్యాశాఖులకు సంబంధించిన భావ... ...నే ఖతదితరమన్యములను న్యాయంగా పరిష్కా... ...ర్తవ్యం. కంచేమీకు మా ప్రభుత్వం ప్రయత్ని... ...స్తుంది.

...పంచట్ట పానమంత్రిగల పరిశీల... ...మూవ్ అంటా నిరాధారమనే అంటున్నారు.

* * *

...రంలో సోషలిస్టులు పడిపోయి ప్రైవేటీకరణకి ప్రారంభమవుతూవుంటే, అంగ్ల సీమలో ...వర్గిన సోషలిస్టులు టోరీలతో రాజీలేని రాజ్యాన్ని పాగిస్తున్నారు. పార్లమెంట్ విప్రశ్నవర్గినా 'హామే-తుమే' భావాలపై దోరణిలో ఉపుగ తున్నది. ...ంది పార్లమెంటులో సిరా ...బ్లు ...దుకుంటారట వుద్వేగంలో. కాని ...పార్లమెంటులో యిట్టి హోరా హోరీ ...యిదివరకెన్నడూ ...రగలేదు. కరి-మబకలవాన్ని మించిన పోరాటమిది. ...కుంగ... ...వాహగిన కన్సర్వేటివ్... ...శియుక్తది.

...లేబర్ పార్టీకి యింతటి విశిష్టమైన వాతావరణం దొరకడం విశేషం. ఈ పారి పశ్చిమ్మని ప్రభుత్వనేతగా వెర్డిక్ మేయర్ (ప్రసిద్ధ సోషలిస్టు) కామన్వా డని వినికిడ. ...దంతా ప్రపంచంలో ఒక నూత్న ...లిస్ట్ వాతావరణాన్ని సృష్టిస్తుం...

* * *

ఈ తుణంలో మార్షల్ టిటో యుగోస్లావియా క. పార్టీకి తిరిగి అధ్యక్షుడై గాలం వేసి ప్రపంచం గమనించదగినది. (మారథ కమాపేశంలో ప్రపథమంగా ...న్మిక ...నది. ఆ సీమలోని క. పార్టీ పదకలలో ...గిన అనేక సంస్కరణలలో ...ంటివల్లనే యితర ...పార్టీలను వేషింగ్టారుపైతం యుగోస్లావియాలో రాజ్య పెపోరాన్ని సాగుచూశిత్ వరిశీలిస్తారు)

ఎర్రవైనా విధానా సంపూర్ణంగా టిటో అండదండలేకాదుశ్చేవ్ తన సీమపట్ల, యి ర ప్రా...పిన సౌమ్య భావాన్ని వైర్యంగా ...ంది, యితర కమ్యూనిస్టులు ఆ వైఖరిలపరచినట్లు తెలియజేశాడు.

అనగా రష్యాలో క్రుశ్చేవ్‌పోయినా గాని క్రుశ్చేవ్ వేసినబాట్లు నడవడానికి క్రుశ్చేవ్ తర్వాతివారు సిద్ధంగా వున్నారని తెలుస్తున్నది.

అందుకనే ఎర్రవైనాకు ...కొత్త నాయకులన్నా, యుగోస్లావియన్నా అధికారిమంత.

ఆఫ్రాసియా సీమలలో, ఆఫ్రికాలలో టిటో పలుకుబడివుంటిది ...శే, తన చిత్రవాదాన్ని వినేదెవరు? ధనిక ఒప్పందాన్ని గంగలోకల్పి, ప్రపంచదాన నెహ్రూమీద (ఇండియా మీదకినుద్దేశ్యం లోకప్రశస్తిగన్న నెహ్రూలనుండి పై దెబ్బతియవశానగడ ఎర్రవైనా ఆసాంతం మాడింది?

ఫ్రపీమలో అర్థిక-పారిశ్రామిక రంగాలలో జరిగే మార్పులు అనేకం టిటో మూసాడాడు. రష్యాలోనూడా ఇట్టివే అనేక పెంస్కరణలవుతున్నవని కోపిగిన్ మాటిం దువ్వు ప్రకటనలు, వా టి పై కమ్యూనిస్టేతర ప్రపంచంలోనూడా అమకూలమైన వ్యాఖ్యలు వెల్లడినవి.

* * *

ఔచిత్యం? వచ్చి కమ్యూనిజం చెల్లి పోయిందా? నెంస్కారంలేనిది పి యిజమా వృద్ధికాదని గ్రహించారా? అది వ్రతి ప్రపంచంలో.

మిగిలిన లోకంలో సోషలిజం అంటే ఎగతాళిపేరంకావని గట్టిగా నిరూపించుకోవలసిన అవసరం కలిగిందని సోషలిస్టులు భావిస్తున్నట్లు గోచరిస్తున్నది.

కాపిటలిజం ఎ వ్వ రూ సంస్కరణకు సిద్ధంగా వుంటుంది. ప్రపంచంలో పెట్టుబడిదారీ శక్తుల ప్రభావాన్ని అది తప్పించుకునిపోలేదు.

మొ త్త ం, దీని పర్యవసానం యీ ప్రపంచం క్రమేపీ వెర్రి సైద్ధాంతికుల గుప్పిట్లోకిగాక, చిత్తశుద్ధి – సదసద్వివేక చతురత గలిగిన పొద్యులచేతిలోకి పోతుందనుకోవచ్చునా?

* * *

వనామాకాల్వలదులు ఇంకొక కాల్వ త్రవ్వి అట్లాంటిక్, వసిఫిక్ మహాసముద్రాలను కల్పుతారు. అణుశక్తినుపయోగించి త్రవ్వకం చేస్తారని అనుకుంటున్నారు. అట్లయితే వ్యయంచాల తగ్గుతుంది. వనామాలో ఇక అమెరికా ఆశ్రయం వుండవల్సిన లేదు. కొత్తకాల్వకు వనామాలోగాక మరి రెండు, మూడు రాష్ట్రాలలో అనువైన ప్రదేశాలున్నవట. పరిశోధన సాగింది. వనామా పోతే, ఆ ప్రాంతంలో ఇక్కడ్యూబావద్దవుండే గ్వాంటనామా ఆశ్రయం ఒకటే వుంటుంది. దాని సంగతి ఇంతట్లో తేలదు.

—

కేంద్రమంత్రుల రాక

(4వ పేజీ కొరవ)

వేరుశనగ ఉత్పత్తి భారతదేశమంతటా గత రెండైదు సంవత్సరాలలో క్రమేణా తగ్గుముఖం పట్టుతున్నది. మూడవ ప్రణాళిక లక్ష్యాన్ని, రెండవ ప్రణాళికల లక్ష్యం మేరకు సవరించారు. అంటే రెండవప్రణాళిక లక్ష్యం సాధింపబడకపోగా, మూడవ ప్రణాళికా కాలంలో, ఐదు సంవత్సరాల క్రితం జరగవలసినంత అభివృద్ధి జరిగిన సంతసించవలసినస్థితి యేర్పడిందన్నమాట. ఆంధ్రప్రదేశ్‌లో మూడవ ప్రణాళిక లక్ష్యం ప్రకారం 17 లక్షల టన్నులు వుత్పత్తి కావలసింది. 8.5 లక్షల టన్నులు మాత్రమే వుత్పత్తికావచ్చునని అందరూ.

కాఫీతోటలవేస్తే ధనసహాయం చేయడానికి కాఫీబోర్డు సిద్ధంగావుంది. ఈవిషయం రాష్ట్రప్రభుత్వానికి వాలుగు సంవత్సరాలక్రితం విశ్వనాథంగారు కాఫీబోర్డు ఛైర్మన్‌గా వున్నప్పుడు తెలియజేశారు. దాదాపు 15,000 ఎకరాలలో మన రాష్ట్రంలో కాఫీ పండించవచ్చునని అందరూ. కాని 350 ఎకరాలలో మాత్రమే రాష్ట్రప్రభుత్వం ఈవంటుకువ్రకటించగలిగింది.

పీడివవ్వు, కొబ్బరి విషయంలోకూడా ఈ విధంగానే మనరాష్ట్రం వెనుకబడి వుంది. సుదీర్ఘమైన తీరప్రాంతమున్నవ్పటికీ మనదేశం యేటా వదికోట్లరూపాయల విలువచేసే కొబ్బరికాయలు దిగుమతి చేసుకుంటున్నాము.

ఈ విషయాలన్నింటిని రామస్వామి గారు మనకు జ్ఞాపకం చేశారు. రాష్ట్ర ఎగుమతి అభివృద్ధి సంఘంలో ప్రవేశించిన ఈ విషయాలను ఆయన ప్రస్తావించారు. ఆయన సలహాలపై వరిశ్రమల మంత్రిగానీ, ముఖ్యమంత్రి ఈ సంఘానికి అధ్యక్షుడుగా వ్యవహరించడానికి సమ్మతించారు.

ఎన్. కె. డే గారు హఠాత్తుగా ప్రైవేటు బాధ్యతవచ్చింది, విద్యుత్ కొమగోలు-ధ్రువీకరణలో సహకారసంఘాలపాత్ర నిర్వహించడానికని తెలిసింది. బాలికోలలో మన రాష్ట్రమంత్రులు, సహకార శాఖాధికారులు, సహకార కార్యకర్తలు పాల్గొన్న సమావేశంలో ప్రసంగించారు.

సహకార సంఘాలు, ముఖ్యంగా సహకారవ్యవసాయశాలల గురించి, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ఈ సమావేశంలో తమ ప్రసంగంలో అనంతపూర్ జిల్లా వ్యవసాయంలో వెనుకబడి వుండటానికి కారణాలు వివరించారు. సహకార సంఘాలు ఈ లోటును పూరించాలని ఆయన ఉద్బోధించారు.

ఈ సమావేశంలో ప్రసంగించిన ఇతర ముఖ్యులు, ఆర్థికశాఖామాత్యులు శ్రీ వెంకటసుబ్బయ్యగారు, సహకార శాఖామాత్యులు శ్రీ ఎం. వి. మైసూరారెడ్డిగారు, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎం. వి. రామారావుగారు, సహకార శాఖ కమీషనర్ శ్రీ ఎం. వి. రామారావుగారు, ఆర్థిక శాఖ ఉపకార్యదర్శి శ్రీ ఎం. వి. రామారావుగారు, సహకార